బీబీసీ డాక్యుమెంటరీ యాదృచ్ఛికం కాదు

కొన్నిసార్లు విదేశాల నుంచి కూడా రాజకీయాలు

2 కేంద్రమంత్రి జై శంకర్





/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి | బుధవారం • 22-2-2023 • సంపుటి:7 • సంచిక:48 • పేజీలు:8 • వెల:రూ.5

AMARAVATHI | ANANTHAPURAM | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM


మాఘమాసం, బుధవారం, తిథి: తదియ, ఉ.5.58 నుంచి రేపు ఉ.3.24 వరకు, నక్షత్రం: ఉత్తరాభాద్ర, ఉ.6.38 నుంచి రేపు ఉ.4.50 వరకు, వర్జ్యం: మ.4.17-5.48 వరకు, దుర్ముహూర్తం: లేదు, రాహుకాలం: మ.12.29-1.56 వరకు


అదానీ గ్రూప్‌పై మరో మరక

వికీపీడియాను ఏమార్చారా? 2




## విడాకులు ముస్లింలలోనే ఎందుకు నేరం

మా రాష్ట్రంలో సీఏఏ చట్టాన్ని అమలుచేయం

కేరళ సీఎం సంచలన వ్యాఖ్యలు



తిరువనంతపురం, ఫిబ్రవరి 21 (మనం న్యూస్): ముస్లింలు ఆచరించే త్రిపుల్ తలాక్‌ను నిషేధిస్తూ కేంద్రంలోని బీజేపీ సర్కారు ఇటీవలే చట్టం చేసింది. వివాదాస్పద త్రిపుల్ తలాక్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ వైఖరి గతంలో వివాదాస్పదమైంది. ఇప్పుడు మరోసారి కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. అన్ని మతాలలో విడాకులు జరిగినప్పుడు ముస్లింలలో తక్షణ విడాకుల పద్ధతిని ఎందుకు నేరంగా పరిగణిస్తారని ఆయన ప్రశ్నించారు. విడాకులనేవి అన్ని మతాల్లో జరుగుతున్నప్పటికీ.. కేవలం ముస్లింలలో త్రిపుల్ తలాక్ మాత్రమే ఎందుకు నేరంగా పరిగణించాలని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రశ్నించారు. ఇతర మతాల్లో ..మిగతా 2లో

## గవర్నర్ బిశ్వభూషణ్‌కు

# ఘనంగా వీడ్కోలు

- గవర్నర్ వ్యవస్థకు ఆయన ఉదాహరణగా నిలిచారు
- రాష్ట్రానికి తండ్రిలా వ్యవహరించారు
- సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి
- ఏపీ నాకు రెండో ఇల్లు
- మీ ప్రేమ, అభిమానం మరువలేను
- ప్రజా ప్రయోజనాలు, సమాజ అభివృద్ధే మా అంతిమ లక్ష్యం
- గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్



అమరావతి, ఫిబ్రవరి 21 (మనం న్యూస్): ఏపీ నుంచి బదిలీ అయిన గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు ఘనంగా వీడ్కోలు పలికింది రాష్ట్ర ప్రభుత్వం. విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్లో గవర్నర్‌కు ఏపీ ప్రభుత్వం వీడ్కోలు సభ నిర్వహించింది. అక్కడికి చేరుకున్న సీఎం జగన్‌కు స్వాగతం పలికారు మంత్రులు జోగి రమేష్, కారుమూరి, అధికారులు వేదిక ప్రాంగణానికి చేరుకున్న గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కి స్వాగతం పలికారు ముఖ్యమంత్రి జగన్. ..మిగతా 2లో

## భారత్, సింగపూర్‌ల మధ్య క్షణాల్లో డిజిటల్ చెల్లింపులు

యూపీఐ, పేనౌ మధ్య ఒప్పందం

ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: దేశంలో చెల్లింపుల ప్రక్రియలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ అత్యంత ప్రాధాన్యంగా మారిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. డిజిటల్ లావాదేవీలు గణనీయంగా పెరుగుతున్న తరుణంలో రానున్న రోజుల్లో ఇవి నగదు లావాదేవీలను మించిపోనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్‌కు చెందిన యూపీఐ, సింగపూర్‌కు చెందిన పేనౌ మధ్య డిజిటల్ లావాదేవీలు సులభతరం చేసే ప్రక్రియను ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ మాట్లాడారు.'నగదు లావాదేవీలను డిజిటల్ లావాదేవీలు మించిపోనున్నాయని ఎంతోమంది నిపుణులు అంచనా వేస్తున్నారు. దేశీయంగా రూపొందించిన యూపీఐ పద్ధతిలో జరుగుతోన్న ఈ లావాదేవీలు ఎంతో సురక్షితమైనవి. కేవలం గతేడాదిలోనే రూ.126 లక్షల కోట్లకుపైగా విలువగల 7400 కోట్ల డిజిటల్ లావాదేవీలు జరిగాయి. ఇవి సింగపూర్ కరెన్సీలో సుమారు 2లక్షల కోట్లతో సమానం' అని మోదీ వెల్లడించారు. ఇరు దేశాల (భారత్‌కు చెందిన యూపీఐ, సింగపూర్కు చెందిన పేనౌ) మధ్య డిజిటల్ లావాదేవీలు సులభతరం చేసే అనుసంధాన ప్రక్రియను సింగపూర్ ప్రధాని లీ సీన్ లూంగ్‌తో కలిసి మోదీ ప్రారంభించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన ఈ కార్యక్రమంలో యూపీఐ-పేనౌల మధ్య తొలి లావాదేవీని ..మిగతా 2లో

## గ్యాంగ్‌స్టర్లను వెంటాడుతున్న ఎన్ఐఏ

కీలక సమాచారంతో

8 రాష్ట్రాల్లో దాడులు



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: గ్యాంగ్‌స్టర్లపై జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) ఉక్కుపాదం మోపుతోంది. దేశవ్యాప్తంగా 8 రాష్ట్రాల్లో దాడులు నిర్వహించింది. గ్యాంగ్‌స్టర్లు, టెర్రర్ గ్రూపులు, డ్రగ్స్ మాఫియా మధ్య సంబంధానికి సంబంధించిన కేసులకు సంబంధించి నేషనల్ ఇన్వెస్టిగేషన్ ..మిగతా 2లో

## సీఎం జగన్ ఫొటోకి మంత్రుల పాలాభిషేకం



అమరావతి, ఫిబ్రవరి 21 (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు బీసీ మంత్రులు. ఈ కార్యక్రమంలో మంత్రులు బొత్స సత్యనారాయణ, జోగి రమేష్, మేరుగ నాగార్జున, కారుమూరి నాగేశ్వరావు, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స మాట్లాడుతూ.. వైఎస్ స్ఫూర్తితో వైసీపీ అధికారంలోకి వచింది.. సీఎం జగన్ బీసీల ఆశయ సాధకుడని తెలిపారు.. 18 స్థానాలకు జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో సింహ భాగం అంటే.. 11 స్థానాలు బీసీలకి, 3 స్థానాలు ఎస్సీ, ఎస్టీలకి ఇవ్వడం దేశ చరిత్రలో ఇదే మొదటిసారి. ఈ సందర్భంగా ..మిగతా 2లో

## జగన్‌కు ఓట్లడిగే హక్కు లేదు

- మండలి రద్దు చేయాలన్న వ్యక్తి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడుగుతారా
- కరుడుగట్టిన ఉగ్రవాదిలా ప్రవర్తిస్తున్న సీఎం
- కొందరు పోలీసులు బాధ్యత మరిచి ఊడిగం చేస్తున్నారు
- టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు



అమరావతి, ఫిబ్రవరి 21 (మనం న్యూస్): గతంలో శాసనమండలి రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసిన సీఎం జగన్‌కు ఇప్పుడు పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఉందా? అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ప్రశ్నించారు. తన మాట నెగ్గలేదనే అహంకారంతో నాడు జగన్ ఏకపక్షంగా మండలి రద్దుకు తీర్మానం చెయ్యలేదా అని నిలదీశారు. మండలి వ్యవస్థను అగౌరవ పరిచిన ముఖ్యమంత్రి.. ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభ్యర్థులను నిలబెట్టి ఓట్లు అడుగుతారని మండిపడ్డారు. పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ..మిగతా 2లో

## మాకూ ఇవ్వండి 'వందే భారత్'

60 మంది ఎంపీల డిమాండ్!



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: కేంద్ర రైల్వేశాఖ ప్రతిష్ఠాత్మకంగా నడుపుతోన్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లకు క్రేజ్ పెరుగుతోంది. దేశంలోని వివిధ నగరాల మధ్య ఇప్పటికే సర్వీసులందిస్తోన్న ఈ రైళ్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. అత్యాధునిక వసతులతో తక్కువ సమయంలోనే గమ్యస్థానాలకు చేరుస్తోన్న సెమీ-హైస్పీడ్ రైళ్లు తమకూ కావాలంటూ పలువురు ఎంపీల నుంచి ..మిగతా 2లో

## సామాజిక న్యాయానికి ప్రతిరూపం సీఎం జగన్

మండలిలో బీసీ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పెద్దపీట: ఎంపీ విజయసాయి రెడ్డి

విజయవాడ, ఫిబ్రవరి 22, మనం బ్యూరో: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సామాజిక న్యాయానికి ప్రతిరూపమని, ఇటీవల ప్రకటించిన ఎమ్మెల్సీ అబ్యర్థుల జాబితాలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు ఆయన పెద్దపీట వేశారని, 18 స్థానాలకు గానూ ఆయా వర్గాలకు ఏకంగా 14 స్థానాలు కేటాయించి తన అభిమానాన్ని చాటుకున్నారని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా మంగళవారం పలు అంశాలపై ఆయన స్పందించారు. శాసనమండలిలో వైఎస్సార్సీపీ సభ్యుల సంఖ్యా బలం 44 కు పెరగనుందని అందులో



బీసీ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సభ్యులు 30 మంది కానున్నారని అన్నారు. మొత్తం ..మిగతా 2లో

## అరగంట సేపు నన్ను కొట్టారు

ముగ్గురు వ్యక్తులు ముసుగులో వచ్చి దాడి చేశారు

న్యాయమూర్తికి వివరించిన పట్టాభి



అమరావతి, ఫిబ్రవరి 21 (మనం న్యూస్): తోట్లవల్లూరు పోలీస్ స్టేషన్కు ముగ్గురు వ్యక్తులు ముసుగులో వచ్చి తనను అరగంట సేపు కొట్టారని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ న్యాయమూర్తి ఎదుట వెల్లడించారు. సీఐ కనకారావు ఫిర్యాదు మేరకు పట్టాభితో పాటు 13 మంది టీడీపీ నేతలను అరెస్టు చేసిన పోలీసులు ఇవాళ గన్నవరం కోర్టులో హాజరుపర్చారు. 'తోట్లవల్లూరు స్టేషన్‌కు వెళ్లే సరికి అంతా చీకటిగా ఉంది ..మిగతా 2లో

## కొత్త గవర్నర్ ప్రమాణానికి ముహూర్తం ఖరారు



అమరావతి, ఫిబ్రవరి 21 (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ నూతన గవర్నర్‌గా జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కేంద్రం నియమించిన సంగతి తెలిసిందే. ఈ నెల 24వ తేదీన గవర్నర్‌గా ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు కొత్త గవర్నర్ ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు రాజ్‌భవన్ వర్గాలు వెల్లడించాయి.మరోవైపు రేపు(బుధవారం) అబ్దుల్ నజీర్, ఏపీకి రానున్నారు. సతీసమేతంగా సాయంత్రం ఢిల్లీ ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరి గన్నవరం ఎయిర్ పోర్టుకి చేరుకుంటారాయన.ఏపీకి మూడో గవర్నర్‌గా ..మిగతా 2లో

### మంచిమాట

మహావృక్షం కూడా మౌనంగానే ఎదుగుతుంది. అలాగే మహానుభావులుగా మిగలాలంటే.. మాటల కంటే చేతలకు ఎక్కువ ప్రాధాన్యమివ్వాలి.

శుభోదయం

## వాళ్లలా కాగితాల గొప్పలు కావు

గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సు గేమ్ ఛేంజర్ కానుంది

ఏపీకి లక్షా 87 కోట్ల పెట్టుబడులు రాబోతున్నాయి

ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 21 (మనం న్యూస్): త్వరలో వైజాగ్ వేదికగా జరగబోయే గ్లోబల్ సమ్మిట్.. రాష్ట్రంలోని యువత ఉపాధి అవకాశాలకు సంబంధించి గేమ్ ఛేంజర్ కాబోతోందని ఏపీ ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెబుతున్నారు. సదస్సు జరగనున్న ఏయూ గ్రౌండ్స్ ప్రాంగణాన్ని మంగళవారం పరిశీలించిన మంత్రి అమర్నాథ్.. అనంతరం మీడియాతో మాట్లాడారు.వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన




తర్వాత తొలిసారిగా జరుగుతున్న పెట్టుబడుదారుల సదస్సు ఇది. పలువురు పారిశ్రామికవేత్తలతో పాటు సీఎం జగన్ కూడా ఈ సదస్సుకు హాజరవుతారు. అందుకే ఏర్పాట్లను పరిశీలించాం. సదస్సుకు ..మిగతా 2లో

## ప్రత్యేక హోదాపై ప్రైవేట్ మెంబర్ బిల్లు పెడతాం

ఎంపీ మార్గాని భరత్

అమరావతి, ఫిబ్రవరి 21 (మ నం న్యూస్): ప్రత్యేక హోదాపై ప్రైవేటు మెంబర్ బిల్లు పెడ తాం.. పార్లమెంటు సమావేశాల్లో టేబుల్ అవుతుందని ..మిగతా 2లో



## యుద్ధానికి కారణం వారే

మేం చర్చలకు సిద్ధమే

రష్యా అధ్యక్షుడు వ్లాదిమీర్ పుతిన్

మాస్కో, ఫిబ్రవరి 21: ఉక్రెయిన్ ప్రస్తుత పరిస్థితికి పాశ్చాత్య దేశాలదే బాధ్యత అని, సమస్య పరిష్కారానికి ఆ దేశాలు సిద్ధంగా లేవని రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆక్షేపించారు. అలాగే చర్చలకు సిద్ధంగానే ..మిగతా 2లో



## బీబీసీ డాక్యుమెంటరీ యాదృచ్ఛికం కాదు

న్యూఢిల్లీ: ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీపై అంతర్జాతీయ మీడియా సంస్థ బీబీసీ ప్రసారం చేసిన 'ఇండియా: ద మోదీ క్వశ్చన్' డాక్యుమెంటరీ తీవ్ర వివాదాస్పదం కావడం తెలిసిందే. దీనిపై బీజేపీ వర్గాలు బీబీసీపై భగ్గుమన్నాయి. తాజాగా కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జై శంకర్ ఈ వివాదంపై స్పందించారు. బీబీసీ డాక్యుమెంటరీ యాదృచ్ఛికంగా చేసింది కాదని స్పష్టం చేశారు. ఆ డాక్యుమెంటరీ ఇప్పుడు ప్రసారం కావడం పలు సందేహాలకు తావిస్తోందని అన్నారు. రాజకీయ ప్రోద్బలంతోనే బీబీసీ డాక్యుమెంటరీ తయారైందని వెల్లడించారు. రాజకీయాలు కొన్నిసార్లు విదేశాల నుంచి కూడా జరుగుతుంటాయని అన్నారు. ఎక్కడో యూరప్ నగరంలో ఎవరిపైనో ఈ డాక్యుమెంటరీ చేసి ఉంటే పట్టించుకుని ఉండేవారం కాదని పేర్కొన్నారు. భారత్‌లో ఎన్నికల సీజన్ మొదలైందో లేదో తనకు తెలియదని... కానీ లండన్, న్యూయార్క్‌లో మాత్రం ఎన్నికల సీజన్ మొదలైందని జై శంకర్ వ్యాఖ్యానించారు.

## అదానీ గ్రూప్‌పై మరో మరక..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: అదానీ గ్రూప్ మరోసారి వార్తల్లో నిలిచింది. తమ కంపెనీల షేర్లకు ఆ గ్రూప్ కృత్రిమ డిమాండ్ సృష్టించిందన్న హిండెన్ బర్గ్ రీసెర్చ్ నివేదిక సృష్టించిన ప్రకంపనలు ఇంకా చల్లారకముందే మరో వివాదం అదానీ గ్రూప్‌ను చుట్టుకుంది.వికీపీడియాలోని సమాచారాన్నీ ఏమార్చాన్నది తాజా ఆరోపణ! గౌతమ్ అదానీ, ఆయన కుటుంబ సభ్యులు, గ్రూప్ కంపెనీలకు సంబంధించి పక్షపాతంతో కూడిన కంటెంట్‌ను యాడ్ చేశారని, వికీలో హెచ్చరికలనూ తొలగించారని వికీపీడియా ఆరోపించింది. ఇందుకోసం సాక్ పప్పెట్ ఖాతాలను, పెయిడ్ ఎడిటర్లను వినియోగించారని పేర్కొంది. ఇలా కంటెంట్‌లో మార్పు చేసిన వారిలో అదానీ గ్రూప్ కంనీ ఉద్యోగులూ ఉన్నారని తెలిపింది. ఈ మేరకు వికీపీడియాకు చెందిన న్యూస్ పేపర్ ది సైన్‌పోస్ట్ ఓ కథనం ప్రచురించింది.అదానీ కుటుంబం, అదానీ కుటుంబ వ్యాపారాలకు సంబంధించిన సమాచారాన్ని ఏమార్చినట్లు వికీపీడియా తెలిపింది. పక్షపాతంతో (పొగుడుతూ) కూడిన కంటెంట్‌ను జొప్పించారని ఆరోపించింది. అదానీ గురించి 2007లో ఆర్టికల్స్ మొదలయ్యాయని, అవన్నీ ముక్కుసూటిగా ఉండేవని వికీపీడియా తెలిపింది. 2012లో ముగ్గురు ఎడిటర్లు దానికి సంబంధించిన కంటెంట్‌లో మార్పులు చేశారని, వార్నింగ్ టెక్స్ట్‌ను సైతం తొలగించారని ఆరోపించింది. ఇలా 9 ఆర్టికల్స్‌ను రూపొందించిన/ సవరించిన 40 మంది పెయిడ్ ఎడిటర్లు, సాకప్పెట్స్‌ను బ్లాక్ చేసినట్లు వికీపీడియా తెలిపింది. ఇలా ఎడిట్ చేసిన వారిలో అదానీ గ్రూప్ కంపెనీ ఉద్యోగులూ ఉన్నారని పేర్కొంది. అదానీ గ్రూప్ ఐపీ అడ్రస్‌లు గుర్తించినట్లు తెలిపింది. ''అదానీ గ్రూప్‌నకు చెందిన ఓ పెయిడ్ ఎడిటర్ ఆ కంపెనీకి సంబంధించి ఆర్టికల్‌నే పూర్తిగా మార్చివేశారు. ఇదంతా అదానీ గ్రూప్ ఐపీ అడ్రస్ నుంచే జరిగింది. పరస్పర విరుద్ధ ప్రయోజనాలకు సంబంధించిన వార్నింగ్‌లను కూడా తొలగించారు. వికీపీడియా క్వాలిటీ కంట్రోల్ సిస్టమ్స్‌కు సైతం దొరక్కకుండా కొన్ని ఆర్టికల్స్‌ను రూపొందించారు'' అని వికీపీడియా పేర్కొంది. ఇలాంటి ఆర్టికల్స్‌ను రివ్యూ చేసేందుకు ఉన్న రివ్యూయర్ అయిన హాచెన్స్ తన స్థానాన్ని దుర్వినియోగం చేశారని, అతడిపై నిషేధం విధించామని వికీపీడియా పేర్కొంది. అదానీకి సంబంధించి తొమ్మిది ఆర్టికల్స్‌లో ఏడింటిని ఆయన ఆమోదించారని, అవినీతికి పాల్పడి ఈ పని చేసి ఉండొచ్చని పేర్కొంది. వికీపీడియాలో వచ్చిన ఈ కథనాన్ని హిండెన్‌బర్గ్ రీసెర్చి వ్యవస్థాపకుడు నాథే ఆండర్సన్ ట్వీట్ చేశారు. వికీపీడియాను సైతం ఏమార్చారంటూ ఆయన పేర్కొన్నారు. వికీపీడియాలో గతంలోనూ పలువురు బిలీయనీర్లు ఇలా పెయిడ్ ఎడిటింగ్‌లకు పాల్పడ్డ ఉదంతాలు ఉన్నాయని ఈ సందర్భంగా వికీ తెలిపింది. ఈ ఆరోపణలపై అదానీ గ్రూప్ స్పందించలేదు.

## విడాకులు ముస్లింలలోనే ఎందుకు నేరం

(మొదటిపేజీ తరువాయి)

విడాకుల కేసును సివిల్ కేసుగా చూస్తున్నప్పుడు.. ఇస్లాంలోని ట్రిపుల్ తలాక్ క్రిమినల్ కేసు ఎలా అవుతుందన్నారు. కేరళలో సీఏఏ చట్టాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమలు చేయమని ముఖ్యమంత్రి విజయన్ చెప్పారు. ఒక్కో మతానికి ఒక్కో రకమైన శిక్షను విధించవచ్చా అని ప్రశ్నించారు. ఓ మతాన్ని అనుసరించేవారికి ఒక చట్టం, మరో మతాన్ని అనుసరించేవారికి ఇంకో చట్టం ఉండవచ్చా అని నిలదీశారు. కేరళలోని కాసరగోడ్‌లో అధికార సీపీఎం మార్చ్ 'జనకీయ ప్రతిరోధ జాథా'ను ప్రారంభిస్తూ కేరళ సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ నుండి మైనారిటీ హిందువులు, సిక్కులు, క్రైస్తవులు, జైనులు, పార్సీలకు పౌరసత్వం మంజూరు చేయడానికి కేంద్రం తీసుకువచ్చిన పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) చట్టాన్ని కేరళలో అమలు చేయబోమని ముఖ్యమంత్రి విజయన్ తెలిపారు. దేశంలో అందరూ భారతీయులేనని, ఫలానా మతంలో పుట్టినందుకే పౌరసత్వం వస్తుందని ఎలా చెప్పగలమన్నారు. పౌరసత్వానికి మతం ప్రాతిపదిక ఎలా అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పౌరసత్వ సవరణ చట్టం ద్వారా పౌరసత్వాన్ని ఇచ్చేందుకు మతాన్ని ఉపయోగిస్తుందన్నారు. రాష్ట్రంలో మాత్రం అమలు చేయబోమని తెలిపారు. మ్యాట్రిమోనియల్ విడాకుల విషయంలో ఒక దేశం ప్రత్యేక శిక్షా ప్రమాణాలను కలిగి ఉండగలదా అని ఆయన ప్రశ్నించారు. ముస్లింలలో తలాక్..తలాక్..తలాక్ అని మూడు సార్లు ఉచ్ఛరించడం ద్వారా భార్యలకు విడాకులిచ్చే పద్ధతి గతంలో ఉండేది. ఇది రాజ్యాంగ విరుద్ధమని 2017లో సుప్రీంకోర్టు తెలిపింది. ఆ మరుసటి ఏడాది ముస్లిం మహిళల ఆర్డినెన్స్ 2018ను కేంద్ర ప్రభుత్వం ఆమోదించగా, రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. అప్పట్నించి దేశంలో ట్రిపుల్ తలాక్ అనేది నాన్ బెయిలబుల్ నేరంగా మారడం గమనార్హం.

## మాకూ ఇవ్వండి 'వందే భారత్'

(మొదటిపేజీ తరువాయి)

రైల్వేశాఖకు విజ్ఞాపనలు వెల్లువలా వచ్చి పడుతున్నాయి. తమ నియోజకవర్గాలను అనుసంధానం చేస్తూ ఈ రైళ్లు నడపాలని డిమాండ్ చేస్తూ ఇప్పటివరకు అధికార, విపక్ష పార్టీలకు చెందిన 60 మంది ఎంపీలు రైల్వేశాఖకు అర్జీలు పెట్టుకున్నట్టు సమాచారం. వీరిలో పలువురు కేంద్ర మంత్రులతో పాటు అధిక భాగం బీజేపీ ఎంపీలే ఉండగా.. 14 మంది విపక్ష పార్టీల ఎంపీలు ఉన్నారు. ధార్వాడ్ నుంచి బెంగళూరుకు రైలు నడపాలని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషీ కోరగా.. గ్వాలియర్‌కు ఈ రైలు సేవలు అందించేలా చూడాలని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి జ్యోతిరాదిత్యసింధియా విజ్ఞప్తి చేశారు.అలాగే, కాంగ్రెస్ నుంచి ముగ్గురు, సీపీఎం, వైకాపా నుంచి ఇద్దరేసి ఎంపీలు తమ నియోజకవర్గాలను అనుసంధానం చేస్తూ ఈ రైళ్లను నడపాలని కేంద్రాన్ని డిమాండ్ చేయగా.. ఎన్సీపీ, డీఎంకే, సమాజ్‌వాదీ పార్టీ, జేడీయూ పార్టీలకు చెందిన ఒక్కో ఎంపీ కూడా ఇదేరకమైన డిమాండ్‌ను రైల్వేశాఖ ముందు ఉంచారు. అలాగే, అప్నాదళ్, శివసేన ఎంపీలు సైతం ఈ రైళ్లను తమకూ కేటాయించాలని కోరుతున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జనవరి నెల దాకా దేశంలో ప్రవేశపెట్టిన ఎనిమిది వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లలో ముంబయి – గాంధీనగర్ మార్గంలోని రైలు అత్యధికంగా దాదాపు 127శాతం ఆక్యుపెన్సీతో సర్వీసులందిస్తుండగా.. బిలాస్పూర్ – నాగ్పూర్ రైలు 55 శాతం భర్తీతో చివరి స్థానంలో ఉంది. సికింద్రాబాద్ – విశాఖపట్నం రూటుతో పాటు న్యూ దిల్లీ – వారణాసి మార్గంలో నడుస్తున్న వందేభారత్ రైళ్లు 125.76% ఆక్యుపెన్సీని నమోదు చేస్తున్నట్టు ఇటీవల విడుదల చేసిన గణాంకాలు పేర్కొంటున్నాయి. ఫిబ్రవరి 10న ప్రధాని నరేంద్ర మోదీ ముంబయి నుంచి ఒకే రోజు రెండు వందే భారత్ రైళ్లు ప్రారంభించడంతో మొత్తం రైళ్ల సంఖ్య 10కి పెరిగిన విషయం తెలిసిందే. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థ 'కవచ్' అమర్చారు. అత్యవసర అలారం బటన్, మాట్లాడేందుకు వీలుగా ఒక యూనిట్, అన్ని విభాగాల్లో సైడ్ రిక్లైనర్ సీట్లు, కోచ్లో ఆటోమేటిక్ డోర్లు, స్లైడింగ్ ఫుట్ స్టెప్పు, ఎల్ఈడీ లైటింగ్, ప్రతి సీటు కింద ఛార్జింగ్ పాయింట్లు, బయో వాక్యూమ్ టాయిలెట్ సదుపాయం, గరిష్ఠ వేగం గంటకు 160కి.మీలు.. తదితర ప్రత్యేకతలు ఈ రైలు సొంతం.

# గవర్నర్ బిశ్వభూషణ్‌కు ఘనంగా వీడ్కోలు

(మొదటిపేజీ తరువాయి)

రాజ్యాంగవ్యవస్థలు, ప్రభుత్వాలు ఎలా ఉండాలో గవర్నర్ చూపించారని కొనియాడారు. బిశ్వభూషణ్ హరిచందన్‌కు నా తరపున, రాష్ట్ర ప్రజల తరపున అభినందనలు. ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఆత్మీయుడైన పెద్ద మనిషిగా, గవర్నర్ వ్యవస్థకు ఒక ఉదాహరణ ఉన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి, గవర్నర్‌కు మధ్య ఉన్న పరిస్థితి గురించి వార్తల్లో చూస్తూనే ఉన్నాం. దానికి భిన్నంగా బిశ్వభూషణ్ ఒక తండ్రిలా వ్యవహరించారు. వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఒక సందర్భంలో 99 వేల మెజారిటీ సాధించి రికార్డు సృష్టించారు. అన్నింటి కంటే ఆయన స్వాతంత్ర్య సమర యోధుడు. బిశ్వభూషణ్ హరిచందన్‌కు అన్ని వేళలా బాసటగా నిలబడ్డారు సుప్రజా హరిచందన్. సుప్రజా హరిచందన్‌కు రాష్ట్ర ప్రభుత్వం, నా తరపున, నా కుటుంబం తరపున ధన్యవాదాలు అన్నారు సీఎం జగన్. అనంతరం బిశ్వభూషణ్ హరిచందన్‌ను సత్కరించిన ముఖ్యమంత్రి జగన్ వేంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరించారు.ఈ సందర్భంగా బిశ్వభూషణ్ హరిచందన్ మాట్లాడుతూ.. ఏపీ గవర్నర్‌గా తన అనుభవాలను పంచుకున్నారు. ''మీ అందరికి నా అభినందనలు. ఈ రాష్ట్రంలో నేను మూడు సంవత్సరాల ఏడు నెలలు ఉన్నాను. ఈ రాష్ట్రం నాకు ఎంతో ఆత్మీయత ఇచ్చింది. రాష్ట్రాన్ని వదిలి వెళుతున్నందుకు నాకు చాలా బాధగా ఉంది. ముఖ్యమంత్రి జగన్ నాపై చూపించిన ప్రేమ, అభిమానాలను ఎప్పటికీ మరిచిపోలేను. రాష్ట్ర ప్రజలు సంక్షేమం గురించి మా మధ్య చాలా సార్లు చర్చ జరిగింది. అన్ని సంక్షేమ పథకాలను ఎలా అమలు చేయగలరని నేను ప్రారంభంలో అడిగాను. ముఖ్యమంత్రి జగన్ అన్ని పథకాలు విజయవంతంగా అమలు చేశారు. ఆర్బీకేలను నేను స్వయంగా వెళ్ళి పరిశీలించాను. ఆర్బీకే వ్యవస్థ దేశానికే రోల్ మోడల్. రైతులే దేశానికి అన్నం పెడుతున్నారు. రైతుల సమస్యలను పరిష్కరించటం అసాధారణం. కోవిడ్ వంటి మహమ్మారిని సైతం ముఖ్యమంత్రి జగన్ అద్భుతంగా ఎదుర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు కూడా ముఖ్యమంత్రికి భారీ మద్దతు ఇచ్చారన్నారు బిశ్వభూషణ్ హరిచందన్. మా నాయకుల అంతిమ లక్ష్యం ప్రజల ప్రయోజనాలు, సమాజ అభివృద్ధి. సుహృద్భావ వాతావరణం గవర్నర్, శాసన, న్యాయ వ్యవస్థ మధ్య ఉండాలి. వ్యవస్థల మధ్య సుహృద్భావ వాతావరణం ఉంటేనే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. ఊపిరి ఉన్నంత వరకు మీ అభిమానం, ప్రేమను మరిచిపోలేనన్నారు. ఆంధ్రప్రదేశ్ నా రెండో ఇల్లు. ముఖ్యమంత్రి జగన్ నన్ను కుటుంబ సభ్యుడిలా అభిమానించారన్నారు బిశ్వభూషణ్ హరిచందన్. నాకు మరొక టాస్క్ ఇచ్చారు. ఇక ఛత్తీస్‌గఢ్ వెళ్ళాల్సి ఉందన్నారు.

# సామాజిక న్యాయానికి ప్రతిరూపం సీఎం జగన్

(మొదటిపేజీ తరువాయి)

సభ్యుల్లో ఆయా వర్గాలది 68.18% అని అన్నారు.

**స్టార్టప్స్ కేంద్రంతో పారిశ్రామిక పురోగతి**

విశాఖలో స్టార్టప్స్ కేంద్రం ఏర్పాటుతో పారిశ్రా మిక అభివృద్ధి కొత్త పుంతలు తొక్కనుందని విజయసాయి రెడ్డి తెలిపారు. సుమారు 3 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కొత్త భవనం నిర్మించనున్నట్లు తెలిపారు. 2023–28 నూతన పారిశ్రామిక విధానంపై ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి పరిశ్రమల శాఖతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అధికారులకు దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు. స్టార్టప్స్ కేంద్రం ఏర్పాటుతో పరిశ్రమల ఏర్పాటుకు ఆలోచన నుంచి ఆరంభం దాకా పూర్తి సహకారం అందించేలా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించినట్లు తెలిపారు.

**ఇండియాలో మూల కణాల మార్పిడి పరిశోధనలు చేపట్టాలి**

మూల కణాల మార్పిడి విధానం ఆధునిక వైద్యంలో ఓ విప్లవమని విజయసాయి రెడ్డి అన్నారు. ఈ కొత్త చికిత్సా విధానం ద్వారా ఫ్రాన్స్ దేశంలో ప్రాణాంతక హెచ్ఐవీ వ్యాధి నుంచి ముగ్గురు రోగులను అక్కడి వైద్యులు నయం చేశారని అన్నారు. భారత ప్రభుత్వం దేశంలో మూల కణాల మార్పిడి చికిత్సా విధానానికి సంబందించి పరిశోధనలకు పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి మన్సుఖ్ మాండవియా ను కోరుతున్నానని ఆయన తెలిపారు.

**నర్సింగ్ కాలేజీలు ఉన్నతీకరించాలి**

రోగులకు సేవలందించడంలో నర్సులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వైద్యుల కొరత కారణంగా వారి పాత్ర మరింత ప్రాముఖ్యత సంతరించుకుందని విజయసాయి రెడ్డి తెలిపారు. దేశంలో కొత్తగా ఏర్పాటు కానున్న నర్సింగ్ కాలేజీల్లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో బోధన జరగాలని, పాత కాలేజీలను ఉన్నతీకరించాలని అన్నారు.

**నీతి ఆయోగ్ నూతన సీఈఓకు అభినందనలు**

నీతి ఆయోగ్ నూతన సీఈఓ గా నియమితులైన తెలుగు తేజం బీవీఆర్ సుబ్రహ్మణ్యం కు అభినందనలు తెలియజేస్తున్నానని విజయ సాయి రెడ్డి పేర్కొన్నారు. కామర్స్ కమిటీ సామావేశాల్లో పలుమార్లు పరస్పరం చర్చించుకున్న సందర్భాల్ని ఆయన గుర్తుచేశారు. అపార అనుభవం, తెలివితేటలు కలిగిన తెలుగు వ్యక్తి భారత అత్యున్నత సంస్థకు సీఈఓ కావడం గర్వకారణమని ఆయన అన్నారు.

## కొత్త గవర్నర్ ప్రమాణానికి ముహూర్తం ఖరారు

(మొదటిపేజీ తరువాయి)

సయ్యద్ అబ్దుల్ నజీర్ బాధ్యతలు చేపట్టనున్నారు. కర్ణాటకకు చెందిన అబ్దుల్ నజీర్.. సుప్రీంకోర్టు మాజీ జడ్జి. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేయకుండానే.. దేశ అత్యున్నత న్యాయస్థానానికి ప్రమోషన్ పొందిన మూడో న్యాయమూర్తిగా ఆయనకు ఓ గుర్తింపు ఉంది. జనవరిలోనే ఆయన పదవీ విరమణ చేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నజీర్ పలు కీలక తీర్పులను వెల్లడించారు. ట్రిపుల్ తలాక్, అయోధ్య–బాబ్రీ మసీదు వివాదం, నోట్ల రద్దు, గోప్యత హక్కు వంటి కేసుల్లో తీర్పు వెలువరించిన ధర్మాసనంలో ఆయన ఒకరు. 2017లో వివాదాస్పద ట్రిపుల్ తలాక్ కేసును విచారించిన బహుళ ధర్మాసనంలో జస్టిస్ అబ్దుల్ నజీర్ ఏకైక మైనారిటీ న్యాయమూర్తి.

## ఐదు లక్షల ఉద్యోగాల కల్పనే టార్గెట్

### 20,000 కొత్త ఎంఎస్ఎంఈలు

### ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

అమరావతి, ఫిబ్రవరి 21 (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా పెట్టుకుంది. పారిశ్రామిక రంగంలో విశేషమైన వృద్ధిని సాధించాలన్న లక్ష్యంతో వైజాగ్ వేదికగా మార్చి 3, 4 తేదీల్లో రెండు రోజుల పాటు గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023ని నిర్వహించేందుకు సిద్ధమైంది. ఇక, ఈ సమ్మిట్‌కు విస్తృత ప్రచారం కల్పిస్తోంది. ఈ సమ్మిట్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌ల బలమైన ఉనికిని, కల్పించనున్న మౌలిక సదుపాయాలు, వ్యాపార అనుకూల వాతావరణం, ప్రతిభావంతులైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను ప్రదర్శిస్తుంది. పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు చెన్నై, బెంగళూరు, ముంబైలలో అనేక రోడ్‌షోలను నిర్వహించింది ఏపీ సర్కార్.. ఏరోస్పేస్, డిఫెన్స్, అగ్రి అండ్ ఫుడ్ ప్రాసెసింగ్, ఆటోమొబైల్స్, ఈవీలు, ఎలక్ట్రానిక్స్, ఐటీ, హెల్త్‌కేర్, మెడికల్ ఎక్విప్‌మెంట్, లాజిస్టిక్స్, ఎంఎస్ఎంఈ, స్టార్టప్‌లు, పెట్రోలియం, ఫార్మా, పునరుత్పాదక ఇంధనం, టెక్స్‌టైల్స్, టూరిజం, హాస్పిటాలిటీ వంటి దీర్ఘకాలిక వృద్ధికి అవకాశం ఉన్న వివిధ రంగాలను గుర్తించింది ఏపీ ప్రభుత్వం. దీనిపై ఏపీ ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ నాయకత్వంలోని ఏపీ ప్రభుత్వం ఎంఎస్ఎంఈలకు ఆర్థిక వ్యవస్థ, ఉద్యోగాల కల్పనకు వెన్నెదన్నుగా నిలుస్తుండటంతో పూర్తి స్థాయిలో ఎంఎస్ఎంఈలకు మద్దతు ఇస్తున్నామని నిర్ధారించారు. గత నాలుగు సంవత్సరాలలో వివిధ పథకాల క్రింద 3000 కోట్లకు పైగా ఆర్థిక ప్రోత్సాహకాలు ఎంఎస్ఎంఈలకు విడుదల చేయబడ్డాయి. తద్వారా ఇప్పటికే ఉన్న ఎంఎస్ఎంఈల పురోగతితో పాటు 20,000 కొత్త ఎంఎస్ఎంఈ యూనిట్లను సృష్టించడం, ఎంఎస్ఎంఈలలో ఐదు లక్షల కంటే ఎక్కువ కొత్త ఉద్యోగాలను సృష్టించడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. రాష్ట్ర ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ లెక్కల ప్రకారం, రాష్ట్రంలో ఎంఎస్ఎంఈల అభివృద్ధి, ఉద్యోగ కల్పనలో పెరుగుదల నమోదుకాగా ప్రతి ఒక్కరికీ శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థకు తన అంకితభావాన్ని ప్రదర్శిస్తుంది. ప్రస్తుతం ఉన్న 6 ఓడరేవులతో పాటు కొత్తగా రాబోయే నాలుగు ఓడరేవులతో ఆగ్నేయ దిశలో భారతదేశ ముఖ ద్వారం అయినందున రాష్ట్రం సముద్ర మౌలిక సదుపాయాలను కలిగి ఉంది. ఇది అనుకూలమైన వ్యాపార వాతావరణంతో పాటు పరిశ్రమ–కేంద్రీకృత విధానాలను కలిగి ఉందని వెల్లడించారు.. దేశంలోని 11 పారిశ్రామిక కారిడార్లలో మూడింటిని ఆంధ్రప్రదేశ్లో నిర్మిస్తున్నారు. కొన్నింటిని పేర్కొనడానికి, రాష్ట్రం లాజిస్టిక్స్ 2022 కోసం లీడ్స్ అవార్డు, ఎనర్జీ 2022 కోసం ఇనర్షియా అవార్డ్, పోర్ట్ లీడ్ కోసం ఈటీ అవార్డుతో పాటు ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్ 2022 అవార్డులను రాష్ట్ర ప్రభుత్వం అందుకుందని గుర్తుచేశారు.. గత నాలుగు సంవత్సరాలుగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్, రాబోయే పెట్టుబడిదారులకు వేగవంతమైన సింగిల్ విండో క్లియరెన్సు, సుదీర్ఘ తీరప్రాంతాలు, వివిధ రకాల ఓడరేవులు, నాణ్యమైన విద్యుత్ సరఫరా, సమృద్ధిగా ఉన్న భూములు, ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనకు ఏపీ ప్రభుత్వం హామీ ఇస్తుందని స్పష్టం చేశారు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి.

## జగన్‌కు ఓట్లడిగే హక్కు లేదు

(మొదటిపేజీ తరువాయి)

అభ్యర్థుల ఎన్నికలపై పార్టీ ఇన్‌చార్జ్‌లు, ముఖ్యనేతలతో చంద్రబాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలో తీవ్రంగా ఉన్న ప్రభుత్వ వ్యతిరేకతను తెలుగుదేశానికి అనుకూలంగా మార్చుకోవాలని, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ నిలబెట్టిన అభ్యర్థులను గెలిపించాలని నేతలకు సూచించారు. పాలనలో అన్ని విధాలుగా విఫలమైన జగన్ తీవ్ర అసహనంతో ఉన్నారని, అందులో భాగంగానే రాష్ట్రంలో టీడీపీ నేతల పర్యటనలు, సభలపై ఆంక్షలు పెడుతున్నారని విమర్శించారు. ప్రజలు ప్రభుత్వ వ్యతిరేక గళం వినిపిస్తుండటంతో.. దాడులు, హింసాత్మక ఘటనలతో భయపెట్టాలనే ప్రయత్నాలు మొదలు పెట్టారని దుయ్యబట్టారు. కరుడుగట్టిన ఉగ్రవాదిలా సీఎం ప్రవర్తిస్తుంటే.. కొందరు పోలీసులు బాధ్యత మరిచి జగన్‌కు ఊడిగం చేస్తున్నారని మండిపడ్డారు.

## అరగంట సేపు నన్ను కొట్టారు

(మొదటిపేజీ తరువాయి)

ముగ్గురు వ్యక్తులు ముసుగులో వచ్చి అరగంట సేపు కొట్టారు. వేరే గదిలోకి ఈడ్చుకెళ్లి ముఖానికి టవల్ చుట్టి కొట్టారు. తోట్లవల్లూరు పోలీస్ స్టేషన్‌లో నాపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారు'' అని కోర్టులో న్యాయవాది, న్యాయమూర్తికి పట్టాభి వివరించారు. గన్నవరం సీఐ కనకారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టాభిపై పోలీసులు కేసు నమోదు చేశారు. టీడీపీ కార్యకర్తలు రెచ్చగొట్టడం ద్వారా తనకు పట్టాభి సహా ఇంకొందరు టీడీపీ నేతలు ప్రాణహాని కలిగించే ప్రయత్నం చేశారని కనకారావు ఫిర్యాదు చేశారు. తనను కులం పేరుతో దూషించారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఏ–1గా పట్టాభి, ఏ–2గా చిన్నా సహా మొత్తం 13 మందిపై హత్యాయత్నం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ మేరకు కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో గన్నవరం పోలీసులు పేర్కొన్నారు.

## యుద్ధానికి కారణం వారే

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నామని మరోసారి సంకేతాలు ఇచ్చారు. ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పర్యటన నేపథ్యంలో.. జాతిని ఉద్దేశించి పుతిన్ ప్రసంగించారు.'మేం సమస్యను పరిష్కరించేందుకు సాధ్యమైన అన్ని చర్యలు తీసుకుంటున్నాం. దేశం ఎదుర్కొంటోన్న సవాళ్లను దశలవారీగా జాగ్రత్తగా, క్రమపద్ధతిలో పరిష్కరిస్తాం. కానీ మా వెనక పూర్తి భిన్నమైన పరిస్థితులు నెలకొని ఉన్నాయి. రష్యా సరిహద్దు వద్దకు నాటో విస్తరించాలని భావించింది. మనం మన దేశ ఉనికి గురించే మాట్లాడుతున్నాం. ఉక్రెయిన్‌తో ప్రస్తుత పరిస్థితికి పాశ్చాత్య దేశాలదే బాధ్యత. సమస్యను శాంతియుతంగా పరిష్కరించేందుకు ఆ దేశాలు సిద్ధంగా లేవు. వాటి వైఖరితో సమస్య మరింత జఠిలం అవుతోంది. యుద్ధం కోసం ఆ దేశాలు 150 బిలియన్ల డాలర్లు ఇచ్చాయి. స్థానిక ఘర్షణను అంతర్జాతీయ ఘర్షణగా మార్చే ప్రయత్నం చేస్తున్నాయి. ఉక్రెయిన్‌కు ఇరాక్, యుగోస్లావియా గతి పట్టిస్తారు. కానీ మేం ప్రపంచ భద్రత కోసం చర్చలకు సిద్ధంగా ఉన్నాం' అని పుతిన్ వ్యాఖ్యానించారు. సోమవారం బైడెన్.. ఉక్రెయిన్‌లో ఆకస్మిక పర్యటన చేశారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడి మొదలుపెట్టి ఏడాది కావస్తున్న నేపథ్యంలో సంఘీభావ సంకేతకంగా ఆయన ఆ దేశ రాజధాని కీవ్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీ అయ్యారు. యుద్ధ నేపథ్యంలో తదుపరి చర్యలను అడిగి తెలుసుకున్నారు. గత ఏడాది ఫిబ్రవరి నుంచి సాగుతోన్న రష్యా దాడిని.. 'కిరాతకం, అన్యాయమైన యుద్ధం' అని అభివర్ణించారు.

## గ్యాంగ్‌స్టర్లను వెంటాడుతున్న ఎన్ఐఏ

(మొదటిపేజీ తరువాయి)

ఏజెన్సీ (ఎన్ ఐఏ) ఎనిమిది రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో సోదాలు చేస్తోందని అధికారులు తెలిపారు.దేశ రాజధాని, మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్లలో దాడులు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రస్తుతం పాకిస్థాన్లో ఉన్న హర్విందర్ సింగ్ సంధు అలియాస్ రిండాను ప్రభుత్వం తీవ్ర ఉగ్రవాద నిరోధక చట్టం కింద ఉగ్రవాదిగా ప్రకటించిన కొద్ది రోజుల తర్వాత ఎన్ఐఏ నుంచి ఈ చర్య వచ్చింది.ఢిల్లీ, దేశంలోని ఇతర ప్రాంతాలలో ఉగ్రవాద కార్యకలాపాలకు యువకులను రిక్రూట్ చేయడానికి, నిధుల సేకరణకు, విదేశాల్లోని క్రిమినల్ ముఠాలు పన్నుతున్న కుట్రపై దర్యాప్తు చేయడానికి ఎన్ఐఏ ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ నుంచి గత ఏడాది రెండు కేసులను తిరిగి నమోదు చేసింది. ప్రముఖ వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని హత్యలు చేయడంతో పాటు బెదిరించినట్లు కేసు నమోదు చేసింది. ఉత్తర భారత్లో ప్రత్యేకించి ఢిల్లీ, పంజాబ్, హర్యానాలో మాఫియా కార్యకలాపాలు పెరుగుతున్నట్లు గుర్తించిన ఎన్ఐఏ.. గ్యాంగ్స్టర్లపై రెండు కేసులు నమోదు చేసింది. ఈ నేపథ్యంలోనే ఏకకాలంలో సోదాలు చేస్తోంది. ఒక్క పంజాబ్లోనే 30 ప్రదేశాల్లో అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. నేర సామ్రాజ్యాన్ని విస్తరిస్తున్న ఓ గ్యాంగ్‌స్టర్ నమోదైన కేసు విచారణలో భాగంగానే ఎన్ఏఐ ఈ దాడులు చేస్తున్నట్లు తెలుస్తోంది. గ్యాంగ్‌స్టర్లను లక్ష్యంగా చేసుకుని ఇలా సోదాలు నిర్వహించడం ఇది నాలుగోసారి. కాగా.. దేశంలోని పలు నగరాల్లో గ్యాంగ్స్టర్లు ఉగ్రకార్యకలాపాలకు, నేరాలకు పాల్పడుతున్నారు. మాదకద్రవ్యాల వ్యాపారం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఎన్ఐఏ వీరిపై ఉక్కుపాదం మోపుతోంది.

## భారత్, సింగపూర్‌ల మధ్య క్షణాల్లో డిజిటల్ చెల్లింపులు

(మొదటిపేజీ తరువాయి)

ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్, సింగపూర్ మానిటరీ అథారిటీ ఎండీ రవి మేనన్లు చేశారు. యూపీఐ–పేనౌలను అనుసంధానించడం వల్ల రెండు దేశాల్లోని యూజర్లు ఇక సులభంగా డిజిటల్ లావాదేవీలు చేసుకునే వీలుంటుంది. సురక్షితమైన విధానంలో ఇరు దేశాల యూజర్లు చాలా తేలికగా క్షణాల్లోనే వీటిని చేపట్టవచ్చని ఆర్బీఐ ఓ ప్రకటనలో వెల్లడించింది. ప్రస్తుతం కొన్ని బ్యాంకులు ఇందుకు అనుమతిస్తుండగా.. రానున్న రోజుల్లో మరిన్ని బ్యాంకులు వీటి పరిధిలోకి వస్తాయని ఇరు దేశాలు వెల్లడించాయి. ఈ ప్రక్రియలో ప్రస్తుతం భారత్‌లోని వినియోగదారుడు రోజుకు వెయ్యి సింగపూర్ డాలర్ల (రూ.60 వేలు) వరకు లావాదేవీలు చేసుకోవచ్చు. లావాదేవీలు జరిగే సమయంలోనే ఆయా దేశాల్లో కరెన్సీ విలువలను యాప్ లెక్కించి యూజర్కు చూపిస్తుంది.

## వాళ్లలా కాగితాల గొప్పలు కావు

(మొదటిపేజీ తరువాయి)

సంబంధించి చెన్నై, బెంగుళూరులో రోడ్డు షో జరిగాయి. ఈ నెల 24వ తేదీన హైదరాబాద్(తెలంగాణ)లో కూడా సదస్సుపై.. ఏపీలో అవకాశాలపై షో కేస్ చేస్తాం. ఇప్పటికే పలువురు ప్రముఖ పారిశ్రామిక వేత్తలను కలిసి ఏపీలో అవకాశాలపై వివరించాం అని మంత్రి అమర్నాథ్ తెలిపారు.ఏపీలో పద్నాలుగు పారిశ్రామిక రంగాల్లో అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పిన ఆయన.. వాటిల్లో టూరిజం, హోటల్, ఇన్ ఫ్రా, ఫార్మా రంగాలపై ఎక్కువ ఫోకస్ ఉందని వెల్లడించారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై.. తాము (ప్రభుత్వం) చెప్పడం కంటే, పారిశ్రామిక వేత్తలు నేరుగా చూడాలనే ఉద్దేశంతోనే ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు మంత్రి అమర్నాథ్ వెల్లడించారు.సుమారు 60 దేశాలకు చెందిన పరిశ్రమలు ఏపీలో ఇప్పుడు కొనసాగుతున్నాయి. రాష్ట్రానికి చెందిన పారిశ్రామికవేత్తలే ఈ సదస్సు ద్వారా ఏపీకి బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించబోతున్నారని తెలిపారాయన. ఇన్వెస్టర్ల సమ్మిట్ ద్వారా 20 దేశాలు ఏపీతో భాగస్వామ్యం కాబోతున్నాయి. మరోవైపు ఈ సదస్సుతో రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు కానున్నాయని తెలిపారాయన. అలాగే..కేంద్రం ఇచ్చిన ర్యాంకింగ్‌లో ఈజ్ ఆఫ్ డూయింగ్లో ఏపీ నెంబర్ ఒన్ స్థానంలో వుంది. దేశం అంతా 11 ఇండస్ట్రియల్ కారిడార్లు కొనసాగుతుంటే.. ఏపీలోనే మూడు కారిడార్లు ఏర్పాటు కాబోతున్నాయి. దాదాపు లక్షా యాభై వేల కోట్ల ఎగుమతులు ఏపీలో జరుగుతున్నాయని మంత్రి అమర్నాథ్ వెల్లడించారు. అలాగే.. ఏపీలో పరిశ్రమలు ఏర్పాటు చేసే వర్గాలకు.. మౌలిక సదుపాయాలు పూర్తిగా కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఏంఎస్ఏం ఈ ప్రాజెక్టలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాం ఐటీకి సంబంధించి వైజాగ్, అనంతపురం, తిరుపతిలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, భోగాపురం(విజయనగరం) వద్ద వంద ఎకరాల్లో ఐటీ పార్కు ఏర్పాటు చేయాలని సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశించిన విషయాన్ని మంత్రి అమర్నాథ్ ప్రస్తావించారు. గతం మాదిరిగా కాగితాల మీద పెట్టుబడుల గొప్పలు చెప్పుకోబోమని టీడీపీకి మంత్రి అమర్నాథ్ చురకలంటించారు. టీడీపీ చెప్పుకుంటున్న లక్షల కోట్ల పెట్టుబడుల్లో పది శాతం అంటే.. లక్షా 80 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు నుంచే ప్రారంభిస్తామని మంత్రి అమర్నాథ్ ధీమా వ్యక్తం చేశారు.

## సీఎం జగన్ ఫొటోకి మంత్రుల పాలాభిషేకం

(మొదటిపేజీ తరువాయి)

పాలాభిషేకం చేసి సీఎం జగన్‌ని స్మరించుకోవడం ఆనందంగా ఉందన్నారు. గత ప్రభుత్వం మాటల్లో మాత్రమే బీసీలను న్యాయం చేస్తే.. సీఎం జగన్ చేతల్లో న్యాయం చేశారంటూ ప్రశంసలు కురిపించారు.విద్య, వైద్యంలో ప్రజలు అభివృద్ధి చెందుతారని నమ్మే వ్యక్తి సీఎం జగన్ అని పేర్కొన్నారు మంత్రి బొత్స. అయన క్యాబినెట్‌లో పని చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీసీ డిక్లరేషన్ చేసిన నాయకుడు జగన్ అంటూ గుర్తుచేశారు మంత్రి బొత్స సత్యనారాయణ.. ఇక, సామజిక అసమానతను దూరం చేసిన నాయకుడు సీఎం జగన్ చంద్రబాబు దళితుల్లో పుట్టాలని కోరుకుంటారా? అంటూ అవమాన పరిచాడు.. కానీ, సీఎం జగన్.. గ్రామ స్థాయి నుండి అనేక పదవుల్లో మెజారిటీ పదవులు అణగారిన వారికి ఇచ్చారు. రాజకీయ ప్రాధాన్యత కలిగించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అంటూ వ్యాఖ్యానించారు మంత్రి మేరుగ నాగార్జున.. మరోవైపు.. దేశ చరిత్రలో సీఎం జగన్ చిర స్థాయిలో నిలిచిపోతారు అంటూ ప్రశంసలు కురిపించారు మంత్రి జోగి రమేష్.. కనీసం వార్డు పదవుల్లో కూడా లేని మా కులం వారికి ఎమ్మెల్సీ, ఎంపీ, రాజ్యసభలో అనేక పదవులు ఇచ్చారు.. ప్రజలు అందరూ.. అణగారిన వర్గాలు జగన్ కి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు పార్టీని బంగాళాఖాతంలో కలపాలని వ్యాఖ్యానించారు మంత్రి జోగి రమేష్. ఇక, గతంలో చంద్రబాబు పదవులని అమ్ముకున్నాడు అని ఆరోపించారు మంత్రి కారుమూరి నాగేశ్వరావు.. చెప్పిన మాట నెలబెట్టుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి 85 వేల కోట్లు బీసీల కోసం ఖర్చు చేశాడన్న ఆయన.. బీసీలు అందరం జగన్ వెంటే ఉంటామని ప్రకటించారు. చంద్రబాబు బీసీలను ఓటు బ్యాంక్ గా చూశారు.. కానీ, సీఎం జగన్ వారికి బ్యాక్ బోన్గా ఉన్నారని పేర్రకొన్నారు మంత్రి కారుమూరి నాగేశ్వరరావు.

## ప్రత్యేక హోదాపై ప్రైవేట్ మెంబర్ బిల్లు పెడతాం

(మొదటిపేజీ తరువాయి)

వర్గాలకు సీఎం వైఎస్ జగన్ చేస్తున్న సేవను గుర్తుచేస్తూనే.. టీడీపీ అధినేత చంద్రబాబుపై ఫైర్ అయ్యారు.. బీసీలతో పల్లకి మోయించు కున్న వ్యక్తి చంద్రబాబు.. కానీ, జగన్ బీసీలను బ్యాక్ బోన్ క్లాస్‌గా చూస్తారని తెలిపారు. సుజనా చౌదరి, గరికపాటి రామ్మోహన్ రావు, సీఎం రమేష్ వంటి వ్యాపారవేత్తలనే చంద్రబాబు రాజ్యసభకు పంపించే వారని విమర్శించారు.. సీఎం వైఎస్ జగన్ మాత్రం బీసీల ఉద్యమకారుడు కృష్ణయ్య వంటి వారిని రాజ్యసభకు పంపించారని ప్రశంసలు కురిపించారు.. చంద్రబాబుది పెత్తందారీ విధానం.. జగన్ ది సామాజిక న్యాయ విధానంగా అభివర్ణించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే యువగళాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు ఎంపీ భరత్. అసభ్య పదజాలం ఉపయోగిస్తే హైప్ వస్తుందని లోకేష్ అనుకుంటున్నాడు అని ఎద్దేవా చేశారు. నాతో తెలుగు, ఇంగ్లీష్, హిందీ ఏ భాషలో అయినా పోటీపడగలవా? అంటూ లోకేష్‌కు సవాల్ విసిరారు. ఏ సబ్జెక్టు అయినా పోటీకి నేను సిద్ధం.. స్టాన్ ఫోర్డ్ అంటావుగా రా.. నాతో పోటీ పడు అని చాలెంజ్ చేశారు.. నీ స్థాయికి పోటీకి నేను చాలు.. ముఖ్యమంత్రిపై పోటీ పడటానికి నీకేం అర్హత ఉందని సెటైర్లు వేశారు. ఈ రాష్ట్రానికి చంద్రబాబు, లోకేష్ పొలిటికల్ టూరిస్టులు అని వ్యాఖ్యానించారు. ఇక, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాపై ప్రైవేటు మెంబర్ బిల్లు పెడతాం.. పార్లమెంటు సమావేశాల్లో టేబుల్ అవుతుందని ఆశిస్తున్నామని వెల్లడించారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మార్గాని భరత్.

## గవర్నర్‌కు ఘనంగా వీడ్కోలు



తిరుపతి, ఫిబ్రవరి 21, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ విశ్వభూషన్ హరిచందన్ కు మంగళవారం ఉదయం విశాలాంధ్ర మహాసభ కార్యదర్శి రవితేజ పదిరి, లాయర్స్ వాయిస్ మాస పత్రిక ఎడిటర్ ఎన్ రాజారెడ్డి ల అధ్వర్యంలో పూల మొక్కను బహూకరించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా రవితేజ, రాజారెడ్డి మాట్లాడుతూ గవర్నర్ విస్వచందన్ హారిభూసన్ రాష్ట్ర అభివద్ధికి పాటుపడారని, రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి మధ్య మంచి సందాన కర్తగా వ్యవహరించారని తెలిపారు. అదే విధంగా ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర గవర్నర్ గా కూడా మంచిగా రాణించాలని జీవితాంతం ఆరోగ్యంగా ఉండాలని తలచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాదులు ఖాజా మోహినుద్దిన్, దివ్య ప్రసాద్, సి ఐ ఐ ప్రతినిధి ఎన్. పవన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల కోటా విడుదల

Latest Updates

- Srivari Arjitha Seva tickets quota for the sevas like Kalyanothsavam, Unjal seva, Arjitha Brahmotsavam and Sahasra Deepalankara seva from 01.03.2023 to 31.05.2023 will be available for booking w.e.f. 22.02.2023 04:00 PM.
- Srivari Arjitha Seva tickets Electronic DIP Registrations from 01.03.2023 to 31.05.2023 will be available w.e.f. 22.02.2023 10:00 AM. Registrations will be open from 22.02.2023 10:00 AM to 24.02.2023 10:00 AM.

తిరుమల, ఫిబ్రవరి 21, మనం న్యూస్: తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించి మార్చి, ఏప్రిల్, మే నెలల కోటాను ఫిబ్రవరి 22న సాయంత్రం 4 గంట లకు టిటిడి ఆన్లైన్లోవిడుదల చేయనుంది. వీటిలో కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు ఉన్నాయి.అదేవిధంగా, మార్చి, ఏప్రిల్, మే నెలల కు సంబంధించిన మిగతా ఆర్జితసేవాటికెట్లకు ఆన్లైన్ లక్కీడిప్ నమోదు ప్రక్రియ జనవరి 22న ఉదయం 10 గంటల నుండి ఫిబ్రవరి 24న ఉదయం 10 గంటల వరకు ఉంటుంది. లక్కీడిప్ లో టికెట్లు పొందిన వారు సొమ్ము చెల్లించి ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది.భక్తులు ఈ విషయాలను గుర్తించి శ్రీవారి ఆర్జిత సేవలను బుక్ చేసుకోవాలని కోరడమైనది.

## పనపాకంలో వైయస్సార్ సమావేశం

### - మందిరానికి స్థలం కేటాయించిన తాహసిల్దార్ శిరీష



చంద్రగిరి, ఫిబ్రవరి 21, మనం న్యూస్:చంద్రగిరి మండలం పనపాకం పంచాయతి లో స్థానిక శాసనసభ్యులు,తుడా చైర్మన్,డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సారధ్యంలో తుడనిధులతో వైయస్సార్ సమావేశం మందిరం, ధ్యాణ మందిరం, బల్క్ మిల్క్ సెంటర్ లకు నిర్మించనున్నారు. పనపాకంపేటలో స్థలం కేటాయింపు కోసం చంద్రగిరి తాహసిల్దారు శిరీష స్థలాన్ని పరిశీలించి భవన నిర్మాణానికి స్థలం కేటాయించారు.ఈ స్థలములో తుడా నిధులతో నిర్మించునున్న వైయస్సార్ సమావేశ మందిరం, ధ్యాణ మందిరం, బల్క్ మిల్క్ సెంటర్ లను ఏర్పాటు చేర్పాటు చేయనున్నారు.పనపాకంపేటలో గ్రామకంఠం (ప్రభుత్వ భూమి) ఉండటంతో స్థానిక నాయకుల సూచన మేరకు అధికారులు స్థలాన్ని పరిశీలించి కేటాయించారు.స్థానిక ప్రజలు శాసనసభ్యులు డా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెపారు. స్థానిక నాయకులు పానేటి చెంగల్రాయులు,మాజీ సర్పంచ్ కసా గోపాల్,స్కూల్ కమిటీ చైర్మన్ అజయ్ కుమార్,యంఇఓ లలితకుమారి ,ఆర్ఐ సులోచ నమ్మ, వీఆర్వో శ్రీనివాసులు, వీఆర్ఏ బాలసుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## తగ్గువారి పల్లిలో పారిశుద్ధ్య పనులు చేయరా



బంగారుపాలెం, ఫిబ్రవరి 21, మనం న్యూస్ : బంగారుపాళ్యం మండలం, తగ్గువారిపల్లె పంచాయతీ, గ్రామానికి దగ్గరలో ఉన్న కామాక్షమ్మ కుంటలో , దారి పక్కన చెత్తాచెదారంతో నిండి అక్కడే డంపింగ్ యార్డ్ చేశారు .దీని వలన చుట్టుపక్కల 200 ఇళ్లకు చాలా ఇబ్బంది కలిగిస్తున్నది. చిన్న పిల్లలకు జ్వరం, దగ్గు, శ్వాస కోశ వ్యాధులకు, గురవుతూ చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చుట్టుపక్కల రైతులు కూడా చాలా సమస్యలకు గురవుతున్నారు. ఈ విషయం మండల తాసిల్దార్ బెన్ రాజ్ కు, ఇన్చార్జ్ ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డికి స్పందనలో అర్జీలు ఇవ్వడం జరిగింది. మంగళవారం ఎంపీడీవో, ఎమ్మార్వో, కామాక్షమ్మ కుంట ను పరిశీలించి అక్కడ ఉన్నటువంటి చెత్తను జెసిబి సహాయంతో , ట్రాక్టర్ తో చెత్తను తొలగించడం జరిగింది. దీనికి సంబంధించి తగ్గు వారి పల్లి పంచాయతీ గ్రామస్తులు ఎమ్మార్వో బెన్ రాజ్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ డంపింగ్ యార్డ్ లోను వేరే ప్రదేశంలో చూపించాలని స్థానిక సర్పంచ్ వాణి ప్రియ ఎమ్మార్వో కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి దుర్గాప్రసాద్, బిసి నాయకులు రఘుపతి రాజు ,మండల విప్ హేమచంద్ర, ఎస్సీ సెల్ ఫోన్ ఇన్ నాయకులు శేఖర్, నరేష్, పంచాయతీ సిబ్బంది మధు, షన్ముగం, బాలాజీ, జయశంకర్, వాలంటీర్ చిట్టిబాబు, స్థానిక తగ్గువారి పల్లి పంచాయతీ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాక్షన్ రాజకీయాలు సీఎం జగన్‌కు అలవాటే కదా...

-వైకాపా ప్రభుత్వంపై ధ్వజమెత్తిన ఎమ్మెల్యే....గోరంట్ల

-జగన్ సారథ్యంలో జంగీల్ రాజ్యం...

-ప్రజా తిరుగు బాటు తప్పదు..





రాజమండ్రి రూరల్ ఫిబ్రవరి 21 మనం న్యూస్ : సీఎం ఆదేశాలతో రాష్ట్రంలో అరాచ కాలు జరుగుతున్నాయి అని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి నివాసం వద్ద పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ ముందుగా నందమూరి వారసులలో ఒకరైన తారక రత్న మృతి చాలా విచారకరం అని వారిని కాపాడెందుకు విశ్వ ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు అని ఉజ్వల భవిష్యత్తు ఉన్న మనిషిని కోల్పోవడం బాధాకరం అని వారి ఆత్మకి శాంతి చేకూరాలని గోరంట్ల అన్నారు. వైసిపి వారు తారక రత్న మృతి విషయంలో మానవత్వం లేని పశువు లుగా మాట్లాడుతున్నారు అని లక్ష్మీ పార్వతి లాంటి వారు బుద్ధి జ్ఞానం లేకుండా మాట్లాడు తున్నారు అని శవాలుపై చిల్లర రాజకీయాలు చేసే ఘనత ఒక వైకాపా పార్టీకే చెందుతుందని అలాగే రాష్ట్రంలో రాక్షస విధానాల్లో అధికార ప్రభుత్వ నాయకులు భయానక పరిస్థితులు తీసుకొస్తున్నారని దానికి నిదర్శనం నిన్న గన్న వరం లో జరిగిన సంఘటనలు అని గోరంట్ల అన్నారు. వల్లభనేని వంశీ టిడిపిలో గెలిచాడు.. ఇపుడు వైసీపీలో రౌడీయిజం చేస్తున్నాడు అని కొన్ని రోజుల్లో ఆ నియోజక వర్గంలో అతను అడ్రస్ లేకుండా పోతాడు అని ముఖ్యమంత్రి జగన్ అండ చూసుకొని ఎగిసిపడుతున్న కొడాలి నాని, వల్లభనేని వంశీ ఒళ్ళు దగ్గర పెట్టుకుని ప్రవర్తించాలని రాబోయే రోజుల్లో వారి పతనం ఖాయం అని గోరంట్ల హెచ్చరించారు. అలాగే ఫ్యాక్షన్ రాజకీయాలు సీఎం కు అలవాటు అని బాబాయి హత్య ఘటనలోఈ సీఎం సమక్షంలో న్యాయం జరగదని తెలిసి తన చెల్లెలు సీబీఐ నీ ఆశ్రయించింది.రాష్ట్రంలో రోజుకో ఒక మర్డర్ జరుగుతుంది. అని ఆంధ్ర రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలు ఉవ్వెత్తున జరుగుతున్నాయి అని ప్రతిపక్షాలను వైఎస్ఆర్ నాయకులు చంపుతు న్నారు. అని పోలీసు వ్యవస్థ ఇంత మౌనంగా ఉండడం తన రాజకీయ జీవితంలో ఎన్నడూ చూడలేదని, పోలీసులు చేత రోడ్డుపై బైఠాయించి ధర్నాలు చేయించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కే దక్కుతుందని గోరంట్ల ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల టిడిపిఅధ్యక్షులుమచ్చేటి ప్రసాద్, మార్ని వాసు, బొప్పన నానాజీ, మట్టా శ్రీను, బొప్పన శ్రీను, కోటిపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మొగలిరేశ్వర స్వామి ఆలయంలో పార్వతి పరమేష్‌లకు కల్యాణోత్సవం

బంగారుపాలెం, ఫిబ్రవరి 21, మనం న్యూస్: మహాశివరాత్రి సందర్భంగా మొగిలి ఆలయంలో మంగళవారం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం పార్వతీ పరమేశులకు ఘనముగా కళ్యాణోత్సవం నిర్వహించారు.అలాగే స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు తో పాటు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ సాంప్రదాయ ప్రకారం ఆలయ వంశపార ధర్మకర్త ఎంబి విజయ కుమార్. కార్యనిర్వహణ అధికారి మునిరాజు. ఆలయ అర్చకులు దండుపాని గురుకుల్. రెడ్డప్ప గురుకుల్. అష్టైశ్వర్య గురుకుల. సోమేశ్వర గురుకుల. వారి ఆధ్వర్యంలో ఆలయం శుభ్రపరిచి భక్తులకు అన్ని వసతులుఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు అభిషేకంచారు. ఆలయ చుట్టుపక్కల భారీ పందోబస్తు ఏర్పాటు చేశారు.హంస వాహనంపై ఊరేగిన మొగులేశ్వరుడు... మొగిలి ఆలయంలో మహా శివరాత్రి ఉత్సాహల భాగంగా మంగళవారం రాత్రి హంస వాహనంపై దేవదేవుడైన పార్వతి పరమేశ్వరులు నాలుగు మూడో వీధిలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయానికి మండలంలోని మొగిలి. మొగలి వారి పల్లి. పలమనేరు. చిత్తూరు. బలి బలి. బంగారుపాలెం. ఇందిరమ్మ కాలనీ. బిసి కాలనీ. జిల్లా గాలి జిల్లా నుండి తమిళనాడు. కర్ణాటక. రాష్ట్రాల నుండి భక్తులు భారీగా తరలివచ్చ మహాశివరాత్రి ఉత్సవాలు సందర్భంగా మొగిలి ఆలయంలో పార్వతి పరమేశ్వర కళ్యాణోత్తం. హంస వాహనంపై మొగిలేశ్వర స్వామి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. తరలివచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది కుమార్. మధు. బాలాజీ. పసుపు కుంకుమ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.





# తిరుపతి ఆవిర్భావ దినోత్సవాన్ని ..... ప్రతి ఇంట జరుపుకుందాం...

-తిరుపతి ఎమ్మెల్యే భూమన పిలుపు...



తిరుపతి, ఫిబ్రవరి 21, మనం న్యూస్: ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తిరుమల వెంకటేశ్వర స్వామి పాదాల చెంత చరిత్ర పుటలలో లిఖించబడిన కొత్తూరు (కోటపల్లి) నామాలతో మార్పు చెంది చివరకు తిరుపతిగా ఫిబ్రవరి 24వ తేదీ 1130 వ సంవత్సరం ఆవిర్భవించిందని ...స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి గత తిరుపతి చరిత్రను ఒకసారి గుర్తు చేశారు... మంగళవారం స్థానిక సింధూరి హోటల్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో భూమన మాట్లాడుతూ... ఈ పండుగను తిరుపతి నగరంలోని ప్రతి ఇంట జరుపుకోవాలని పిలుపునిచ్చారు ... 893వ జన్మదినోత్సవాలను అందరూ కలిసి ఆనందంగా జరుపుకుందామన్నారు ... ఆ కాలంలో శ్రీవారి ఆలయం కూడా తిరుచానూరులో ఉండేదని , బ్రహ్మోత్సవాలన్నీ అక్కడే జరిగేవని ... గత చరిత్ర పుటల్లోని తాళ్ల పత్రాలలోని విషయాలను తెలిపారు... భగవత్ రామానుజులు తిరుపతి పట్టణ ఆవిర్భావానికి కారకులని , అందులో భాగంగానే గోవిందరాజ పట్టణం వెలసిందని తెలిపారు. 13వ శతాబ్దం కాలము నుండి తిరుపతిగా ప్రసిద్ధిగాంచిందని నాటినుండి నేటి వరకు తిరుపతి విశ్వ వ్యాప్తమైందని కొనియాడారు.. ఈ విలేకరుల సమావేశంలో నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష , ఉపమేయర్ ముద్ర నారాయణ , ఎస్కే బాబు , ప్రముఖ రచయితలు శైలై కుమార్ , శాకం నాగరాజు , వెంకటేష్ లతోపాటు నగర కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు..





## శ్రీ విజేతలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

తాళ్లపూడి, 21 ఫిబ్రవరి (మనం న్యూస్): అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం పురస్కరించుకుని తాళ్లపూడి లోని శ్రీ విజేత హై స్కూల్ లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగు తేజోమూర్తులు అంటూ దాదాపు 108 మంది తెలుగు ప్రముఖుల చిత్రపటాలతో ప్రదర్శన ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఆసక్తిగా ఈ ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించారు. కార్యక్రమంలో పాఠశాల టీచర్స్ కరుణ, దివ్య, అనిత విద్యార్థులకు ఆయా ప్రముఖుల జీవిత అంశాలను క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మోపిదేవి విజయ లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు డా జొన్న కూటి ప్రమోద్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ప్రవీణ్ పాల్గొన్నారు.

## అమ్మ భాషకు అంకితమవుదాం

-మాతృభాషతోనే మానసిక వికాసం

-తెలుగు మన కంటి వెలుగు



బి. ఎన్ .కండిగ, ఫిబ్రవరి 21, మనం న్యూస్: మాతృభాషలతోనే మానసిక వికాసం వృద్ధి చెందుతుందని ప్రధానోపాధ్యాయులు రమణయ్య అన్నారు.మంగళవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా మండలంలోని స్థానిక కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులు, అభ్యుదయ రచయితల సంఘం (అరసం) జిల్లా అధ్యక్షులు యువశ్రీ మురళి ఆధ్వర్యంలోభాషా దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగు తల్లి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి తెలుగు భాష ఆవశ్యకత, ఔన్నత్యం గురించి విద్యార్థులకు వివరిస్తూ తెలుగు మన కంటి వెలుగని, మన భాషను మనం కాపాడుకుంటూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, అమ్మ భాషకు అంకితమవుతూ, తెలుగు భాషలోని మాధుర్యాన్ని రుచి చూడాలన్నారు.అనంతరం ఇటీవల జరిగిన నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మూల్యాంకనం తెలుగు పరీక్షలో అత్యున్నత ప్రతిభ చూపిన విద్యార్థులకు విజ్ఞానాన్ని పంచే విలువైన శతక పద్యాలు, బాలసాహిత్య కథలు పుస్తకాలు అందించడం జరిగింది. ఉపాధ్యాయులు సురేష్ బాబు, నాదెండ్ల మురళి, ఒబ్బుదేవి ప్రసాద్, వేణుగోపాల్, మోహన్ బాబు, దేవేంద్ర , దాసు, జయసుధ,వాణి,మాధవీలత,రామక్క,స్వామి దాసు తదితరులు పాల్గొన్నారు.

## ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంపై సమీక్షా సమావేశం....



రామకుప్పం, ఫిబ్రవరి 21, మనం న్యూస్ : రామకుప్పం మండల టి. డి. పి కార్యాలయంలో మంగళవారం పార్టీ నేతలు కలసి ఎమ్మెల్సీ ఓటర్లను చేర్చడం గ్రామ స్థాయిలో ఇదేం కర్మ మనరాష్ట్రనికి కార్యక్రమం కోనసాగింపుపై సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మండల టి. డి. పి అధ్యక్షుడు ఏ. ఆనందరెడ్డి మాజీ అధ్యక్షుడు సి. ఆంజనేయరెడ్డి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు మునస్వామి మాట్లాడతూ ఎమ్మెల్సీ ఓటర్లు చేర్పించడం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి కంచెర్ల శ్రీకాంత్ గెలుపు కృషిచేయాలన్నారు ఇదేం కర్మ రాష్ట్రనికి కార్యక్రమాన్ని ఇదివరకు మండల స్థాయి పంచాయితీ స్థాయిలో చేపట్టడం జరిగింది ఇకపై ఈ ర్యక్రమాన్ని గ్రామస్తాయిలో నిర్వహించుటకు పార్టీ నేతలు ఎవరెవరు పరివేక్షణలో జరగాలని క్లస్టర్ యూనిట్ ఇన్ చార్జీలు పంచాయితీ పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులతో చర్చించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నరసింహులు సీనియర్ నేతలు శ్రీనివాసులురెడ్డి పి. వి సీతాపతి గంట్లగౌడు జయశంకర్ రామమూర్తి జెయి చలపతి టి. వి. రవి,రఫీ మనోహర్ రామ కృష్ణప్ప శ్రీనివాసులు గంట్లరెడ్డి,,సత్య గజేంద్ర ఆదిల్ విజయ్ రఘు మంజునాథ్‌వెంకటరమణ చంద్రారెడ్డి సుబ్రహ్మణ్యం బాలు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న విద్యా సంవత్సరం నుంచే ప్రభుత్వ మెడికల్ కళాశాలలో తరగతులు ప్రారంభం

### - రాజమండ్రిలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో వైద్య కళాశాల నిర్మాణం

### - ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణ పనులు పరిశీలించిన ఎంపీ భరత్



రాజమండ్రి, ఫిబ్రవరి 21( మనం న్యూస్ ) రాజమండ్రి నగరంలో అత్యంత అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల పనులు శరవేగంగా జరుగుతున్నాయని వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ తెలిపారు. మంగళవారం ఉదయం నగరంలోని సెంట్రల్ జైల్ ఇండియన్ పెట్రోల్ బంక్ పక్కన నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. రాష్ట్రంలో 16 వైద్య కళాశాలల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేయగా, వీటిలో అయిదు కళాశాలల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూరుస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, నంద్యాల, మచిలీపట్నం లలో నిర్మిస్తున్న వైద్య కళాశాలల భవనాలకు కేంద్ర ప్రభుత్వం, మిగిలిన 11 వైద్య కళాశాలలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని ఎంపీ భరత్ తెలిపారు. మొన్నటి కరోనా విపత్కర పరిస్థితులలో వైద్యం కోసం ప్రజలు ఎంతలా ఆందోళన చెందారో, ఎంత సొమ్ము ప్రైవేటు ఆసుపత్రులకు సామాన్యులు వెచ్చించి ఆర్థికంగా చితికిపోయారో అందరికీ తెలిసిందేనన్నారు. భవిష్యత్తులో అటువంటి అవస్థలు ఎవరూ పడకూడదనే ఉద్దేశంతో విద్యా, వైద్య రంగాలకు ఎక్కువ ప్రాధాన్యత సీఎం జగన్మోహన్ రెడ్డి ఇస్తున్నారని చెప్పారు. సుమారు మూడెకరాల విశాలమైన స్థలంలో జీ ప్లస్ 1 వైద్య కళాశాలను రాజమండ్రి నడిబొడ్డులో నిర్మించడం నగరానికే తలమానికమన్నారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి ఈ భవనం పూర్తయి రానున్న విద్యా సంవత్సరం ఆరంభం నుండి వైద్య విద్యార్థుల తరగతులు కూడా ఈ భవనంలోనే ప్రారంభం అవుతాయని ఎంపీ భరత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఎస్ఐడీసీ ఎస్ఈ ఎస్ సుబ్రహ్మణ్యం, ఈఈ కే విజయ భాస్కరరెడ్డి, ఎంఈఐఎల్ ఉపాధ్యక్షుడు పీ మణికుమార్ రెడ్డి, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, మజ్జి అప్పారావు, మార్తి లక్ష్మి, ఓంకార్, సాదిక్ హుస్సేన్, మానే దొరబాబు, దుంగా సురేష్, జాగ్గేరు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాతృ భాషా దినోత్సవం

కాత్రేనికోన, ఫిబ్రవరి 21 మనం న్యూస్ : అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా జిల్లాప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల పల్లం నందు మాతృభాష దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు వై ఎస్ ఎన్ మూర్తి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగినది.తెలుగుతల్లి చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు పూలమాలంకృ తులు చేశారు.ఈ సందర్భంగా జరిగిన సభలో తెలుగు మృతభాష కాదు అమృతభాష అని బ్రతకడం కోసం ఎన్ని భాషలు నేర్చిన బ్రతుకునిచ్చిన తెలుగుభాషను బ్రతకనిద్దాం అని మాతృమూర్తి నేర్పిన మన మాతృభాష తెలుగుని పరిరక్షించుకుందాం అని వై ఎస్ ఎన్ మూర్తి తన సందేశాన్ని ఇచ్చారు. విద్యార్థులలో మాతృభాష పట్ల అభిమానాన్ని పెంపొందించేందుకు సాహిత్య సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. వ్యాసరచన వక్తృత్వ పద్య పఠన పోటీలు నిర్వహించి



విజేతలకు తెలుగు అభివృద్ధి సమితి హైదరాబాద్ వారు అందించిన అభినందన పత్రాలను, బహుమతులను అందజేశారు.తెలుగు భాష గొప్పతనం గురించి భాష ఔన్నత్యం గురించి

మాతృమూర్తిని మరవద్దు మాతృభాషను మరవద్దు అని ఉపాధ్యాయులు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జె.భ్రమరాంబ దేవి, ఎన్ విజయబా బు,కే ధర్మరాజు, ఎన్ . శ్రీపల్లవి,కే లక్షణరావు.ఈ . కృష్ణ పి . జగన్నాధరావు ,కే గణపతి,ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఈనాటి కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించగా తెలుగు భాష ఉపాధ్యాయులు బాలార్జున సత్యనారాయణ మాకే కార్యక్రమాన్ని నిర్వహించారు.



## గన్నవరం ఘటన నిరసిస్తూ జగ్గయ్యపేటలో తెలుగుదేశం శాంతియుత నిరసన



జగ్గయ్యపేట ఫిబ్రవరి 21 మనం న్యూస్: గన్నవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఆఫీసు పై దాడి వాహనాల ధ్వంసం తెలుగుదేశం కార్యకర్తలపై దాడులను నిరసిస్తూ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్తలు శ్రీరామ్ ధనుంజయ (చినబాబు) నెట్టెం శివరాంల ఆధ్వర్యంలో జగయ్య పెట లో తెలుగుదేశం నేతలు కార్యకర్తలు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. పట్టణ వీధుల్లో ప్రదర్శన నిర్వహించి ఎన్టీఆర్ సర్కిల్ వద్ద జరిగిన నిరసనలో నేతలు మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో వైసిపి గుండాలు తెలుగుదేశం పార్టీ ఆఫీసు పై దాడి చేసి అక్కడ వాహనాలను ధ్వంసం చేయడం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునావృతం కాకుండా తక్షణం సరైన చర్యలు చేపట్టాలని నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ మాజీ యార్డ్ ఛైర్మన్ గింజపల్లి రమేష్ కౌన్సిల్ సభ్యులు కన్నెబోయిన రామలక్ష్మి నకరికంటి వెంకట్ తదితర కౌన్సిల్ సభ్యులు నేతలు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్దులపర్వలో గడప గడపకు మన ప్రభుత్వం



రెడ్డిగూడెం, ఫిబ్రవరి 21, (మనం న్యూస్): విశ్వసనీయతకు మరో పేరే మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు.రెడ్డిగూడెం మండలంలోని మద్దులపర్వ గ్రామంలో 46వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మంగళవారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ని ఘనంగా స్వాగతించారు. ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరిస్తూ, వారి సమస్యలు తెలుసుకుంటూ ఆయన పర్యటన కొనసాగింది. ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన పట్ల పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ కౌసిగల్లోనే వైసీపీ పాలన

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) : ఆంధ్ర ప్రదేశ్ లో తుగ్లక్ పాలన నడుస్తోందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు. తులసి రెడ్డి. విమర్శ చేశారు. మంగళవారం మైలవరం నియోజకవర్గం కొండపల్లి మున్సిపాలిటీలో మీడియాతో మాట్లాడుతూ బీజేపీ కన్నుసన్నలోనే వైసీపీ పాలన చేస్తోందని అన్నారు. 2019 ఎన్నికల ముందు వైసీపీ అధికారంలోకి వస్తే ప్రజల ప్రాణాలకు రక్షణ ఉండదని ముందే చెప్పామన్నారు. జగన్ అధికారం లోకి వస్తే రాష్టం రవాణా కష్టా అవుతోందని ముందే చెప్పామన్నారు. చెప్పిన విధంగానే పాలన సాగుతోందన్నారు. గన్నవరంలో వైసీపీ నాయకుల దాడిని కాంగ్రెస్ పార్టీ ఖండిస్తోందన్నారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబును అనపర్తి లో అడ్డుకోవడం ధారుణమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి కి కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు.

## విన్నకోట మృతి పట్ల సంతాపం

పాలకొల్లు, ఫిబ్రవరి 21, మనం ప్రతినిధి: పాలకొల్లులో గత రెండు రోజుల క్రితం స్వర్గస్తులైన, ప్రముఖ కళాకారుడు, నాటక న్యాయ నిర్ణేత , నంది నంది అవార్డు గ్రహీత విన్నకోట వెంకటేశ్వరరావు మృతి పట్ల పాలకొల్లు కళాపరిషత్ కార్యవర్గం తీవ్ర సంతాపం ప్రకటించింది.ఈ సందర్భంగా సంస్థ గౌరవ అధ్యక్షులు మేడికొండ శ్రీనివాస్ చౌదిరి మాట్లాడుతూ విన్నకోట మృతి కళా రంగం తో పాటు, కార్మిక రంగాన్ని కూడా తీరని లోటుని అన్నారు. కార్మిక నాయకునిగా కూడా ఆయన అందించిన సేవలు శాశ్వతంగా నిలిచిపోతాయని ఈ సందర్భంగా ఆయన అన్నారు.కళాపరిషత్ అధ్యక్షులు కె వి కృష్ణ వర్మ మాట్లాడుతూ పాలకొల్లు కళాపరిషత్ వ్యవస్థాపక గౌరవాధ్యక్షులుగా గత 15 సంవత్సరాలుగా సంస్థ నిర్వహణకు వినుకొండ వెంకటేశ్వరరావు గారు అందించిన సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని, వారి సలహాలు సూచనలు తోటే పాలకొల్లు కళాపరిషత్ ముందుకు సాగిందని కొనియాడారు.కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి, వ్యవస్థాపకుడు మానాపురం సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఎక్కడ నాటకోత్సవాలు జరిగినప్పటికీ కూడా విన్నకోట న్యాయ నిర్ణేత గా వ్యవహరిస్తూ, రాష్ట్రస్థాయిలో నాటక పరిషత్తులు నిర్వహణలో తన వంతు సహకారాన్ని అందించే వారిని రాష్ట ప్రభుత్వం నిర్వహించేటువంటి నంది నాటక ఉత్సవ పోటీలలో న్యాయ నిర్ణీతగా వ్యవహరించడమే గాక, నంది అవార్డు కూడా అందుకున్నారని గుర్తు చేసుకున్నారు.ఈ సమావేశంలో కళాపరిషత్ సభ్యులు డాక్టర్ కేఎస్పీఎన్ వర్మ, విటాకుల వెంకటరమణ, జక్కంపూడి కుమార్, కొణిజేటి గుప్తా, కొల్లి కొండ ప్రసాద్, నడపల శ్రీనివాస్, షేక్ పీర్ సాహెబ్, సామంజి శ్రీనివాస్ శాస్త్రి, జిఎస్ఎన్ ఆరట్స్ రవి, అంగర కుమార్, రెడ్డి వాసు, దాసరి నాని తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం స్వాధీనం..

జీలుగుమిల్లి ఫిబ్రవరి 21 మనం న్యూస్ : మండలం లోని దర్భ గూడెం గ్రామం లో నీ రేషన్ దుకాణం లో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నట్లు విజిలెన్స్ సి.ఐ శివరామ కృష్ణ తెలిపారు..ఆయన తెలిపిన వివరాల ప్రకారం దర్భ గూడెం లోని రేషన్ షాప్ లో వేరే దుకాణాల ద్వారా రేషన్ బియ్యాన్ని తక్కువ రేట్ కు కొనుగోలు చేసి షాప్ లో నిల్వ చేసి వాటిని అర్ధరాత్రి వ్యాన్ లో తరలిస్తుండగా విజిలెన్స్ సిఐ శివరామకృష్ణ అధ్వర్యంలో దాడులు చేసి పట్టుకున్నట్లు తెలిపారు.ఈ దాడులలో భాగంగా రేషన్ దుకాణం నుంచి ఐచర్ వ్యాన్ లో 115 క్వింటాలు బియ్యం తో పాటు గా దానికి ఎస్కార్ట్ గా వెళ్తున్న కార్ ను కూడ పట్టుకున్నట్లు సి ఐ తెలిపారు.స్వాధీనం చేసుకున్న వాటిని సివిల్ సప్లై డి టి శ్రీనివాస్ అధ్వర్యంలో బియ్యన్ని గౌడోన్ కి తరలించి వ్యాన్, కార్ ను మొత్తం 13 లక్షల విలువ గల సొత్తు ను సీజ్ చేసినట్లు తెలిపారు రేషన్ డీలర్ శ్రీను, మిరవలి తో సహ ఇంకో ముగ్గురి పై 6ఏ కేసు నమోదు చేసినట్లు సివిల్ సప్లై డి టి శ్రీనివాస్ తెలిపారు. ఈ దాడులలో విజిలెన్స్ సిబ్బంది,రెవెన్యూ వీఆర్వో పాషా వీఆర్ఏ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

జగ్గయ్యపేట ఫిబ్రవరి 21 మనం న్యూస్ : విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. మంగళవారం పట్టణంలోని గెంటేల శకుంతలమ్మ కళాశాల 55వ వార్షికోత్సవ వేడుకలలో ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ జగ్గయ్య పేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను ఆయన సతీమణి విమల భాను ఫౌండేషన్ ఛైర్మన్ సామినేని విమలభాను తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామినేని మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని చదువులలో రాణించి బంగారు భవిష్యత్తుకు భాట లు వేసుకోవాలని అన్నారు. సమాజంలో మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకొని భావి భారత పౌరులుగా ఎదగాలని సూచించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో విద్యా రంగానికి అధికప్రాధాన్యత ఇస్తున్నారని విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారని ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు . విమల భాను



ఫౌండేషన్ ఛైర్మన్ సామినేని విమల మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణంలో విద్యార్థులది కీలక పాత్ర అని

విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలోనూ రాణించాలని కోరారు. విద్యార్థులు చదువు పట్ల ఆసక్తి పెంచుకుని ఉన్న స్థాయికి ఎదగాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. విమల ఫౌండేషన్ తరపున విద్య తరగతుల్లో ప్రథమ శ్రేణి సాధించిన విజయ బెస్ట్ స్టూడెంట్ అవార్డు సాధించిన గోపికృష్ణ క్రీడలలో పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ తిరుపతమ్మకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల ను విమలాభాను ఫౌండేషన్ తరపున అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాలకమండలి సభ్యులు ప్రముఖులు పాల్గొన్నారు.

## వయోవృద్ధురాలికి బాసటగా నిలిచిన సబ్ కలెక్టర్

పాలకొల్లు, ఫిబ్రవరి 21, మనం ప్రతినిధి: స్థానిక సబ్ కలెక్టరు కార్యాలయం కోర్టు హాలులో వయోవృద్ధుల ప్రత్యేక ట్రిబ్యునల్ కోర్టును మంగళవారం తల్లిదండ్రుల వృద్ధుల సంక్షేమ ట్రిబ్యునల్ కోర్టు ఛైర్మన్, డివిజన్ మెజిస్ట్రేట్, సబ్ కలెక్టర్ ఎం.సూర్య తేజ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. వయోవృద్ధురాలు దాఖలు చేసిన ఒక పిటిషన్ పలు విచారణలు అనంతరం తుది తీర్పును వెల్లడించడంలో వయోవృద్ధులకు సబ్ కలెక్టరు బాసటగా నిలిచారు. ఆమె నివాసంలో ఉంటున్న కొడుకు కోడలిని ఖాళీ చేయించి ఇంటి అద్దె పై ఆమె జీవనం సాగించేలా, ఆమెను ఇబ్బందులు పెట్టిన కొడుకు కోడలకు రెండు వారాలు పాటు జైలు శిక్ష విధించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధ తల్లిదండ్రుల పట్ల కుటుంబ సభ్యులు దయా హృదయంతో మెలిగి సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఏదో ఒక రోజు అందరూ అదే స్థితికి చేరుకుంటామనే విషయాన్ని గుర్తెరగాలని సబ్ కలెక్టరు ఎం. సూర్య తేజ తెలిపారు.ఈ విచారణలో సబ్ కలెక్టర్ తో పాటు, సీనియర్ సిటిజన్ కమిటీ మెంబరు మేళం దుర్గా ప్రసాదు, సబ్ కలెక్టర్ కార్యాలయపు సిబ్బంది టి. నరసింహమూర్తి, వి.ఆర్.ఓ జ్యోతి, నారాయణ, సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

## అన్ని సామాజిక వర్గాలకు సీఎం న్యాయం చేశారు

**బీసీ సంఘ నేత చిట్టూరి ఏడుకొండలు**



పాలకొల్లు, ఫిబ్రవరి 21, మనం ప్రతినిధి: సీఎం జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్సీ సీట్లు ఎంపికలు లో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేశారని బీసీ సంఘ నేత, మాజీ ఎంపిపిటి చిట్టూరి ఏడుకొండలు తెలిపారు. పాలకొల్లు వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడారు. బీసీ, ఎస్సీ, ఓసి వర్గాలకు న్యాయం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. శెట్టిబలిజ సంఘ నాయకుడు కుక్కల శ్రీనివాస్ మాట్లాడుతూ శెట్టి బలిజలకి రెండు ఎమ్మెల్సీలు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అలాగే మంత్రి పదవులు కూడా రెండు ఇవ్వాలని కోరారు. గుబ్బల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కొల్లు రవీంద్రనాథ్ జగ్గయ్యపేట వద్ద అదుపులోకి తీసుకున్న పోలీసులు

జగ్గయ్యపేట ఫిబ్రవరి 21 మనం న్యూస్: హైదరాబాద్ నుంచి వస్తున్న మాజీ మంత్రి కొల్లు రవీంద్రను జగ్గయ్య పేట సీఐ అడపా నాగ మురళి ఆధ్వర్యంలో చిల్లకల్లు టోల్గేట్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకొని విజయవాడకు తరలించారు. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్తున్న రవీంద్రను టోల్గేట్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు.విషయం తెలిసి మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ సోదరుడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త శ్రీరామ్ ధనుంజయ( చినబాబు ) దేశం నేతలతో కలిసి టోల్గేట్ వద్దకు వెళ్లి రవీంద్రను



తమ నివాసానికి తీసుకువెళతామని పోలీస్ వారిని కోరగా పోలీస్ వారు అంగీకరించలేదు. రవీంద్ర ను వారి ఇంటి వద్ద దింపుతామని దేశం నేతలకు నచ్చ చెప్పారు. జగ్గయ్య పేట సీఐ నాగ మురళి పట్టణ ఎస్ఐ కెవి రామారావు లు విస్తృత బందోబస్తు మధ్య విజయవాడకు రవీంద్రను తరలించారు.

# టీటీడీ కళ్యాణ మండపం నిర్మాణానికి తొలగిన అడ్డంకులు

జగ్గయ్యపేట ఫిబ్రవరి 21 మనం న్యూస్ : తిరుమల తిరుపతిదేవస్థాన కళ్యాణమండపం జగ్గయ్యపేటలో ఏర్పాటు చేయాలన్న ఈ ప్రాంత వాసుల కల నెరవేరబోతోంది. కళ్యాణ మండప నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయి. టిటిడి కళ్యాణ మండప నిర్మాణం కోసం పబ్లిక్ కాంట్రిబ్యూషన్ గా చెల్లించాల్సిన 37 లక్షల రూపాయల ను రాంకో సిమెంట్స్ వారు అందించటంతో కళ్యాణ మండపం నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయినట్లు అయింది. 2009లో అప్పుడు శాసనసభ్యులుగా ఉన్న సామినేని ఉదయభాను టిటిడి కళ్యాణ మండపం నిర్మాణం కోసం టిటిడి అప్పటి ఛైర్మన్ ఆది కేశవ నాయుడుతో మాట్లాడి కోటి పది లక్షల రూపాయలను మంజూరు చేయించారు. శాసనసభ్యులు సామినేని ఉదయభాను వారి సోదరులు రవిచంద్ర లు అలానే జగ్గయ్యపేటలోని దాతల సహకారంతో 13 లక్షల రూపాయలను పబ్లిక్ కాంట్రిబ్యూషన్ గా సిద్ధం చేశారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ వారు స్థలాన్ని అందించారు. 2009 ఫిబ్రవరిలో అప్పటి ఛైర్మన్ ఆది కేశవుల నాయుడు ఆధ్వర్యంలో కళ్యాణ మండపానికి శంకుస్థాపన సైతం నిర్వహించారు. కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల కళ్యాణమండపం నిర్మాణం అప్పట్లో ముందుకు సాగలేదు. ఎలా అయినా జగ్గయ్యపేటలో కళ్యాణం మండపం నిర్మించి తీరాలన్న ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పట్టుదలతో ఇటీవల టీటీడీ ఛైర్మన్ సుబ్బారెడ్డిని కలిసి కళ్యాణమండపం నిర్మాణానికి అప్పటి కోటి పది లక్షల రూపాయలు సరిపోవని చెప్పడంతో ఆయన రెండు కోట్ల 50 లక్షల రూపాయలను మంజూరు చేశారు. మరల పబ్లిక్ కాంట్రిబ్యూషన్ గా 37 లక్షల రూపాయలు కావాల్సి ఉండటంతో శాసనసభ్యులు




సామినేని ఉదయభాను రాంకో సిమెంట్ ఎండి నీ కలసి పరిస్థితి వివరించడంతో వారు స్పందించి 37 లక్షల రూపాయలను మంజూరు చేశారు. మంగళవారం విజయవాడ రోడ్ లోని టిటిడి కళ్యాణ మండప నిర్మాణ ప్రాంతంలో జరిగిన సమావేశంలో రాంకో సిమెంట్ యాజమాన్యం వారు 37 లక్షల రూపాయల చెక్కును శాసనసభ్యులు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను కు అందించారు.సా మినేని ఆ చెక్కును టిటిడి అధికారులకు అందించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు సామినేని ఉదయభాను మాట్లాడుతూ జగ్గయ్యపేట ప్రాంత వాసుల చిరకాల స్వప్నం త్వరలో నెరవేరబోతోందని అన్నారు టిటిడి కళ్యాణ మండపం రెండు అంతస్తుల భవనంగా నిర్మాణం జగనున్నదని టెండర్లు పూర్తయిన అనంతరం 9 నెలల్లోనే నిర్మాణం పూర్తి అవుతుందని సామినేని తెలిపారు. టిటిడి కళ్యాణ మండప నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అడిగిన వెంటనే నిధులు పెంచిన టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డికి నియోజకవర్గంలో అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్న రాంకో సిమెంట్ యాజమాన్యానికి జగ్గయ్య పేట నియోజకవర్గం ప్రజలు తరపున సామినేని ధన్యవాదాలు తెలిపారు.యువ నేత సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర వైస్ ఛైర్మన్ తుమ్మల ప్రభాకర్ మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఎం.వి చలం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ముత్తినేని విజయ్ శేఖర్ వైస్ ఛైర్మన్ మానేపల్లి బ్రహ్మం పట్టణ పార్టీ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్ పట్టణ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు విజయవాడ దుర్గ గుడి పాలకమండలి సభ్యులు నంబూరు రవి అల్లూరు కృష్ణవేణి రాంకో సిమెంట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మూర్తి రావు సీనియర్ డిజిఎం హెచ్ఆర్ రామకృష్ణ సాయి డిజిఎం వెంకటేశ్వరరావు సీతారామరాజు టీటీడీ డీఈఈ నాగభూషణం ఏఈ జగన్మోహన్రావు తదితర నేతలు ప్రముఖులు పాల్గొన్నారు.

# అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనలు తప్పక పాటించాలి

- పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్



రాయచోటి, ఫిబ్రవరి 21, మనం న్యూస్: జిల్లాలోని అధికారులు అందరూ ఎన్నికల కమిషన్ నిబంధనలను తప్పక పాటించాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని స్పందన హాల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి) నిబంధనలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన రోజు నుంచీ జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉందని ప్రభుత్వ కార్యాలయాలలో బ్యానర్లు, ప్లాస్టిక్ ఫ్లెక్సీలు ఓటర్లను ప్రభావితం చేసే ఎటువంటి పోస్టర్లు ఉండకూడదన్నారు. ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో సాగేందుకు ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలను, సూచనలను తప్పక పాటించాలన్నారు. ఈ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ దృష్టిలో ఉంచుకొని పనిచేయాలన్నారు. మార్చి 13వ తేదీన జరగనున్న ఎన్నికల కోసం జిల్లాలోని పోలింగ్ స్టేషన్లలో అన్ని వసతులు ఉండేటట్టు చూడాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు పోలింగ్ నెంబరు తప్పక రాయాలన్నారు. బ్యాలెట్ బాక్సులు అవసరం మేరకు సిద్ధంగా ఉంచుకోని పోలింగ్ మెటీరియల్ సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వివిధ పార్టీల అభ్యర్థులు కుల, మత, ప్రాంతీయపరమైన విద్వేషాలు రెచ్చగొట్టేలా రాజకీయనేతలు ప్రవర్తించకూడదన్నారు. రాజకీయ ప్రకటనల ద్వారా కుల, మతపరమైన అభ్యర్థనలు చేయకూడదన్నారు. మసీదులు, చర్చిలు, దేవాలయాలు, ఇతర ప్రార్థన స్థలాల్లో ఎన్నికల ప్రచారం చేయకూడదన్నారు. పోలింగ్ స్టేషన్కు ఓటర్లను తీసుకురావడం, తిరిగి తీసుకువెళ్లడం వంటివి నిషిద్ధమన్నారు. అనుమతి లేకుండా బ్యానర్లు కట్టడం, గోడలపై నినాదాలు రాయడం, పోస్టర్లు అతికించడం నిషిద్ధమన్నారు. జిల్లాలోని అధికారులందరూ సమన్వయంతో పనిచేసి పట్టబదులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించి అన్నమయ్య జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట సబ్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, రాయచోటి ఆర్డీవో రంగస్వామి, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్‌లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.




## ఆధార్ అప్డేట్ తప్పనిసరి

ముద్దనూరు, ఫిబ్రవరి 21,మనం న్యూస్:ప్రతి ఒక్కరూ తమ ఆధార్ కార్డులో గుర్తింపు, చిరునామాలను మళ్లీ కొత్తగా అప్డేట్ చేసుకోవాలి. 2010 నుండి 2016 మధ్యకాలంలో ఆధార్ కార్డులు తీసుకున్న ప్రతి ఒక్కరు తమ ఐడి, అడ్రస్ లను విధిగా అప్డేట్ చేయించుకోవాలని లేకుంటే ఆధార్ కార్డులు ఇన్ యాక్టివ్లోకి వెళ్లిపోతాయని సంబంధిత అధికా రులు ఇప్పటికే ప్రకటించారు. ఈ మేరకు ఆధార్ సాధికారిక సంస్థ (యుఐడిఎఐ) రాష్ట్రాలను ఆదే శించింది. అందుకు తగిన ఏర్పాట్లు చేస్తూ జిల్లా కలెక్టర్లకు ఉత్తర్వులు పంపారు. ఇప్పటికే ఆధార్అప్డేట్ చేసేందుకు ప్రభుత్వ ఆధార్ కేంద్రాలు( పిఈసి), పోస్ట్ ఆఫీస్లు, బ్యాంకులు, గ్రామ, వార్డు సచివాలయాల్లో నిర్వహించే ఆధార్ కేంద్రాల ఆపరేటర్లకు ఆధార్ రీజనల్ అధికారులు వీసీలో ధ్రువీకరించడానికి మొదటి రపా శిక్షణ ఇచ్చారు. కొద్దిరోజుల నుండి ఆధార్ వెర్షన్ 162-1 కు అప్డేట్ చేస్తూ ఆధార్ కార్డులనకు డాక్యుమెంట్లు అప్డేట్ చేసేందుకు ఆధార్ అధికారులు రంగం సిద్ధం చేశారు. ఆధార్ ఆపరేటర్లను సన్నద్ధం చేశారు. పాత ఆధార్ కార్డులో నివాస చిరునామాల్లో తప్పులు సరి చేసుకోవాలన్నది కేంద్ర ప్రభుత్వ ఉద్దేశంగా తెలుస్తోంది. ఆధార్‌నమోదు తొలి రోజుల్లో సరైన నివాస డాక్యుమెంట్లు, గుర్తింపు లేకుండా హడావుడిగా ప్రజలు ఆధార్ కార్డులు తీసుకున్నారు. ఆ సమయంలో విదేశీయులు, కొందరు తప్పుడు మార్గాల్లో ఆధార్ కార్డులు పొందారిని తెలిసింది. దీంతో దేశ భద్రత సమస్యగా పరిగణించిన కేంద్రం పక్కాగా ఆధార్ కార్డు దారుల గుర్తింపు, చిరునామాలను అప్డేట్ కార్యక్రమం చేపట్టింది. ఇందుకోసం ఇప్పటికే ఉన్న రేషన్ కార్డులు, ఓటర్ ఐడి గుర్తింపు కార్డులు, తదితర నివాస ఆధారాలు, లేకుంటే ఆధార్ సంస్థ నివాస ధ్రువపత్రంపై పంచాయతీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, కార్పొరేటర్ లేదా ప్రభుత్వంలోని గెజిటెడ్ అధికారులతో సంతకాలు చేయించిన ధ్రువపత్రాలతో దగ్గరలోని ఆధార్ కేంద్రాల్లో అప్డేట్ చేయించుకోవాలి. ఈ కార్యక్రమం మూడు నెలల్లో పూర్తి చేయాలని కూడా కేంద్ర అధికారులు నిర్ణయించారు. ఈ ఆధార్ అప్డేట్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చేయాలని కేంద్ర ఆదేశించింది.ఈ అప్డేట్ లను జి వి డబ్ల్యూ వి వి ఎస్ డబ్ల్యూ ఎస్ ముద్దనూరు 1,జి వి డబ్ల్యూ ఎస్ వి ఎస్ డబ్ల్యూ ఎస్ పెనికేలపాడు మరియు సి యస్ సి ఆధార్ డేమోగ్రఫిక్ అపడేట్ సెంటర్ ముద్దనూరు నందు చేసుకోవచ్చు.

## రైలు కింద పడి వ్యక్తి మృతి



ముద్దనూరు, ఫిబ్రవరి 21, మనం న్యూస్: స్థానిక రైల్వే నిలయం సమీపంలో సోమవారం రాత్రి యామవరం గ్రామానికి చెందిన వెంకటరమణ (46) ఎదురుగా వస్తున్న రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే ఎస్సు వర్మ తెలిపారు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు మగ్గం నేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ ఉండేవాడని చెడు వ్యసనాలకు బానిస అయ్యి ఇంట్లో తరచూ గొడవలు పడుతూ మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు పేర్కొన్నారు.

## రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది

- గన్నవరం దాడులు, పట్టాభి విషయాన్ని తీవ్రంగా ఖండించిన మండిపల్లి రాముడు..



రాయచోటి, ఫిబ్రవరి 21, మనం న్యూస్: రాష్ట్రంలో దుశ్యాసన పాలన కొనసాగుతోందని, ఇటీవల రాష్ట్రం లో జరుగుతున్న లోకేష్ పాద యాత్రతో టిడిపికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వ లేని వైసిపి అరాచకాలను సృష్టిస్తూ టిడిపి నాయకులు కార్యకర్తలు పైన దాడులు చేస్తూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారన్నారు. ఇందులో భాగంగానే గన్నవరంలో వైసిపి శక్తులు టిడిపి కార్యాలయం పై దాడులకు పాల్పడి, పట్టాభి వాహనాన్ని తగలబెట్టడాన్ని రాంప్రసాద్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్యం ఉందా? అని ధ్వజమెత్తారు. ఇంత జరుగుతున్న శాంతిభద్రతలను కాపాడి, రక్షణ కల్పించాల్సిన పోలీసు లే ప్రేక్షక పాత్ర వహిస్తుండడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తక్షణమే పోలీసులు దీనిపైన స్పందించి దాడులకు పాల్పడిన వారిపై కేసులు నమో దు చేసి తీవ్రంగా శిక్షించాలని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి అదృశ్యమైన 24 గంటల తరువాత మీడియా హాజరు పరచిన పోలీసులను చూస్తే అనుమానం కలుగుతోందని, పట్టాభి అసలు నిన్నటి నుండి వైసీపీ గుండాల కస్టడీలో ఉన్నారా ? లేక పోలుసుల కస్టడీలో ఉన్నారా అనేది పోలీసులు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇది ఇలాగే కొనసాగితే ప్రజలు ప్రభుత్వం పైన తిరగబడే పరిస్థితులు వస్తాయని, ప్రజలు కట్టే పన్నుల ద్వారా పోలీసులు జీతాలు తీసుకుంటూ ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదన్నారు. గన్నవరంలో టిడిపి కార్యాలయం, కార్యకర్తలపై జరిగిన దాడులను మేధావులు, ప్రజా సంఘాలు ఖండించాలని, ఈ ఘటనపై గవర్నర్ వెంటనే స్పందించి, చర్యలు తీసుకుని రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాలని డిమాండ్ చేశారు.

## లక్ష మోదక లక్ష్మీ గణపతి హవనము కార్యక్రమానికి విశాఖ శారదా పీఠాధిపతులు



కాణిపాకం, ఫిబ్రవరి 21, మనం న్యూస్: శ్రీ స్వామి వారి దేవస్థానం నందు తేదీ -03.03.2023 నుండి తేదీ - 05.03.2023 వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న లక్ష మోదక లక్ష్మీ గణపతి హవనము జరుగు పూజా కార్యక్రమానికి విశాఖ శారదా పీఠాధిపతులు పూజ్య శ్రీశ్రీశ్రీ స్వరూప నందేంద్ర సరస్వతి మహా స్వామి వారిని మరియు పూజ్య శ్రీశ్రీశ్రీ స్వాత్మ నరేంద్ర సరస్వతి మహా స్వాముల వారిని హర్యానా రాష్ట్రంలోని కురుక్షేత్రంలో ఆహ్వానించిన దేవస్థానం చైర్మన్ మోహన్ రెడ్డి , మరియు కార్యనిర్వహణధికారి వెంకటేషు , ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయకుడు గజ్జల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# సహజ పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు



ముద్దనూరు, ఫిబ్రవరి 21, మనం న్యూస్: ముద్దనూరు మండలం బడుగువారిపల్లె గ్రామంలో పకృతి వ్యవసాయం కింద వేరుశనగ పంటలో నిర్వహించే పొలంబడి శిక్షణ కార్యక్రమంలో మంగళవారం నాడు మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగువారిపల్లె గ్రామంలో ప్రకృతి వ్యవసాయం కింద కొంతమంది రైతులు పంటలను సాగు చేస్తున్నారని ఇందులో భాగంగానే రైతు గాలం ఓబులేసు పొలంలో వేరుశనగ పంటను సాగు చేస్తా ఉన్నారు. ఇందులో పకృతి వ్యవసాయం ద్వారా వారి పద్ధతులను అనుసరించి ఎటువంటి క్రిమిసంహారక మందులు వాడకుండా పూర్తిగా వావిలాక్ మరియు వేప నూనె కషాయాలు, అలాగే ద్రవజీవామృతము ఘనజీవామృతం, పుల్లటి మజ్జిగ, చేప బెల్లం ద్రావణం, మొదలు వాటిని ఉపయోగించి వేరుశనగ పంటను సాగు చేస్తున్నట్లు సిబ్బంది ద్వారా తెలుసుకోవడం జరిగిందని అలాగే వేరుశనగ పంటలో రసం పీల్చే పురుగుల నివారణకు గాను పసుపు మరియు బ్లూ కలర్ జిగురు అట్టలను రైతు పొలంలో అమర్చడం జరిగిందని తెలిపారు. అలాగే సహజ సిద్ధంగా ప్రకృతిలో లభించే ఆకులు, అలుములు, మరియు కాయలను ఉపయోగించి కషాయాలను తయారుచేసి వాటిపై పిచికారి చేసి వేరుశనగ పంటను సాగు చేస్తున్నారని, వేరుశనగ పంటలో అంతర పంటగా ముల్లంగి, గోరుచిక్కుడు, క్యాబేజీ, క్యాలీఫ్లవర్ మొదలగు ఇతరత్రా పంటలను సాగు చేస్తూ వాటి ద్వారా వచ్చే ఆదాయం ద్వారా ప్రధాన పంట వేరుశనగ పంటకు కావలసిన పెట్టుబడి కొరకు అంతర పంటల ద్వారా వచ్చిన ఆదాయంతో సాగు చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతి రైతు పూర్వ పద్ధతులను అనుసరించి సహజసిద్ధమైన పద్ధతుల ద్వారా వ్యవసాయం చేయవలసి ఉంటుందని విచ్చలవిడిగా రసాయనిక ఎరువులు మరియు క్రిమిసంహారక పురుగుమందుల వాడకం తగ్గించి సేంద్రీయ పద్ధతులను అనుసరించి పంటలు సాగు చేసుకున్నట్లయితే వాటి ద్వారా వచ్చిన ఉత్పత్తులకు మార్కెట్లో మంచి ధర లభిస్తుందని, అలాగే మంచి రుచికరంగా నాణ్యతగా ఉంటాయని తెలిపారు. పొలంబడి కార్యక్రమంలో 14 వారాలపాటు ప్రతివారం క్రమం తప్పకుండా క్షేత్రంలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తారని విత్తనం నాటినప్పటి నుంచి పంట కోత అనంతరం గింజలు చేతికొచ్చేంత వరకు శిక్షణ అందిస్తారని ఈ శిక్షణ ద్వారా సాగులో మెలకువలు సాగు ఖర్చులు మరియు తద్వారా అధిక దిగుబడులు పొందే మార్గాన్ని రైతులకు ప్రయోగాత్మకంగా పకృతి వ్యవసాయ సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారని వ్యవసాయ అధికారి తెలిపారు. తదనంతరం యన్.నాగేశ్వరావు నాయుడు అనే రైతు సాగుచేసిన కళింగర(పుచ్చకాయ) పంటను పరిశీలించి రైతు ద్వారా సాగు విషయాలను అడిగి, తమ అనుభవాలును అడిగి తెలుసుకున్నారు. రైతు నాగేశ్వర నాయుడు మాట్లాడుతూ పూర్తిగా పకృతి వ్యవసాయం ద్వారా సాగు పద్ధతులను సిబ్బంది ఇచ్చిన సలహాల మేరకు పాటించి పంటను పండించానని మంచి దిగుబడి వచ్చిందని రైతు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పకృతి వ్యవసాయ సిబ్బంది మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ఉద్యాన సహాయకుడు ప్రశాంత్ కుమార్ అలాగే సిబ్బంది విజయ్ కుమార్ రెడ్డి, రమణయ్య, భూపాలుడు సుధీరు, ప్రవీన్ రామసుధ, శ్రీదేవి, శైలజ, పావని అంజనమ్మ, రాధిక, లక్ష్మీదేవి, పుష్పావతి, మరియు రైతులు నాగేశ్వర నాయుడు అలాగే రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గృహ సారధులు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి

- జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి



సిద్దవటం, ఫిబ్రవరి 21, మనం న్యూస్: గృహ సారధులు రాష్ట్ర ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున రెడ్డిలు పిలుపునిచ్చారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామ పంచాయతీ శ్రీ కనకదుర్గ కళ్యాణ మండపంలో మంగళవారం సిద్ధవటం మండల సచివాలయాల కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారథులతో మా నమ్మకం నువ్వే జగన్ గృహ సారథుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి, ఎన్నికల పరిశీలకులు కృష్ణమూర్తిలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ వాలంటీర్లు సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు తమ పని తీరువలన రాష్ట్ర ప్రజల్లో చైతన్యం కలిగేల విధుల్లో చురుగ్గా పనిచేయాలని మనమందరం బాగా పనిచేసి రాష్ట్ర అభివృద్ధి కోరకు అవసరమైతే మనలో ఉండే సలహాలు సూచనలు కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్దామని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్ర ప్రజల కోసం పాదయాత్ర చేసిన నేటి సీఎం అభివృద్ధి కోరకు నవరత్నాలను ప్రవేశపెట్టడంతో రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచి అ ఘనతను దక్కించుకున్నారని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సచివాలయ, వాలంటీర్ వ్యవస్థను తొలగించాలని నిర్ణయించుకున్నారన్నారు. వాలంటీర్లు భయపడాల్సిన అవసరం లేదని మీ వెంట మేమున్నామని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి వాలంటీర్లకు భరోసాను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి వెంకటమ్మ, జడ్పిటిసి శ్రీకాంత్ రెడ్డి, ఉప మండల అధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మేరువ మల్లేశ్వరి, సింగల్ విండో అధ్యక్షుడు జగదీష్ కుమార్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ సయ్యద్ నూర్, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, రైతువిభాగం మండల కన్వీనర్ పల్లె సుబ్బరామిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీదేవి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏకుల రాజేశ్వరి రెడ్డి, ఉపాసి రమణారెడ్డి, జేసిఎస్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, ఎంపిటిసిలు, మాజీ ఎంపిటిసిలు, సర్పంచులు, మాజీసర్పంచులు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినుల సంరక్షణ బాధ్యత ప్రిన్సిపాళ్ళదే...

- విద్యార్థినులతో అనుచితంగా ప్రవర్తించిన ఉపాధ్యాయులపై కఠిన చర్యలుంటాయి
- జిల్లా ప్రత్యేక అధికారులు, ప్రిన్సిపాళ్లతో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్



రాయచోటి, ఫిబ్రవరి 21, మనం న్యూస్: విద్యార్థినుల సంరక్షణ బాధ్యత ప్రిన్సిపాళ్ళపై ఉంటుందని, విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయులపై కఠిన చర్యలుంటాయని జిల్లా ప్రత్యేక అధికారులు, ప్రిన్సిపాళ్లతో సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ గిరీష పి ఎస్ తెలిపారు. అన్నమయ్య జిల్లాలో రెసిడెన్షియల్ పాఠశాలల పనితీరుపై జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ జిల్లా ప్రత్యేక అధికారులు, ఏపీ మోడల్ స్కూల్స్, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులాలు, గిరిజన సంక్షేమ విద్యాసంస్థలు, మహాత్మా జ్యోతిభా పూలే రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాళ్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థినుల సంరక్షణ బాధ్యత ప్రిన్సిపాళ్ళపై ఉంటుందని, విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన పాఠశాలల పనితీరును పర్యవేక్షించాలని ప్రత్యేక అధికారులను ఆదేశించారు. కొంతమంది ఉపాధ్యాయుల వల్ల పాఠశాలల్లో జరుగుతున్న వేధింపులను విద్యార్థులతో మాట్లాడి తెలుసుకోవాలని ఆయన అన్నారు. హిమోగ్లోబిన్ పరీక్ష తదితర పరీక్షలు నిర్వహించాలని వైద్యాధికారులను ఆదేశించారు. బాలికలతో మాట్లాడి బాలికల పట్ల అనుచితంగా ప్రవర్తించే ఉపాధ్యాయులను గుర్తించాలని సూచించారు. కొందరు ప్రత్యేక అధికారులు పాఠశాలలను క్షేత్రస్థాయిలో సందర్శించిన సందర్భంగా పరిశీలించిన విషయాలను కలెక్టర్కు తెలియజేశారు. కొన్ని పాఠశాలల్లో మరుగుదొడ్ల దుస్థితికి గల కారణాలపై జిల్లా కలెక్టర్ సంబంధిత ప్రధానోపాధ్యాయులను ఆరా తీశారు.ఈ సమావేశంలో రాజంపేట సబ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, ఏపీ మోడల్ స్కూల్స్, తదితర రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, జిల్లా కలెక్టర్ నియమించిన ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



## స్టేట్ ఆర్‌సీహెచ్ మోనిటరింగ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో విస్తృత పిఎస్‌సిల తనిఖీ

నందలూరు, ఫిబ్రవరి 21, మనం న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనీమియా ముక్తి భారత్ ప్రోగ్రాం ని పరిశీలించుటకు డాక్టర్ విజయ్ వారి వైద్య బృందం పిఎస్‌సిలను విశృత తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలో భాగంగా అనీమియా ముక్తి భారత్ ప్రోగ్రాంలో గర్భిణీలకు మరియు కౌమారదశ పిల్లలకు ఏఎన్ఎం చేసిన రక్త పరీక్షలను మరల పరీక్ష చేయడం జరిగింది. అందులో ఏఎన్ఎంకు రక్త పరీక్షలను చేయు విధానం పైన అవగాహన కల్పిస్తూ, రక్తహీనత ఉన్న వారిని ఎలా గుర్తించాలి? మరియు వారికి ఎటువంటి చికిత్సను అందించాలి అన్నదానిపైన సిహెచ్ఓలకు ఉన్న పరిజ్ఞానాన్ని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ విజయ గారి బృందం కోడూరు,ముక్క వారి పల్లి, ఓబులవారిపల్లి, పుల్లంపేట పుల్లంపేట,వై కోట, తంబళ్లపల్లి మరియు నందలూరు పీహెచ్సీలను సందర్శించడం జరిగింది.అందులో భాగంగా అనీమియా ముక్తిభారత్ అన్ని చోట్ల కంటే నందలూరు లో బాగా ఉందని,ప్రసవాల సంఖ్య నందలూరు ముందు అడుగులో ఉందని ప్రశంసించారు. నందలూరులో 16,251 మందికి పరీక్షలు చేయగా అందులో 31 మందికి రక్తహీనత ఉన్నట్లు గుర్తించడం జరిగిందని డాక్టర్ సృజనా తెలిపారు. 693 మంది గర్భవతులకు పరీక్షలు చేయగా 24 మందికి రక్తహీనత ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, వారికి చికిత్స ఇవ్వగా అనీమియా సాధారణ స్థాయికి వచ్చిందని డాక్టర్ సృజన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శేఖర్, నందలూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సృజన, ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణ, లక్ష్మయ్య,ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం




కడప, ఫిబ్రవరి 21, మనం న్యూస్ : ప్రొద్దుటూరు స్థానిక ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నందు నిన్న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భంగా జరిగిన కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు చేపట్టిన వివిధ కార్యక్రమాలు తెలుగు భాష సంబంధించిన ఉపన్యాసాలు అభినయ గీతాలు హాస్యనాటికలు తెలుగు తల్లి గీతాల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అలాగే 2022-23 విద్యా సంవత్సరానికి గాను పాఠశాలలో జరిగిన వివిధ ఆటల పోటీలలో చిత్రలేఖన పోటీలు వ్యాసరచన పోటీలు ప్రహేళికా పోటీలు తదితర పోటీలలో పాల్గొన్న విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే ఇంటర్ హౌస్ కాంపిటీషన్లో విజేతలుగా నిలిచిన వాయు హౌస్ కి, ఆకాష్ హౌస్‌లకి ఛాంపియన్షిప్‌ను కూడా అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డాక్టర్ వి.జయచంద్రా రెడ్డి మాట్లాడుతూ తెలుగు భాష అంటే తనకి ఎంతో అభిమానం అని మన పాఠశాలలో అన్ని రకాల భాషలు ఉన్ననూ తెలుగుకే ప్రత్యేక స్థానం ఉంటుంది అని తలచినంతనే తన్మయత్వము కలిగించే తీయనైన భాష అని చదివినంతనే మదిలోన సుధలను కురిపించే దివ్యమైన భాష మన తెలుగు భాష అని తెలుపుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే పాఠశాల డైరెక్టర్ శ్రీ వి.లోహిత్ రెడ్డి మాట్లాడుతూ ఇంగ్లీష్ చదువులు చదివినా కూడా మాతృభాషను ఎప్పటికీ మనము మరిచిపోకూడదని ఆ భాష అమృతంతో సమానమైనదని, ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్‌గా కీర్తింపబడిన అజంతా భాష మన తెలుగు భాష అని కొనియాడుతూ, వివిధ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిసెస్ శ్రీనిధి లోహిత్ రెడ్డి గారు మాట్లాడుతూ పిల్లలకు అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి రాధా ఎం.కే నాయర్ మాట్లాడుతూ తాను కేరళ ప్రాంతానికి చెందినప్పటికీ తెలుగు చాలా ఇష్టము అని, తెలుగులో మాట్లాడటానికి నేను కూడా ప్రయత్నం చేస్తూ ఉన్నాను అని అంతర్జాతీయ మాతృభాష శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థులను ఆశీర్వదించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిబిఐటి సీఈవో డా.జి.శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ మనంమాతృభాషపైంకారం కోల్పోకూడదని, మాతృభాషలో మనము పరిపూర్ణత సాధిస్తే ఇతర ఏ భాషనైనా అతి సులభంగా మనం నేర్చుకోవచ్చు అని, కన్నడ ప్రాంతానికి చెందిన శ్రీకృష్ణదేవరాయల వంటి మహారాజే అన్ని భాషలలో కెల్లా తెలుగు భాష ఎంతో గొప్పది అని కీర్తించారని పేర్కొన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో మరింతమంది బహుమతి గ్రహీతలు తయారవ్వాలని పిల్లలను ఆశీర్వదించారు.

## డ్రిప్ ఇరిగేషన్ యూనిట్లు పరిశీలించిన రాష్ట్ర ఓఎస్‌డి



రామసముద్రం, ఫిబ్రవరి 21, మనం న్యూస్: డ్రిప్ ఇరిగేషన్ యూనిట్లు పరిశీలించిన ఓఎస్‌డి ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటి సాగు పథక యూనిట్లను రాష్ట్ర స్థాయి అధికారి ఓఎస్‌డి వేంకటేశ్వరులు మరియు జిల్లా సూక్ష్మ సేద్య ఆదికారి వేంకటేశ్వర రెడ్డి అన్నమయ్య జిల్లా రామసమసముద్రం మండలంలోని కనగాని, కెసిపల్లి, అరికెల గ్రామాలలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ రాయతి ద్వారా మంజూరు చేసి రైతుల పొలాలలో అమర్చిన డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా డ్రిప్ ఇరిగేషన్ ద్వారా కలిగే ఉపయోగాలను మరియు ఎరువుల యాజమాన్యం చేయు విధానముపై రైతులకు తెలియజేశారు. ఎవరైనా కొత్తగా డ్రిప్పు పరికరాలు ఏర్పాటు చేయదలుచుకుంటే ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులకు 90% రాయితీలో మరియు ఐదు నుంచి పది ఎకరాలు మధ్యలో ఉన్న రైతులకు 70% రాయితీతో డ్రిప్పు పరికరాలను దరఖాస్తు చేసిన 15 రోజుల లోపల మంజూరు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో మదనపల్లి ఉద్యాన అధికారి శ్రీ ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి మరియు ఎంఐడిసి హరి నారాయణ, ఎంఐ ఈ కృష్ణ నాయక్, ఎంఐఏఓ ఉమాదేవి హజరుఅయ్యారు.

## విజయవంతంగా ప్రజ్ఞావికాసం పరీక్ష

రెడ్డిగూడెం, ఫిబ్రవరి 21,( మనం న్యూస్): ఎస్ ఎఫ్ ఐ మరియు యుటిఎఫ్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రజ్ఞ వికాసం పరీక్ష విజయవంతంగా నిర్వహించినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వరరావు తెలిపారు. అంతకముందు ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ వీర్రాజు, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ విజయ్ కుమార్, ఎస్ ఎఫ్ ఐ మండల నాయకులు కె బాలుతో కలిసి ప్రశ్నాపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం రెడ్డిగూడెం గీతాంజలి హై స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రంగాపురం కస్తూరిబా గాంధీ పాఠశాల, బి ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల విద్యాలయంలో ఈ పరీక్షలను నిర్వహించినట్లు వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ సంయుక్తంగా నిర్వహించిన ఈ ప్రజ్ఞ వికాస పరీక్ష పదో తరగతి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఈ పరీక్షలను రాసేందుకు విద్యార్థులు ఉత్సాహంగా ముందుకు రావడం శుభ పరిణామం అన్నారు.

## మైలవరం ఓల్డ స్టూడెంట్ ట్రస్ట్

మైలవరం, ఫిబ్రవరి 21 (మనం న్యూస్): మైలవరం ఓల్ స్టూడెంట్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 26న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ వైద్య శిబిరంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నూజివీడు రోడ్డులోని సి ఎం ఆర్ ఫంక్షన్ హాలులో ప్రముఖ వైద్యులు వైద్య సేవలను అందించనున్నారు. ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, అస్తమాలజీ, క్యాన్సర్, న్యూరాలజీ, పల్మనాలజీ, పీడియాట్రిక్స్, డెర్మటాలజి, యురాలజీ, ఆర్థోపెడిక్స్, డెంటల్ వ్యాధులకు సంబంధించిన ప్రముఖ వైద్యనిపుణులు సేవలను అందించనున్నారు. మండల ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మైలవరం ఓల్ స్టూడెంట్స్ ట్రస్ట్ వారు తెలియచేశారు.

## కొడుకు జ్ఞాపకార్థం మొక్కలను బహూకరించిన తండ్రి

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) : కొడుకు ప్రథమ వర్ధంతిని ఓ తండ్రి వినూత్నంగా నిర్వహించాడు. కార్యక్రమానికి హాజరైన తన బంధు మిత్రులకి మొక్కలను పంచి ఆహ్లాద పరిచాడు. వివరాల్లోకి వెళితే ఏ.కాలనీ సమీప గ్రామంలో నివాసముంటున్న కొప్పుల రాజేష్,కమల దంపతులకు ఇద్దరు కుమారులు. గత ఏడాది తమ పెద్ద కుమారుడు కొప్పుల రితీష్ (18) అనారోగ్య కారణాలతో మరణించాడు. ఈ సందర్భంగా తన కుమారుడి మొదటి జ్ఞాపకార్థ కార్యక్రమాన్ని పురస్కరించుకుని బంధువులను స్నేహితులను ఆహ్వానించారు. హాజరైన వారందరికీ కుమారుని పేరిట జ్ఞాపికతో పాటు ఓ మామిడి మొక్కను బహూకరించారు. సివిల్ ఇంజనీరుగా పనిచేస్తున్న తనకు వృక్షాల విలువ తెలుసని, అందుకే తన కుమారుడికి ఇష్టమైన మామిడి పండుని ఇలా మొక్కల రూపంలో అందిచండం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## కనకదుర్గమ్మను దర్శించుకున్న గవర్నర్ దంపతులు



విజయవాడ టౌన్, ఫిబ్రవరి 21 (మనం న్యూస్): విజయవాడ ఇంద్రకీలాద్రిపై వేంచేసి ఉన్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానాన్ని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ మాననీయ బిశ్వభూషణ్ హరిచందన్, సుప్రవ హరిచందన్ దంపతులు మంగళవారం సందర్శించారు. ఉదయం గుడికి చేరుకున్న గవర్నర్, కుటుంబ సభ్యులకు ఆలయ పాలకమండలి ఛైర్మన్ కర్నాటి రాంబాబు, బోర్డు సభ్యులు, దేవాలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం అందించగా, పాలకమండలి ఛైర్మన్, అధికారులు అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రంలు అందించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు బుద్దా రాంబాబు, కేసరి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## బీటలు వారుతున్న రోడ్డు

కాట్రేనికోన, ఫిబ్రవరి 21 మనం న్యూస్ : మండల పరిధిలోని పల్లంకుర్రు నుండి బలుసు తిప్ప పోవు అర్ అండ్ బి రోడ్డు లో పలుచోట్ల రోడ్డు బీటలు వారుతోంది. పల్లంకుర్రు పెదపేట నుండి బొంతు వారి పేట వరకు సుమారు రెండు కిలోమీటర్ల మీద వేసిన రోడ్డు పలుచోట్ల పగుళ్ల ఏర్పడి దిగబడుతోంది. గత సంవత్సరంలో ఈ రోడ్డును ఆధునీకరించారు పంట కాలువను అనుకొని ఉండడం, రోడ్డు వెంబడి అధిక బరువుతో కూడిన వాహనాలు ఎక్కువగా వెళ్లడం, రోడ్డు నిర్మాణ సమయంలో అధికారుల పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడం, ఇష్టానుసారంగా నిర్మాణ పనులు చేపట్టడంతో నిర్మించిన కొంతకాలానికే రోడ్డు బీటలు వారుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు మరికొద్ది కాలంలోనే ఈ రోడ్డు చాలా ప్రదేశాలలో గుంతలు పడిపోవడం, పంట కాలవైపు దిగుబడి పోవడం వంటివి జరిగే పరిస్థితులు ఎక్కువగా కనిపిస్తున్నాయి కావున సంబంధిత అధికారులు స్పందించి ప్రజల ఇబ్బందులకు గురికాకముందే అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని సంబంధిత గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ రోడ్డు గుండా సుమారు 20 గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తారని అంచనా. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన రోడ్డు పట్ల అధికారులు ద్రుష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది

## యల్‌బీఆర్‌సిఈ మెకానికల్ విద్యార్థుల ప్రతిభ

మైలవరం - ఫిబ్రవరి - 21 ( మనం న్యూస్) : స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులు ఇష్రే, విజయవాడ చాప్టర్ వారు నిర్వహించిన 'ట్రాన్స్ఫర్మేషన్ ఆఫ్ వేస్ట్ తో బెస్ట్ ' అనే అంశంపై నిర్వహించిన పోటీలలో ఇష్రే స్టూడెంట్ చాప్టర్ ఆప్ యల్.బి.ఆర్.సి.ఈ మెకానికల్ విద్యార్థులు పి .వెంకట వంశీ , ధీరజ్ కార్తీక్ లు ద్వితీయ స్థానంలో రూ :5000/-నగదు బహుమతి మరియు తేజ, హారిక మరియు తేజస్వి లు కన్సోలేషన్ ప్రైజ్ రూ :2500/- నగదు బహుమతి గెలుచుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ .కె.అప్పారావు, మెకానికల్ విభాగాధిపతి ఎస్.పిచ్చిరెడ్డి మరియు ఇష్రే కో ఆర్డినేటర్ పి.విజయ్ కుమార్ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ .కె.అప్పారావు మాట్లాడుతూ ఇలాంటి పోటీలలో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభకు సాన పెట్టాలని హితవు పలికారు.

# గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించడంలో పూర్తిగా విఫలం



డుంబ్రిగుడ/అనంతగిరి, ఫిబ్రవరి21, మనం న్యూస్: గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించడంలో పూర్తిగా విఫలమైందని,అనంతగిరి నుండి మద్దిగరువు వరకు తక్షణమే తారు రోడ్డు సౌకర్యం కల్పించాలనికాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు శాంత కుమారి డిమాండ్ చేశారు.అనంతగిరి మండలం అనంతగిరి మేజర్ పంచాయతీ పరిధిలో పాతకోట మీదుగా సుమారు 10 గ్రామాలకు వెళ్లే మద్దిగరువు ప్రధాన రహదారి హాథ్ సే హాథ్ జోడో యాత్ర, చేయి చేయి కలుపుదాం రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరుద్దాం 8వ రోజు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గిరిజన విభాగ రాష్ట్ర చైర్మన్ పాచిపెంట శాంతకుమారి మంగళవారం పరిశీలించారు. ఈ ప్రధాన రహదారి గుండా ఆయా గ్రామాల గిరిజనులు నిత్యవసర సరుకులు కొనుక్కోవాడానికి మండల కేంద్రానికి చేరుకోవలంటే ఈ రహదారి ఆధారమని, ఈ రహదారి అద్వాన పరిస్థితిలో ఉందన్నారు. గర్భిణీ స్త్రీలు ఆసుపత్రికి వెళ్లేందుకు కనీసం 108 వాహనం వెళ్లలేని దుస్థితి నెలకొందని అన్నారు. ఫలితంగా అత్యవసర పరిస్థితుల్లో డోలిమోతతోనే గిరిజనులు ఆసుపత్రులకు చేరుకుంటున్నరని అవేదన్ వ్యక్తం చేశారు. సుమారు పది గ్రామాలు గిరిజన ప్రజలు రాకపోకలకు నాన అవస్థలు పడుతున్నారని, వర్షం పడితే మాలింగివలస గడ్డ పొంగి ప్రవహిస్తే బాహ్య ప్రపంచానికి రావడానికి బయట వ్యక్తులతో సంబంధం తెగిపోతుందని స్థానిక సంస్థ ఎన్నికల్లో వైసిపి నాయకులు గిరిజనులకు మభ్యపెట్టి రోడ్లు వేస్తామని, బ్రిడ్జి కడతామని అన్ని సౌకర్యాలు కల్పిస్తామని అభివృద్ధి చేస్తామని గొప్పలు చెప్పిన వైసిపి ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీ అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, స్థానిక ఎంపీ, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్, ఐటిడి ప్రాజెక్ట్ అధికారి, పాడేరు సబ్ కలెక్టర్, స్థానిక ప్రజా ప్రతినిధులు గిరిజనుల మీద చిత్తశుద్ధి ఉంటే స్పందించి తక్షణమే అనంతగిరి నుంచి మద్దిగరువు వరకు తారు రోడ్డు సౌకర్యం కల్పించాలనిడిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ద్వారా గిరిజనుల కోసం రోడ్డు సౌకర్యం కోసం భారీ ఎత్తున ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు.

ఈ కార్యక్రమలో పిసిసి డెలిగేట్ మెంబర్ పాచిపెంట చిన్నస్వామి, అనంతగిరి కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు దిసరి లక్ష్మణరావు, అనంతగిరి మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నందొాల వరలక్ష్మి, అరకువేలి బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోతురాజు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ప్రధాని కృపాకర్ రావు, అరకువేలి మండల అధ్యక్షుడు బోయి మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయి రఘు, కమిడీ లక్ష్మి, కార్యకర్తలు దిసరి సన్యాసిరావు, బోయి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది



జగ్గయ్యపేట, ఫిబ్రవరి 21, మనం న్యూస్ : రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని ఇదే కొనసాగితే ప్రజలు తిరగబడి తగిన గుణపాఠం చెప్పే రోజులు త్వరలోనే వస్తాయని మాజీ మంత్రి విజయవాడ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరామ్ రాజగోపాల్ లు అన్నారు. మంగళవారం మాజీమంత్రి నెట్టెం రఘురాం నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో నేతలు మాట్లాడుతూ గన్నవరం ఘటనను తీవ్రంగా ఖండించారు. గన్నవరంలో స్థానిక శాసనసభ్యులు ఆధ్వర్యంలో వైకాపా నాయకులు చేసిన దాడులు దారుణమని ముఖ్యమంత్రి జగన్ మూర్ఖత్వం వల్ల ప్రజలు విసుకు చెందారని రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. రాష్ట్రంలో ఈ నాలుగు సంవత్సరాల కాలంలో విధ్వంసం తప్ప అభివృద్ధి లేదన్నారు ప్రతిపక్షాలను ఎలా అణచివేయాలి ప్రశ్నించే వారిని ఎలా వేధించాలి అనే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారు తప్ప ప్రజా సంక్షేమం గురించి పట్టించుకోవడం లేదన్నారు. మోసగించి ఓట్లతో అధికారంలోకి వచ్చారని అరాచక శక్తులను భరాయించే శక్తి ప్రజలకు లేదన్నారు. ఇటీవల అనపర్తి లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను ఏడు కిలోమీటర్లు నడిపించారని పోలీసుల రోడ్డు మీద కూర్చొని నిరసన వ్యక్తం చేయటం ఏంటంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో బ్రిటిష్ తరహా పరిపాలన కొనసాగుతుందని బ్రిటిష్ వారిని తరిమి కొట్టినట్టు ఈ ప్రభుత్వాన్ని తరిమి కొట్టే రోజులు రానున్నాయని నేతలు అన్నారు. గన్నవరం శాసనసభ్యులు వంశీ ఆలోచించుకోవాలని తనకు రాజకీయ బిక్ష పెట్టిన చంద్రబాబుని విమర్శించడం తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై దాడులు చేయటం ప్రజలు సహించరని అన్నారు. ప్రభుత్వ అరాచకాలు పరాకాష్టకు చేరాయని ప్రజలు ప్రశ్నిస్తే దాడులు చేయటం అక్రమ కేసులు పెట్టడం తగదన్నారు సోమవారం ఉదయం నుంచి గన్నవరంలో పరిస్థితిలో ఉద్రిక్తంగా ఉన్నాయని వార్తలు వస్తున్న పోలీసులు ఏం చర్యలు తీసుకున్నారని నేతలు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ కౌన్సిల్ సభ్యులు కన్నెబోయిన రామలక్ష్మి నకరికంటి వెంకట్ తదితరులు మాది యార్డ్ ఛైర్మన్ గింజపల్లి రమేష్ తదితర నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు. మాజీ మంత్రి నెట్టెం మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్ హౌస్ అరెస్ట్ తెలుగుదేశం పార్టీ చలో గన్నవరం కు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యల భాగంగా దేశం నేతలను హౌస్ అరెస్టు చేశారు మాజీ మంత్రి విజయవాడ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ ను ఆయన నివాసంలో నుంచి బయటికి రాకుండా పోలీసులు అడ్డుకున్నారు. మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరామ్ రాజగోపాల్ ను ఆయన నివాసంలోనే ఉంచి పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.

# రాష్ట్రంలో రౌడీ పాలన కొనసాగుతుంది



జగ్గంపేట, ఫిబ్రవరి 21 (మనం న్యూస్(): అరాచకత్వం రాక్షసత్వం చేస్తూ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం మరోసారి గన్నవ రం ఘటనతో రుజువైందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ రెడ్డి రౌడీ పాలన కొనసాగిస్తున్నాడని వైసీపీ పాలకులు రాష్ట్రాన్ని రావణకాష్టంగా మారుస్తున్నారని లా అండ్ ఆర్డర్ ను వైసీపీ ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకుందన్నారు. నిన్న గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై స్థానిక వైసీపీ రౌడీ మూకలు దాడి చేసి, టీడీపీ కార్యకర్తలను గాయపరచరచటం దుర్మార్గమైన చర్య అని, వైసీపీ నేతలు దాడి చేస్తే టీడీపీ నేతల పై కేసులు పెట్టటం ఏంటని ప్రశ్నించారు. బీసీ నేత దొంతు చిన్నపై దాడి చేసి ఇంట్లో సామాన్లు పాడుచేసి మహిళలపై బెదిరింపు లకు దిగడం వైసిపి రాక్షసత్వానికి నిదర్శనంగా కనపడిందని మొన్న అనపర్తిలో పోలీసులను అడ్డు పెట్టుకొని చంద్రబాబు పర్యటనను అడ్డుకోవటం, యువగళం పాదయాత్రలో అడ్డంకులు సృష్టించటం, రాష్ట్రంలో వైసీపీ విధ్వంసకర పాలన చేస్తుందన్నారు. వైసీపీకి ఓటమి భయం పట్టుకునే ఇలాంటి దాడులకు పాల్పడుతుందన్నారు. పేద మధ్యతరగతి ప్రజల మంచి అధిక మొత్తంలో డబ్బులు వసూచేసి సంకల్ప సిద్ధి చిట్ ఫండ్స్ పేరుతో 1100 కోట్ల రూపాయలు వల్లభనేని వంశీ ఆయన అనుచ రులు చేసిన మోసాలను బయటపెట్టినందుకే ఈ రకమైన దాడులు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి చేసిన ఆక్రమార్కులను ఇప్పటికీ పట్టుకోకపోవడం పోలీసుల వైఫల్యం అని రాష్ట్ర ప్రభుత్వ అవినీతి అక్రమాలను బయటకు తీస్తున్న బీసీ నేతలు అచ్చంనాయుడు, కొల్లు రవీంద్ర, చింతకాయల అయ్యన్నపాత్రుడు, యనమల రామకృష్ణుడు వంటి నేతలపై పోలీస్ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగస్తులు తమకు రావలసిన వేతనాలు సకాలంలో అందించాలని కోరుతుంటే వారిపై కూడా కేసులు పెట్టి వేధిస్తున్న ఈ ప్రభుత్వ రాక్షస పరిపాలన కు నిదర్శనమని ఆయన తీవ్రంగా దాడులను ఖండించారు.

# బొమ్మి ఇజ్రాయెల్‌కు ఎమ్మెల్సీ ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేసిన దళిత సంఘాలు



మామిడికుదురు, ఫిబ్రవరి 21 (మనం న్యూస్): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి ఎమ్మెల్సీ పదవిని బొమ్మి ఇజ్రాయెల్ కు ఇవ్వడం పట్ల రాజోలు నియోజకవర్గ దళిత సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. మామిడికుదురు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సామాజిక భవనంలో దళిత సంఘాల నాయకుల సమావేశం మండల మాలమహానాడు కన్వీనర్ బొంతు మణిరాజ్ అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ బొమ్మి ఇజ్రాయెల్ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా పేరుకు వ్యతిరేకంగా అమలాపురంలో అల్లర్లకు ప్రధాన కారకుడైన కుడిపూడి సూర్యనారాయణ ను స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడం పట్ల దళిత నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కుడిపూడి సూర్యనారాయణ ను ఎమ్మెల్సీ కాకుండా అడ్డుకుంటామని దళిత సంఘ నాయకులు అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కుడిపూడి సూర్యనారాయణను ఓడించాలని అంబేద్కర్ జిల్లా పోరాట సమితి అధ్యక్షుడు నల్లి శ్రీనివాస్ ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాలకు పిలుపునిస్తున్నట్లు తెలిపారు. అలాగే మిగిలన రాజకీయ పార్టీల కూడా దండోరా నాయకులకు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చే దిశగా ఆలోచించాలని అన్నారు. కుడిపూడి సూర్యనారాయణ ను ఎట్టిపరిస్థితుల్లోనూ పెద్దల సభకు పంపించడం సరికాదని ఈ సమావేశం తీర్మానించింది. ఈ కార్యక్రమంలో దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకుడు బత్తుల మురళీకృష్ణ, రాజోలు నియోజకవర్గ దండోరా జేఏసీ నాయకులు చుట్టుగుళ్ళ సత్యనారాయణ, నియోజకవర్గ దండోరా నాయకులు తెన్నేటి నాగేశ్వరరావు, అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎంఎస్పీ పార్టీ జిల్లా అధికార ప్రతినిది నూటి కుర్తి సత్యనారాయణ,ఆకుమర్తి సురేంద్ర, మండల అంబేద్కర్ యువజన సంఘ ప్రధాన కార్యదర్శి మట్టా సత్తిబాబు, ఉపాధ్యక్షులు కుసుమ పెరుమళ్ల కుమార్, విప్పర్తి రెడ్డి,లూటుకూర్తి శ్రీను, చిలకపాటి శ్రీనిబాబు, శెట్టిం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ బుక్ డే సందర్భంగా మానవ చైతన్య స్ఫూర్తి -మహా ప్రస్థానం



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 21 (మనం న్యూస్): కొండపల్లి మున్సిపాలిటీలో రెడ్ బుక్ డే సందర్భంగా కొండపల్లి క్రాంతి కాన్వెంట్ లో శ్రీ శ్రీ మహాప్రస్థానం పుస్తకం పరిచయ కార్యక్రమం నిర్వహించిన జెవివి సిఐటియు డివైఎఫ్ఐ ఐద్వా ప్రజా సంఘాలు. శ్రీ శ్రీ మహాప్రస్థానం పుస్తకం పరిచయ చేసిన అనిల్ డ్యానీ. శ్రీ శ్రీ మహాప్రస్థానం మంచి పుస్తకం, సమాజాని మార్పు కు నాంది పలికిన పుస్తకం- జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల గాంధీ. ప్రపంచ కమ్యూనిస్ట్ ప్రణాళిక ఫిబ్రవరి 21 రోజున రెడ్ బుక్ డే సందర్భంగా మహాప్రస్థానం పుస్తకం సమాజం మేలుకోలుపు - చైతన్య స్ఫూర్తి - పరస్పరం సంఘర్షించిన శక్తుల్లో చరిత్ర పుట్టెను - సిపిఎం పట్టణ కార్యదర్శి యం మహేష్. మహాప్రస్థానం పుస్తకం విద్యార్థులు యువకులు అధ్యయనం చేయాలి. అభ్యుదయ భావాలు పునికి పూచ్చుకోవాలిమానవ మనుగడకు దిక్సూచి లా నిలిచే రచన మహాప్రస్థానం శ్రీశ్రీ మానవ జీవితంలో పురోగతి అధోగతి సరి సమానంగా నడిపిస్తూ పరీక్షలు జీవిత చైతన్యాన్ని మున్ముందుకి నడిపిన మరో మహా ప్రయాణమే మహాప్రస్థానం. మహాప్రస్థానంలో మేలుకొలుపు అంశాల్లో కూటికోసం కూలి కోసం పట్టణంలో బ్రతుకుదామని తల్లి మాటలు చెవిని పెట్టక బయలుదేరిన బాటసారికి మూడు రోజులు ఒక్క తీరిక నడుస్తున్న దిక్కు తెలియక నడి సముద్రపు నావ తీరిగా సంచరిస్తూ సంచరిస్తూ దిగులు పడుతూ దీనుడు తిరుగుతుంటే జ్వరం కాస్తే భయం వేస్తే ప్రాలాపిస్తే మబ్బు పట్టి గాలి కొట్టి వాన వస్తే వరద వస్తే చెమ్మ చీకటి కమ్ముకొస్తే దారి తప్పిన బాటసారికి ఎంత కష్టం. పోనీ పోనీ పోతే పోనీ రానీ రానీ కష్టాలు నష్టాలు రాని అనేక స్ఫూర్తి సూక్తులు మహాప్రస్థానం పుస్తకం లో శ్రీ శ్రీ చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సభ్యులు బాడిశ వెంకటేశ్వరావు, కే నారాయణ ఎస్ కె భాషా, కే బేబీ సరోజినీ , ఎస్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈ-క్రాప్ నమోదు పూర్తి చేయాలి

భీమవరం,. ఫిబ్రవరి 21, మనం బ్యూరో : ఈ క్రాప్ నమోదు త్వరితగతిన పూర్తి చేయ్యాలని జిల్లా కలెక్టరు శ్రీమతి పి .ప్రశాంతి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.మంగళవారం కాళ్ల మండలం దొడ్డనపూడి ,ఆకివీడు మండలం గుమ్ములూరు, ఉండి మండలం కలసిపూడి గ్రామాలలో ఈ క్రాప్ , ఈ కేవైసీ సూపర్ చెక్ రికార్డులను జిల్లా కలెక్టరు పరిశీలించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఈ క్రాప్ నమోదు , ఈ కేవైసీ ఈ నెల 25 వ తేదీ లోగా పక్కగా పూర్తి చేయాలని, పంట నమోదులో తప్పులు ఉన్న పక్షంలో సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులు పై చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. రైతుల ఉత్పాదక సామర్థ్యం, ఆర్థికాభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో అమలు చేస్తున్న పథకాలుపై దృష్టి సారించాలని అన్నారు. ఈ క్రాప్ , ఈ కే వై సి ల పై గ్రామాల్లో పొలం బడి నిర్వహించి రైతులకు అవగాహన, మెళుకువలు అందించాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు రైతులతో మాట్లాడుతూ ఎప్పుడు ఈ క్రాప్ నమోదు చేసుకున్నారు, ఈ కేవైసీ ఎప్పుడు నమోదు చేశారు మీకు ఏన్ని ఎకరాల పొలం ఉంది , ఈ సంవత్సరం ఎప్పుడు నాట్లు వేశారు తదితర వివరాలను రైతులను జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు .అనంతరం అర్ బి కే సిబ్బందితో సమావేశం నిర్వహించి వారాబంది ఏ విధంగా అమలు చేస్తున్నారు. ఏ ఏ గ్రామాలకు ఏ రోజున ఎన్ని గంటలు నీరు విడుదల చేస్తున్నారు తదితర వివరాలపై జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి సమీక్షించారు.జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు, సహాయ సంచాలకులు కె ఏ యస్ యస్ శ్రీనివాస రావు, సంబంధిత తహ శీల్దారులు, యం పి డి వో లు, ఆర్ బి కె సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా క్రీడా సామాగ్రి పంపిణీ చేసిన పోలీసులు

గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 21(మనం న్యూస్) :అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపిఎస్ మరియు సి ఆర్ పి ఎఫ్ 234 కమాండెంట్ సంజయ్ కుమార్ దివేది ఆదేశాలు మేరకు విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేసిన గూడెంకొత్తవీధి పోలీసులు. ఈ సందర్భంగా విద్యల్లో క్రీడల్లో గిరిజన బాలబాలికలను ప్రోత్సహించడంలో సిఆర్పిఎఫ్ ఎప్పుడు ముందుంటుందని 234 బెటాలియన్ ఎఫ్ కంపెనీ సహాయ కమాండెంట్ బీరేంద్ర కుమార్ మరియు సిఐ అశోక్ కుమార్ లు అన్నారు. స్థానిక జిటి డబ్ల్యూఎస్ స్కూల్ గూడెం కాలనీ, ఎంపీపీ స్కూల్ పి కొత్తూరు ,ఎంపీపీ స్కూల్ కొత్తపల్లిలలో పాఠశాల విద్యార్థులకు మంగళవారం విద్యా క్రీడ సామాగ్రి పంపిణీ చేశారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు



**జిల్లా కలెక్టర్**

నెల్లూరు, ఫిబ్రవరి 21 (మనం న్యూస్): జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు అన్ని మౌలిక సదుపాయాలతో మెరుగైన వైద్య సేవలు అందించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు, వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నెల్లూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి (జిజిహెచ్) అభివృద్ధి సొసైటీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబు మాట్లాడుతూ, రోగులకు అన్ని మౌలిక సదుపాయాలు, అన్ని రకాల చికిత్సలు అందుబాటులో ఉండే విధంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయాలని అన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. జిజిహెచ్ లో కానుపుల సంఖ్య, స్కానింగ్, సర్జరీలను ఇంప్రూవ్ చేయడంతో పాటు రోగులకు మెరుగైన సేవలు అందించాలని వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి పరిధిలో అందించే వైద్య సేవలన్నింటినీ ఆరోగ్య శ్రీ పరిధిలోకి తీసుకురావాలన్నారు. హాస్పిటల్ కి వచ్చే రోగులకు మంచి వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్, డాక్టర్లను ఆదేశించారు. ఆసుపత్రిలో ఎక్యూప్మెంట్ కు చేపట్టాల్సిన మరమ్మత్తులకు సంబంధించి మంజూరు చేసిన పనులు త్వరితగతిన పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ ను ఆదేశించారు. ప్రజలకు వైద్య సేవలందించడంలో అవసరమైన సహాయ సహకారులు అందించడం జరుగుతుందన్నారు. ఖాళీగా వున్న డాక్టర్, సిబ్బంది పోస్టులను త్వరగా భర్తీకి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ ను ఆదేశించారు.ఈ సమావేశంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శిద్దా నాయక్, ఎపిఎంఎస్ఐడిసి ఈఈ విజయభాస్కర్, ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ కో ఆర్డినేటర్ సునంద, ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ కమిటీ సభ్యులు అభిషేక్ రెడ్డి, వెంకటేశ్వర్లు, జిజిహెచ్ కు సంబంధించిన వివిధ విభాగాల హెచ్.ఓ.డి లు, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ పేషెంట్‌కి మానవత ఆర్థిక సహాయం



తాళ్లపూడి, ఫిబ్రవరి 21 (మనం న్యూస్): తాళ్ళపూడి మండలం, వేగేశ్వరపురం గ్రామస్థుడు కాతెల్లి నారాయణరావ్ కిడ్నీ పేషెంట్. కాగా అతని వైద్య ఖర్చుల నిమిత్తం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తరపున 5 వేల రూపాయలు, రీజనల్ చైర్మన్ వాసిబోయిన చంద్రయ్య వెయ్యి రూపాయలు కలిపి 6 వేల రూపాయల ఆర్థికసాయం అందజేసినట్లు సంస్థ అధ్యక్షులు జోడాల వెంకటేశ్వరరావు తెలిపారు. కష్టాలలోనూ, బాధలలోనూ ఉన్నవారి ఒక్క కన్నీటి బొట్టునైనా తుడవాలన్నదే సంస్థ ధ్యేయమని ఆయన అన్నారు. సంస్థ రీజనల్ చైర్మన్ వాసిబోయిన చంద్రయ్య మాట్లాడుతూ సంస్థ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ మండల కార్యదర్శి సాయన సుబ్బారావు, ట్రెజరర్ చెరుకు ఆంజనేయులు, ఈసీ మెంబర్స్ ఇంజరపు వెంకటకృష్ణ సత్యనారాయణ, సనపల రాజశేఖర్, సంస్థ సభ్యులు కాతెల్లి సత్యవతి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐ క్రియేషన్స్ ఐకానిక్ మోడల్, వాక్ ఫర్ చారిటీ ట్రెడిషనల్ ఫ్యాషన్ షో



గాంధీనగర్, ఫిబ్రవరి 21 (మనం న్యూస్) : విజయవాడలోని పున్నమి ఘాట్లో ఐ క్రియేషన్స్ ఐకానిక్ మోడల్, వాక్ ఫర్ చారిటీ ట్రెడిషనల్ ఫ్యాషన్ షో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ అఫ్ విజయవాడ మిడ్ టౌన్ తరుపున కాన్సర్ పేషెంట్కు మెడికల్ అలవెన్సు మరియు స్టూడెంట్స్కి స్కాలర్షిప్స్ 1,60,000 ఈ కార్య క్రమం ద్వారా అందించారు. ముఖ్య అతిథిగా సి ఛానల్ ఎండి రమేష్, యాక్ట్రెస్ అంకిత బ్రహ్మ, డాక్టర్ శరత్బాబు, నెఫ్రాలజిస్ట్, విజయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మరియు పోజ్ యూని సెక్స్ సెలూన్ ఎండి రాకేష్ పాల్గొన్నారు. అలాగే మిస్సెస్ ఇండియా రన్నర్ అప్ స్నేహా చౌదరి, ఫ్యాషన్ డిజైనర్ మైని, ఇన్నర్ వీల్ ప్రెసిడెంట్ కరంబీర్ కౌర్, క్యాస్టింగ్ డైరెక్టర్ నవీన్బాబు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఎపి టూరిజం కూడా సహకారం అందజేశారని నిర్వాహకులు తెలిపారు. అనంతరం విజేతలకు ఐ క్రియేషన్స్ ఫౌండర్ ఇమ్మానియేల్ పోకల్కర్ అవార్డులు ప్రధానం చేసారు.

## సీతంరాజు సుధాకర్ గెలుపునకు కృషి చేయాలి

**నర్సీపట్నం శాసనసభ్యులు ఉమా శంకర్ గణేష్**



నాతవరం, ఫిబ్రవరి 21 (మనం న్యూస్): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ సీతంరాజు సుధాకర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించి సీఎం జగన్‌కు గిఫ్ట్‌గా ఇవ్వాలని నర్సీపట్నం శాసనసభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. మండలంలో సోమవారం గునిపూడి, గోలుగొండపేట,సరుగుడు, గుమ్మిడిగొండ గ్రామాల్లో గృహ సారదులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పట్టభద్రులు, వైసీపీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్ ని గెలిపిస్తాయని అన్నారు. పరిపాలన రాజధాని ప్రయోజనాలు విద్యావంతులకు తెలియజేయాలని, వైయస్సార్ సీపీతో పాటు ప్రతి పక్ష పార్టీల పట్టభద్రుల ను ఓటు అడగాలని అన్నారు. సీఎం పరిపాలనలో జరిగిన విశాఖ ప్రగతి ప్రజలకు వివరించాలని అన్నారు. మండలంలో ఎక్కువ ఓట్లు పోలయ్యే రీతిన కష్టపడి, సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతిఒక్కరూ చిత్తశుద్ధితో కృషి చేయాలని చెప్పారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు పైల పోతురాజు ,ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, పైల సునీల్, వ్యవసాయ మండల చైర్మన్ శెట్టి నూకరాజు సచివాలయాల కన్వీనర్ అడిగర్ల నాయుడు బాబు,మండల యూత్ అధ్యక్షుడు బండారు నాయుడు, సర్పంచులు వేముల సూర్యనారాయణ,మిరపల వెంకటరమణ,కాళ్ల సత్యనారాయణ,నాతవరం ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ఎస్‌కేఆర్ డీఈడీ మహిళా కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 21, మనం న్యూస్: స్థానిక శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి డి.యి.డి మహిళా కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగు తల్లి చిత్రపటానికి పూలు సమర్పించి మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కళాశాల తెలుగు అధ్యాపకురాలు ఎమ్. విశాలాక్షి మాట్లాడుతూ మాతృభాషకు తొలిబడి తల్లిఒడేనన్నారు. మాతృభాషలేనిదే మానవజాతి మనుగడేలేదన్నారు. మాతృభాషలో విజ్ఞానం పెంచుకోవడం ద్వారా ఏ భాషలోనైనా ప్రావీణ్యత సంపాదించడం చాలా సులభతరం అవుతుందని తెలిపారు. కళాశాల సూపరింటెండెంట్ టి. ఝాన్సీలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మాతృభాషను ప్రేమించాలని, భాషకు భావవ్యక్తీకరణ ప్రధానమని అన్నారు. మాతృభాష తెలుగు గొప్పతనాన్ని కాపాడే విధంగా నడుచుకుంటామని అందరూ ప్రతిజ్ఞ చేశారు. కళాశాల విద్యార్థిని కుమారి సోనీ తెలుగు తల్లి వస్త్రాలంకరణలో అలరించగా తెలుగు భాష గొప్పతనాన్ని డి.ఈ.డి విద్యార్థులు నృత్య రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కంప్యూటర్ ఆపరేటర్ వేణు లత మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ అధికారంలోకి వస్తే ఆక్వా రైతులను ఆదుకుంటాం

**-అంద్రాజు శ్రీను**



కలిదిండి, ఫిబ్రవరి 21, మనం న్యూస్; తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఆక్వా రైతులు ఆదుకుంటాం అని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. కలిదిండి మండలం తాడినాడ గ్రామంలో మంగళవారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని తెలుగుదేశం శ్రేణులు నిర్వహించారు. ఈ సందర్భంగ శ్రీనివాసరావు మరియు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నంబూరి వెంకటరామరాజు తదితరులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కరెంటు చార్జీలు ట్రాన్స్ఫారం రేట్లు పెంచి ఆక్వా రైతుల నడ్డి విరిచిందని, చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఆక్వా రైతులను అన్ని విధాల ఆదుకుంటామని కరెంటు చార్జీలు ట్రాన్స్ఫారం చార్జీలు తగ్గిస్తామని తెలిపారు. ఇప్పటికే అనేక రకాలుగా బాదుడే బాదుడు పనిగా పెట్టుకుని చెత్త పొన్ను మొదలుకుని ప్రతి దాని మీద ఇష్టానురీతిగా పన్నులు విధిస్తూ ప్రజల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం, ఇప్పుడు ఆక్వా రైతులను నట్టేట ముంచేందుకు కరెంటు చార్జర్ల పై పడింది అన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో వివిధ సాకులు చూపుతూ దాదాపు నాలుగు వేల విద్యుత్ కనెక్షన్ లకు రాయితీలు నిలిపివేసిందని వారు తలిపారు. ఇప్పటికైనా రద్దు చేసిన రాయితీలను పునరుద్ధరించకుంటే కోస్తాలో వైఎస్ఆర్ సీపీకి ఒక్క సీటు కూడా రాదరని హెచ్చరించారు. జగన్మోహన్ రెడ్డి దయవల్ల ఇప్పటికే ఆక్వారంగం పూర్తిగా దివాలా స్థితికి చేరిందని, రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. ఇదేం కర్మ మన రాష్ట్రానికి వస్తున్న స్పందన చూసైనా ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రెడ్డి శ్రీనివాస్ చక్రవర్తి కొత్తపల్లి రంగరాజు, తాడి శ్రీనివాసరావు కొత్తపల్లి బంగారాజు, సారా అరవింద, పెనుమత్స రామరాజు మోకా వెంకటేశ్వరరావు రేమల్లి రాజేష్ కలిదిండి త్రినాథ్ పిన్నమరాజు రామకృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన దండు శ్రీనివాసులు



సింగనమల, ఫిబ్రవరి 21 మనం న్యూస్: శింగనమల మండలం కల్లుమడి గ్రామానికి చెందిన గవ్వలమునెమ్మ, గవ్వలు కుళ్ళాయప్ప కుమారుడు ₹రాజశేఖర్₹ వివాహం కు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు మంగళవారం 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరం వారి వైవాహిక జీవితం ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలని తెలియజేశాడు ఈ కార్యక్రమంలో ₹సుధాకర్ నాయుడు,నల్లప్ప, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకున్న వారి నుండి కాపాడాలి..

**టీడీపీ నాయకుల డిమాండ్**



కూడేరు, ఫిబ్రవరి 21( మనం న్యూస్): స్థానిక మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములను కొందరు ఆక్రమించుకున్నారని అలాంటి వారిపై ప్రభుత్వ ఇంటి స్థలాలను ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలని కూడేరు తెలుగుదేశం పార్టీ నాయకులు మండల డిప్యూటీ తాసిల్దార్ కు వింత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన జగనన్న కాలనీ యందు కొంతమంది లబ్ధిదారులు ఒక్కొక్కరు నాలుగు ప్లాట్లు స్వాధీనం చేసుకుని ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసిందని అన్నారు అలాగే 570 సర్వే నెంబర్ యందు ఎకరా భూమి స్వాధీనం చేసుకున్నారని 483 సర్వేనెంబర్ యందు 15 ప్లాట్లు కొంతమంది ఆక్రమించుకున్నారని. ఎమ్మార్వో ఆఫీస్ కాలనీ, పార్క్ కాలనీ, జాతీయ రహదారిపై నిర్మిస్తున్న దాబా పైన అధికారులు వెంటనే చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు, జగనన్న కాలనీ యందు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నివాసము లేని వాళ్లకు ఇంటి పట్టాలు కానీ ఇండ్లు గాని మంజూరు చేయలేదని వారు ఆరోపించారు, గొల్ల శేఖర్ కు ప్రభుత్వం ఇంటి పట్టాలు రెవెన్యూ అధికారులే మంజూరు చేసి ఇప్పుడు ఖాళీ చేయడం ఎంతవరకు సమంజసం అని డిటి మధుసూదన్ రావును అడగగా తెలుగుదేశం నాయకులు రాసి ఇచ్చిన వితపత్రం ఎందు సమస్యలు ఏవైతే ఉన్నావో సాధ్యమైనంతవరకు వాటిపై విచారించి చర్యలు తీసుకుంటామని నాయకులకు తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీటీసీ భాస్కర్ గౌడ్, అంటే ఎర్రి స్వామి, బొమ్మినేని శ్రీధర్ నాయుడు, శ్రీనివాసులు నాయుడు, ఎద్దుల సుధాకర్ నాయుడు, శివశంకర్, హరి, సాకిల నరేష్, తదితర తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు..

## ప్లాస్టిక్ వినియోగ నియంత్రణకు నగర కమిషనర్ బృందం విస్తృత తనిఖీలు

**కోవూరు ఆర్సీ ఇన్‌చార్జ్**



బుచ్చిరెడ్డిపాలెం, ఫిబ్రవరి 21, మనం న్యూస్: బుచ్చి నగర పంచాయతీ పరిధిలో ప్లాస్టిక్ వినియోగం నియంత్రించడానికి నగర కమిషనర్ బృందం విస్తృత తనిఖీలు ప్లాస్టిక్ నిషేధం,కఠిన చర్యల నిబంధనలను ఉల్లంఘించినందుకు భారీ జరిమానాలున్సిపల్ అధికారులు తనిఖీలునగర పంచాయతీ పరిధిలో ప్లాస్టిక్ ఉత్పత్తిదారులకు షాపింగ్ మాల్స్, హోల్సేల్, రిటైలర్స్ , చిరు వ్యాపారస్తులు పూర్తి స్థాయిలో తనిఖీలు అవగాహన కార్యక్రమం జరిగింది రూ.100 నుండి రూ.15,000 వరకు విధిస్తామని తెలిపారుకొందరు హోల్సేల్, రిటైల్, తోపుడు బండ్ల వ్యాపారస్తులు నిషేధిత ప్లాస్టిక్ కవర్లను ఎక్కువగా వినియోగిస్తున్న ట్లుగా తమ దృష్టికి రావడంతో కఠినంగా తనిఖీ నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు.క్లీన్ బుచ్చి రెడ్డి పాలెం సాకారం దిశగా ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కృషిప్లాస్టిక్ బదులు నిత్యా వసరాలలో గుడ్డ సంచులు జ్యూట్ బ్యాగ్,కాగితం,కార్డ్ బోర్డ్ వినియోగం ఉండేలా చూడాలి అని తెలియజేశారు. కమిషనర్ కమిషనర్ కార్యాలయం బృందం పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్తలపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టడం సరికాదు

**- టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు**




అనంతపురం రూరల్, ఫిబ్రవరి 21, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి చేసి టీడీపీ కార్యకర్తలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడం సరి కాదని టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన రోజుగా పరిగణించడం జరుగుతుందని,తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి చేసి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై ఎస్సీ, ఎస్టీ, అత్యాయత్నం కేసులను బనాయించడం సరి కాదన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసు సిద్ధాంతపరమైన విధానాలు ఉన్నాయని, వాటిని కూడా ఇప్పుడున్న వైసీపీ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. అదేవిధంగా గుండా, రౌడీ, గ్యాంగ్ స్టార్ వంటి భావజాలం నుండి వచ్చిన వల్లభనేని వంశీ ఈయొక్క విధ్వంసానికి ప్రధాన సూత్రధారుడని అతనిపై ప్రధానమైన కేసులు బనాయించాలని, అలజడులు, అరాచకాలు సృష్టించాలని ముందుగానే తన కుటుంబాన్ని హైదరాబాదులోకి మార్చి ఏదైతే నిన్న పార్టీ కార్యాలయం పై దాడి జరిగినదో దాడికి ముందు కొన్ని నిమిషాల వరకు ఆయన గన్నవరంలో ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అక్కడే వారి అనుయాయులకు సూచనలు ఇచ్చి అక్కడ నుంచి వెళ్లిన వెంటనే పార్టీ కార్యాలయంపై దాడి, వాహనాలు తగలబెట్టడం జరిగిందని, దీనంతటికీ వల్లభనేని వంశీ నైతిక బాధ్యత వహిస్తూ తెలుగుదేశం పార్టీలో గెలిచిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని, భవిష్యత్తులో గన్నవరంలో జరగబోవు ప్రతికారానికి వంశీ, వైసీపీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేకపాటి గౌతం రెడ్డికి ఎంపీ ఆదాల శ్రద్ధాంజలి



నెల్లూరు, ఫిబ్రవరి 21, మనం న్యూస్ :మాజీ మంత్రి దివంగత మేకపాటి గౌతమ్ రెడ్డి చిత్రపటానికి నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మంగళవారం శ్రద్ధాంజలి ఘటించారు. గౌతమ్ రెడ్డి మొదటి వర్ధంతి కార్యక్రమం మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి స్వగృహంలో జరిగింది. పలువురు ప్రముఖులు, అభిమానులు, వైసిపి కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయనకు నివాళులు అర్పించారు.మాజీ మంత్రి దివంగత మేకపాటి గౌతమ్ రెడ్డి చిత్రపటానికి నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు. మర్రిపాడు మండ లంలోని బ్రాహ్మణపల్లి లో గౌతమ్ రెడ్డి మొదటి వర్ధంతి కార్యక్రమం మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి స్వగృహంలో జరిగింది. పలువురు ప్రము ఖులు, అభిమా నులు, వైసిపి కార్యకర్తలు పాల్గొని ఆయనకు నివాళులు అర్పించారు.

## ఉరవకొండ పట్టణ గృహ సారథులతో సమావేశం



ఉరవకొండ, ఫిబ్రవరి 21, మనం న్యూస్: పట్టణంలోని గృహ సారథులు, సచివా లయ కన్వీనర్లు, వలంటీర్లతో మంగళవారం సమావేశం నిర్వహించారు. స్థానిక బైపాస్ దేవాంగ కల్యాణ మండపంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు వై. విశ్వేశ్వరరెడ్డి, యువనేత వై. ప్రణయ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి లబ్ధిదారుడికి అందే విధంగా కృషి చేయాలని, బాధ్యతగా ప్రతి ఒక్కరు తీసుకోవాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని గృహ సారథులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,వైస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆనంతో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతల భేటీ..



నెల్లూరు, ఫిబ్రవరి 21, మనం న్యూస్: నెల్లూరు లోని మాజీ మంత్రి, వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి నివాసంలో మంగళవారం ఏపి పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ,ఏఐసీసీ సెక్రటరీ మయప్పన్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలీ ,ఏపీసీసీ కో-ఆర్డినేషన్ సభ్యులు దేవకుమార్ రెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఆనంరాంనారయణ రెడ్డి నివాసంలో వారిని సాదరంగా ఆహ్వానించారు.

## పైవేటు ఉపాధ్యాయులకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలి

**- పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి వెంకటేశ్వర్ రెడ్డి డిమాండ్**



బుచ్చిరెడ్డిపాలెం, ఫిబ్రవరి 21, మనం న్యూస్ : పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి బుచ్చి సందర్శనలో భాగంగా మంగళవారం బుచ్చిలో ప్రైవేటు ఉపా. ధ్యాయులతో మాట్లాడుతూ పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని మీ అమూల్యమైన ఓటును మాకు వేసి గెలిపిస్తే శాసనమండలిలో ప్రైవేటు ఉపాధ్యాయులకు ఉపయోగపడే విధంగా కృషి చేస్తాను అన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులకు గుర్తింపు కార్డులు సంస్థల వారీగా పనిచేసే వారి వివరాలను ప్రభుత్వ వెబ్సైట్లో పెట్టాలి అని ,గుర్తింపు కార్డులు ఉన్న వారందరికీ హెల్త్ కార్డులు, ఈపీఎఫ్ వర్తింపచేయాలని ప్రభుత్వము యాజమాన్యాలు కలిసి, కనీసం రూ.1000 కోట్లుతో ఒక సంక్షేమ నిధి ఏర్పాటు చేసి ప్రత్యేక అవసరాల నిమిత్తం నిధి నుండి వారికి సాయం అందించాలని ప్రైవేటు ఉపాధ్యాయులు సిబ్బంది అందరికీ బీమా సౌకర్యాలు కల్పించాలని కార్మిక చట్టాలు ఏర్పాటు చేసి కనీసం పనిగంటలు ఉద్యోగ భద్రత ఆత్మగౌరవం కనీస వేతనం అమలు అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకునేలా చిన్న మధ్య తరగతి విద్యాసంస్థలకు విద్యుత్ రాయితీ గృహ వినియోగదారులతో సమానంగా ఇవ్వాలి బడ్జెట్ స్కూల్ లకు రక్షణ కల్పించాలని శాసనమండలిలో గలం ఇప్పుతామని ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడారు కావున మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రకాశం నెల్లూరు చిత్తూరు జిల్లాల గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డి కోరారు.

# నేను బౌలింగ్ చేయడం నీకు ఇష్టం లేదా..?
# జడేజాను ప్రశ్నించిన అక్షర్

న్యూఢిల్లీ: గాయం నుంచి కోలుకుని అద్భుతమైన రీతిలో కమ్ బ్యాక్ ఇచ్చాడు ఆల్రౌండర్ రవీంద్ర జడేజా. బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భాగంగా జరిగిన రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో ఏకంగా ఏడు వికెట్లు తీసి.. కెరీర్‌లోనే అత్యుత్తమ గణాంకాలు నమోదు చేసుకున్నాడు. మరో స్పిన్నర్ అశ్విన్ మిగతా 3 వికెట్లు తీయడంతో ఆసీస్‌పై భారత్ ఘన విజయాన్ని నమోదు చేసింది. అయితే.. మ్యాచ్ అనంతరం ఇదే విషయంపై జడ్డూ, అక్షర్ పటేల్‌ల మధ్య సరదా సంభాషణ జరిగింది.సెకండ్ ఇన్నింగ్స్‌లో జడ్డూ 12.1 ఓవర్లు బౌలింగ్ చేసి ఏడు వికెట్లు తీయగా.. అశ్విన్ 16 ఓవర్లు వేసి మిగతా వికెట్లు పడగొట్టాడు. దీంతో అక్షర్‌కి కేవలం ఒక్క ఓవర్ మాత్రమే బౌలింగ్ వేసే అవకాశం వచ్చింది. దీని గురించే జడ్డూను అక్షర్ అడిగాడు. ''సర్.. బౌలింగ్ వేయడానికి నాకు ఛాన్స్ రాలేదు. నేను బౌలింగ్ చేయడం మీకు ఇష్టం లేదా..? మీరు బాగా బౌలింగ్ చేయడానికి ఇదే కారణమా..?'' అంటూ సరదాగా ప్రశ్నించాడు. దీంతో ఇద్దరూ కాసేపు నవ్వుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను బీసీసీఐ పంచుకుంది.'భారత్‌లో పిచ్ ఇలా ఉంటే.. బాగుంటుంది. స్పిన్నర్ల బాధ్యత మరింత పెరుగుతుంది. వారు స్వీప్, రివర్స్ స్వీప్‌లు ఆడేందుకు ఇష్టపడగా.. నేను స్టంప్స్‌ను టార్గెట్ చేస్తూ బంతులు వేశాను. ఆ బంతులను వారు మిస్ చేస్తే వికెట్లను గిరాటేస్తాయి. అదృష్టవశాత్తు ఈ మ్యాచ్‌లో అదే జరిగింది. నేను పడగొట్టిన ఏడు వికెట్లలో ఐదు క్లీన్ బౌల్డే' అంటూ జడ్డూ ఆ వీడియోలో వివరించాడు.ఇక బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో తొలి రెండు టెస్టుల్లో అద్భుత విజయాలు సాధించిన టీమ్ఇండియా... ఇదే జోరును తర్వాతి మ్యాచ్‌లో కొనసాగించి.. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్లోకి సగర్వంగా దూసుకెళ్లాలని ఉత్సాహంగా ఉంది.



## చరిత్ర సృష్టించిన హర్మన్‌ప్రీత్..
### ఆ ఘనత సాధించిన ఏకైక ప్లేయర్



న్యూఢిల్లీ: భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ సరికొత్త చరిత్ర సృష్టించింది. టీ20 ఫార్మాట్‌లో 150 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన ఏకైక ప్లేయర్‌గా వరల్డ్ రికార్డ్ నమోదు చేసింది.పురుషులు, మహిళల క్రికెట్‌లో ఇంత వరకూ ఏ ఒక్కరూ ఈ రికార్డ్ క్రియేట్ చేయలేదు. మహిళల టీ20 వరల్డ్‌కప్‌లో భాగంగా.. ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌తో ఈ అరుదైన ఘనతను హర్మన్ తన ఖాతాలో వేసుకుంది. అంతకుముందు.. అత్యధిక అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన రోహిత్ శర్మ(148) రికార్డును కూడా హర్మన్ బద్దలు కొట్టింది. ఇప్పుడు 150 మ్యాచ్‌ల మైలురాయిని అందుకొని చరిత్రపుటలకెక్కింది. అంతేకాదు.. టీ20లలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తర్వాత 3 వేల పరుగులు చేసిన మూడో భారత క్రికెటర్‌గానే హర్మన్‌ప్రీత్ నిలిచింది. ఇక హర్మన్‌ప్రీత్ తర్వాత మహిళల క్రికెట్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన క్రికెటర్‌గా సుజీ బేట్స్ (143) రెండోస్థానంలోనూ, స్మృతి మందాన (115) మూడో స్థానంలోనూ నిలిచారు. ఇదిలావుండగా.. మహిళల టీ20 వరల్డ్ కప్‌లో భారత మహిళల జట్టు సెమీస్‌లోకి దూసుకెళ్లింది. తొలి రెండు మ్యాచ్‌లలో పాకిస్తాన్, వెస్టిండీస్ జట్లను మట్టికరిపించిన టీమిండియా.. మూడో మ్యాచ్‌లో ఇంగ్లండ్ చేతిలో మాత్రం ఓటమి పాలైంది. 11 పరుగుల తేడాతో ఆ మ్యాచ్ కోల్పోయింది. అయితే.. ఐర్లాండ్‌తో జరిగిన మూడో మ్యాచ్‌లో మాత్రం భారత్ మళ్లీ సత్తా చాటింది. డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో విజేతగా నిలిచింది. ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 155 పరుగులు చేసింది. ఆ తర్వాత 156 పరుగుల లక్ష్యంతో ఐర్లాండ్ బరిలోకి దిగగా.. 54/2 వద్ద వర్షం అంతరాయం కలిగించింది.ఎంతసే పటికీ వర్షం తగ్గుముఖం పట్టకపోవడంతో.. డక్వర్త్ లూయిస్ విధానంలో భారత్ను విజేతగా నిర్ణయించారు. సెమీస్లో భారత్ ఏ జట్టుతో తలపడనుందన్న విషయం ఇంకా తేలాల్సి ఉంది.

## విధ్వంసకర వీరుడు వచ్చేస్తున్నాడు..



న్యూఢిల్లీ: బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్ చేతిలో తొలి రెండు టెస్టుల్లో ఘోర పరాభావం పొందిన ఆస్ట్రేలియా.. ఇప్పుడు ఇండోర్ వేదికగా జరగనున్న మూడో టెస్టుకు సన్నద్ధం అవుతోంది. కనీసం మూడో టెస్టులోనైనా విజయం సాధించి తొలి రెండు ఓటములకు ప్రతీకారం తీర్చుకోవాలని ఆసీస్ భావిస్తోంది. అయితే మూడో టెస్టుకు ముందు ఆసీస్‌కు గాయాల బెడద వెంటాడుతోంది. ఇప్పటికే ఈ సిరీస్‌లో మిగిలిన రెండు టెస్టులకు గాయం కారణంగా స్టార్ ఆటగాళ్లు డేవిడ్ వార్నర్, జోష్ హాజిల్వుడ్ దూరం కాగా.. కెప్టెన్ పాట్ కమ్మిన్స్ వ్యక్తిగత కారణాలతో స్వదేశానికి పయనం అయ్యాడు.ఈ క్రమంలో మూడో టెస్టులో ఆసీస్ పలు మార్పులతో బరిలోకి దిగనున్నట్లు సమాచారం. ఆఖరి రెండు టెస్టులకు ఆసీస్ సారథిగా స్టీవ్ స్మిత్ వ్యవహరించనున్నాడు. అదే విధంగా గాయాల కారణంగా తొలి రెండు టెస్టులకు దూరమైన స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్.. విధ్వంసకర ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్ మూడో టెస్టుకు అందుబాటులో రానున్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే వీరిద్దరి పూర్తి ఫిట్‌నెస్ సాధించినట్లు ఆసీస్ హెడ్ కోచ్ ఆంద్రూ మెక్‌డొనాల్ కూడా స్పష్టం చేశాడు. కాగా దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌లో కామెరాన్ గ్రీన్ చేతి వేలికి గాయమైంది. గాయం నుంచి పూర్తిగా కోలుకోకముందే గ్రీన్ జట్టుతో కలిసి భారత్‌కు చేరుకున్నాడు.ఈ క్రమంలో అతడు బెంగళూరులో ఏర్పాటు చేసిన స్పెషల్ ట్రైనింగ్ క్యాంప్‌లో బ్యాటింగ్ మాత్రమే ప్రాక్టీస్ చేశాడు. అయితే ఇప్పుడు గ్రీన్ నెట్స్‌లో బౌలింగ్ కూడా ప్రాక్టీస్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అతడిని పూర్తి స్థాయి ఆల్రౌండర్గా జట్టులోకి తీసుకోవాలని ఆసీస్ జట్టు మెనెజ్మెంట్ భావిస్తోంది.

## ఆసీస్‌కు ఎదురుదెబ్బ..
### మిగతా రెండు టెస్టులకు డేవిడ్ వార్నర్ దూరం



న్యూఢిల్లీ: బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో తొలి రెండు టెస్టుల్లో ఓటమిపాలై నిరాశలో ఉన్న ఆస్ట్రేలియాకు వరుస ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. ఓపెనర్ డేవిడ్ వార్నర్ సిరీస్‌లోని మిగతా రెండు టెస్టులకు దూరమయ్యాడు. ఎడమ మోచేతికి గాయం కారణంగా అతడు ఈ సిరీస్ నుంచి వైదొలుగుతున్నాడని క్రికెట్ ఆస్ట్రేలియా ఒక ప్రకటనలో పేర్కొంది. మార్చి 17 నుంచి భారత్తో ప్రారంభంకానున్న మూడు వన్డేల సిరీస్‌కు వార్నర్ అందుబాటులో ఉండే అవకాశం ఉంది. టీమ్ఇండియాతో మొదటి రెండు టెస్టుల్లో మూడు ఇన్నింగ్స్‌లో కలిపి అతడు 26 పరుగులే చేశాడు.రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో వార్నర్ కంకషన్‌కు గురయ్యాడు. ఆ తర్వాత అతడి ఎడమ చేతికి బంతి బలంగా తాకింది. అయినా, బ్యాటింగ్ కొనసాగించిన వార్నర్ 15 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఔటయ్యాడు. రెండో ఇన్నింగ్స్‌లో వార్నర్ స్థానంలో రెన్షా కంకషన్ సబ్స్టిట్యూట్‌గా వచ్చాడు. భారత్‌తో మిగిలిన రెండు టెస్టులకు ఆసీస్ స్టార్ పేసర్ జోష్ హేజిల్వుడ్ కూడా దూరమైన సంగతి తెలిసిందే. ఇండోర్ వేదికగా మార్చి 1-5 మధ్య మూడో టెస్టు, అహ్మదాబాద్ వేదికగా మార్చి 9-13 మధ్య నాలుగో టెస్టు జరుగనున్నాయి.

## ఆసీస్‌కు సాయం చేయడానికి సిద్ధం: మాథ్యూ హెడెన్



న్యూఢిల్లీ: బోర్డర్ -గావస్కర్ ట్రోఫీలో కంగారులపై భారత్ ఆధిపత్యం ప్రదర్శిస్తోంది. ఇప్పటివరకు జరిగిన రెండు టెస్టుల్లోనూ టీమ్ఇండియా ఘన విజయం సాధించి నాలుగు టెస్టుల సిరీస్ని 2-0 ఆధిక్యంలో నిలిచింది.ఆసీస్ బ్యాటర్లు భారత స్పిన్నర్లను ఎదుర్కోలేక వికెట్లను సమర్పిస్తున్నారు. రెండు టెస్టుల్లో 40 వికెట్లు కోల్పోతే అందులో 32 వికెట్లు అశ్విన్, జడేజా పడగొట్టినవే. ఈ నేపథ్యంలో స్పిన్ బౌలింగ్ ఆడటంలో ఇబ్బంది పడుతున్న ఆస్ట్రేలియా బ్యాటర్లకు సూచనలు, సలహాలు అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆ జట్టు మాజీ ఆటగాడు మాథ్యూ హెడెన్ చెప్పాడు. ఆస్ట్రేలియా జట్టు మేనేజ్మెంట్ కోరితే 100 శాతం.. రాత్రి పగలు అనే తేడా లేకుండా ఏ సమయంలోనైనా తాను సాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నాడు. వారికి సమయం కేటాయించినందుకు డబ్బు తీసుకోనని చెప్పాడు. కానీ, ప్రస్తుత తరం ఆటగాళ్లకు పాత తరం ఆటగాళ్ల మధ్య సంబంధాలు మెరుగుపడేలా క్రికెట్ ఆస్ట్రేలియా చర్యలు చేపట్టాలని కోరాడు. ప్రస్తుతం మాథ్యూ హెడెన్ భారత్లోనే ఉన్నాడు. బోర్డర్ -గావస్కర్ ట్రోఫీలో కామెంటేటర్గా చేస్తున్నాడు. అతడికి భారత్లో ఎన్నో మ్యాచ్‌లు ఆడిన అనుభవముంది. హెడెన్ సేవలను ఆసీస్ వినియోగించుకుంటుందో లేదో మరికొన్ని రోజుల్లోనే తెలిపోనుంది. ఇక, సిరీస్ విషయానికొస్తే.. మార్చి 1 నుంచి ఇండోర్ వేదికగా మూడో టెస్టు ప్రారంభంకానుంది.

## 'కోహ్లీ నువ్వు సూపర్'..
### మరోసారి దేశంపై ప్రేమను చాటుకున్న క్రికెటర్



న్యూఢిల్లీ: భారత క్రికెట్ చరిత్రలోనే కాదు.. ప్రపంచ క్రికెట్ చరిత్రలోనూ అత్యుత్తమ ఆటగాళ్లలో విరాట్ కోహ్లీ ముందువరుసలో ఉంటాడు. క్రమశిక్షణ, పట్టుదల, శారీరక ధారుడ్యం, దేశం తరపున అత్యుత్తమ ప్రదర్శన చేయాలనే బలమైన సంకల్పం అతడిని ఈ స్థాయికి తీసుకొచ్చాయి. ఆటగాడిగా ఎన్నో ప్రపంచ రికార్డులు బద్దలు కొట్టి కొత్త రికార్డులు సృష్టించిన అతడు.. ముందు దేశం తర్వాతే నేను అంటాడు. ఢిల్లీలో ఆసీస్‌తో జరిగిన రెండో టెస్టులో జరిగిన ఓ సన్నివేశమే ఇందుకు సాక్ష్యం.ఆసీస్ ఇన్నింగ్స్ జరుగుతున్నప్పుడు కోహ్లీ స్లిప్‌లో ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు స్టేడియంలో ఉన్న కొంతమంది అభిమానులు 'ఆర్సీబీ, ఆర్సీబీ' అంటూ నినాదాలు చేశారు. ఆ నినాదాలను విన్న కోహ్లీ తన జెర్సీపై ఉన్న భారత్ లోగోను చూపిస్తూ 'ఇండియా ఇండియా' అనాలని సూచించాడు. అభిమానులు వెంటనే ఇండియా ఇండియా అని నినాదాలు చేయడంతో ఇంకా.. గట్టిగా అనాలని చెప్పాడు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. ఈ వీడియో చూసిన అభిమానులు 'కోహ్లీ నువ్వు సూపర్', 'విరాట్ గ్రేట్' అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఐపీఎల్‌లో విరాట్ ఆర్సీబీ తరపున ఆడుతున్న విషయం తెలిసిందే.

## కేఎల్ రాహుల్‌కి మరో బిగ్ షాక్..



న్యూఢిల్లీ: గతేడాది నుంచి కేఎల్ రాహుల్ ఎంత పేలవ ప్రదర్శన కనబరుస్తున్నాడో అందరూ చూస్తూనే ఉన్నారు. 'ఈ మ్యాచ్లో తప్పకుండా రాణిస్తాడు' అని అంచనాలు పెట్టుకున్న ప్రతీసారి రాహుల్ నిరాశపరుస్తూనే ఉన్నాడు.'ఇప్పుడు అతడ్ని జట్టులో నుంచి తొలగించండి' అని ఫ్యాన్స్‌తో పాటు మాజీ క్రికెటర్లు సైతం డిమాండ్ చేసేంత పరిస్థితికి దిగజారిపోయాడు. ఈ నేపథ్యంలోనే బీసీసీఐ అతని వద్ద నుంచి వైస్ కెప్టెన్ ట్యాగ్ని లాగేసుకుంది. ఇప్పుడు తాజాగా క్రికెట్ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. ఆస్ట్రేలియాతో జరగబోయే మరో రెండు టెస్ట్ మ్యాచ్‌లకు అతడ్ని బెంచ్‌కే పరిమితం చేయొచ్చు. అతని స్థానంలో మంచి ఫామ్‌లో ఉన్న శుభ్మన్ గిల్కు అవకాశం ఇవ్వాలని జట్టు మెనెజ్మెంట్ భావిస్తున్నట్లు సమాచారం.ఈ విషయంపై బీసీసీఐ సీనియర్ అధికారి ఒకరు మాట్లాడుతూ.. ''బోర్డుతో పాటు జట్టు మెనెజ్మెంట్ ఎప్పుడూ కేఎల్ రాహుల్‌కు మద్దతుగా ఉంటుంది. కానీ.. ఇప్పుడు జట్టులో అతని స్థానం ప్రశ్నార్థకంగా మారింది. గతంలో అతడు విదేశీ టెస్టుల్లో బాగానే రాణించాడు కానీ, ప్రస్తుతం ఫామ్లేమితో ఇబ్బందులు పడుతున్నాడు. ఇదే సమయంలో రాహుల్‌కి యువ ఆటగాళ్ల నుంచి తీవ్ర పోటీ ఎదురవుతోంది. అయితే.. తొలి రెండు టెస్ట్ మ్యాచెస్లో భారత్ విజయం సాధించింది కాబట్టి, మిగిలిన రెండు టెస్టులకు కేఎల్ రాహుల్ని ఎంపిక చేయడం జరిగింది. లేకపోతే.. కొన్ని మార్పులు చేసేవాళ్లం. ఏదేమైనా.. ఇండోర్లో ఆసీస్తో జరగబోయే మూడో టెస్ట్ మ్యాచ్లో శుభ్మన్ జట్టులోకి వచ్చే ఛాన్స్ ఉంది'' అంటూ చెప్పుకొచ్చాడు. ఈ లెక్కన.. రాహుల్ స్థానంలో శుభ్మన్ని తీసుకునే ఛాన్స్ ఉందన్నమాట!

## ప్రతిష్ఠాత్మకమైన అవార్డు వేడుకల్లో ప్రజెంటర్‌గా రామ్ చరణ్



హీరో రామ్ చరణ్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఎంతో ప్రతిష్ఠాత్మకమైన హాలీవుడ్ క్రిటిక్స్ అసోసియేషన్ ఫిల్మ్ అవార్డ్స్‌కు ఆయన ప్రజెంటర్‌గా వ్యవహరించనున్నాడు. దీనికోసం హెచ్.సి.ఏ సంస్థ ఆయన్ని ఆహ్వానించింది. ఈ అవార్డుల్లో ఒక విజేతకు రామ్ చరణ్ తన చేతుల మీదగా అవార్డును అందించనున్నాడు. ఈ వేడుక కోసం మెగాహీరో ఇప్పటికే అమెరికా చేరుకున్నాడు. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి.ప్రతి సంవత్సరం హాలీవుడ్ క్రిటిక్స్ అసోసియేషన్ సంస్థ (హెచ్.సి.ఏ) ప్రపంచవ్యాప్తంగా ఉత్తమ చిత్రాలను గుర్తించి వాటికి అవార్డులను అందజేస్తుంది. ఈ ఏడాది ఈ వేడుకలకు హీరో రామ్ చరణ్ కూడా ఒక ప్రజెంటర్గా వ్యవహరించనున్నాడు. ఫిబ్రవరి 24న ఈ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం జరగనుంది. ఇక హెచ్.సి.ఏ అవార్డుల్లో 'ఆర్ఆర్ఆర్' సినిమా నాలుగు విభాగాల్లో నామినేట్ అయింది. ఉత్తమ సినిమా, ఉత్తమ దర్శకత్వం, అంతర్జాతీయ సినిమా, యాక్షన్ ఫిల్మ్ విభాగాల్లో హాలీవుడ్ సినిమాలతో పాటు రాజమౌళి తెరకెక్కించిన అద్భుతం పోటీపడనుంది. మరి ఆయా విభాగాల్లో అవార్డు గెలుచుకుంటుందో లేదో తెలియాలంటే ఈనెల 24 వరకు వేచి ఉండాల్సిందే.

## ఏయ్ పిల్లా.. సభ్యత నేర్చుకో..
## యాంకర్‌పై పీపుల్స్ స్టార్ సీరియస్



పీపుల్స్ స్టార్ ఆర్.నారాయణమూర్తి గురించి తెలుగువారికి పరిచయం చేయాల్సిన అవసరం లేదు. సమాజంలో ఉన్న సమస్యలను ఆయన చిత్రాల ద్వారా ఎండగడుతూ ఉంటారు. ప్రభుత్వాల వలన, దళారుల వలన రైతులు ఎలాంటి కష్టాలు పడుతున్నారో ఆయన సినిమాలు ద్వారా కళ్ళకు కట్టినట్లు చూపిస్తారు. అంతేకాకుండా మంచి చిత్రాలను ప్రశంసించడంలో పీపుల్స్ స్టార్ ముందు వరుసలో ఉంటారు. తాజాగా ఆయన ధనుష్ నటించిన సార్ సినిమా సక్సెస్ సెలబ్రేషన్స్‌కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇక ఈ వేదికపై ఆయన సినిమా గురించి చిత్ర బృందం గురించి చెప్పుకొచ్చారు. ముందుగా ఇలాంటి ఒక మంచి చిత్రాన్ని, ఒక గొప్ప చిత్రాన్ని ఆదరిస్తున్న ప్రేక్షకులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. గుండెలకు హత్తుకునేలా సినిమా ఉంటే సూపర్ హిట్ చేస్తామని మరోసారి ప్రేక్షకులు నిరూపించారు. ఇంత మంచి సినిమా తీసిన దర్శకుడికి నా అభినందనలు. ఇలాంటి సినిమాలు తీయడం ఆషామాషీ కాదు. దానికి గుండె ధైర్యం కావాలి. ఇది ఆర్ట్ ఫిల్మ్ కాదు.. కానీ ఆర్ట్ ఫిల్మే. ఇది కమర్షియల్ సినిమా కాదు.. కానీ కమర్షియల్ సినిమానే. అలా మాయ చేశాడు దర్శకుడు. ఇది ప్రజల సినిమా, స్టూడెంట్స్ సినిమా, పేరెంట్స్ సినిమా. జీవితంలో గుర్తుండిపోయే ఇలాంటి సినిమా తీసి హిట్ కొట్టిన నిర్మాతకు నా అభినందనలు అని చెప్పుకొచ్చారు.ఇక ధనుష్ గురించి మాట్లాడుతూ ధనుష్ గారు గొప్ప నటుడు. సహజంగా నటిస్తారు. భాషతో సంబంధం లేకుండా అందరికీ దగ్గరైన నటుడు. ఆయన నటనకు సెల్యూట్ అంటూ చెప్పుకొచ్చారు. అయితే చివర్లో హైపర్ ఆది గురించి చెప్పడం మర్చిపోవడంతో మరోసారి మైక్ అందుకున్నారు. అంతలోనే ఈ ఈవెంట్‌కు యాంకరింగ్ చేస్తున్న స్రవంతి.. మరొక గెస్ట్‌ను మాట్లాడడానికి పిలవడంతో ఆర్.నారాయణమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏయ్ పిల్లా.. ఆగు.. ఏయ్ పిల్లా.. టైరో.. టైరో.. స్టేజి మీద ఎవరు మాట్లాడుతున్నారు. కొంచెం చూసుకో.. కాసేపు ఆగండి. ఆ తరువాత పిలవండి.. ముందు ఆ సభ్యత నేర్చుకోండి అంటూ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి.

# మనం సినిమా

## ఆ అవార్డులకు వారు అర్హులు కాదు..
## రిషబ్, రాజమౌళికి ఇవ్వాలి: కంగన



మళ్లీ నెపో (బంధుప్రీతి) మాఫియా బయటప డిందం టూ 'దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్' (డీపీఐఎఫ్ఎఫ్) అవార్డుల కేటాయింపులపై నటి కంగనా రనౌత్ అసహనం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని తెలియజేస్తూ.. అర్హులైన వారికి అవార్డులు ఇవ్వలేదని ఆరోపించారు. 2022 సంవత్సరానికిగాను అందించే డీపీఐఎఫ్ఎఫ్ పురస్కారాల ప్రదానోత్సవం ముంబయిలో సోమవారం సాయంత్రం జరిగిన సంగతి తెలిసిందే. అందులో.. ఉత్తమ చిత్రంగా ది కశ్మీర్ ఫైల్స్, ఉత్తమ నటుడిగా రణ్‌బీర్ కపూర్, ఉత్తమ నటిగా ఆలియా భట్, ఇతర కేటగిరీల్లో పలువురు బాలీవుడ్ అవార్డులు స్వీకరించారు. నెపోటిజం వల్లే వారంతా అవార్డులు దక్కించుకున్నారని, అదొక పెద్ద బూటకమని కంగనా రనౌత్ వ్యాఖ్యానించారు. 'నాకు వీలు కుదిరినప్పుడు ఆ అవార్డులకు ఎవరెవరు అర్హులో చెబుతా' అంటూ ప్రస్తుతానికి కొందరి జాబితాను పొందుపరిచారు. ఈ విషయంలో కంగనను కొందరు నెటిజన్లు సమర్థిస్తున్నారు.

**కంగన పేర్కొన్న అవార్డుల లిస్ట్ ఇదీ..**

ఉత్తమ నటుడు: రిషబ్ శెట్టి (కాంతార); ఉత్తమ నటి: మృణాళ్ ఠాకూర్ (సీతారామం); ఉత్తమ దర్శకుడు: రాజమౌళి (ఆర్ఆర్ఆర్); ఉత్తమ సహాయనటుడు: అనుపమ్ ఖేర్ (ది కశ్మర్ ఫైల్స్); ఉత్తమ సహాయనటి: టబు (దృశ్యం 2/భూల్ భులైయా 2).

## స్టార్ హీరో సినిమాలో ఛాన్స్ కొట్టేసిన సీతారామం బ్యూటీ!



బుల్లితెరపై గుర్తింపు సంపాదించుకొని ఆ తర్వాత సినిమాల్లో క్రేజ్ తెచ్చుకున్న బ్యూటీ మృణాల్ ఠాకూర్. బాలీవుడ్లో కొన్ని సినిమాలు చేసినా సీతారామం సినిమాతోనే ఈమెకు పాపులారిటీ పెరిగింది. తొలి సినిమాతోనే తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసిన ఆ భామ సీతారామం సక్సెస్‌తో టాలీవుడ్‌లో వరుస అవకాశాలు దక్కించుకుంటుంది. ఇప్పటికే నాచురల్ స్టార్ నాని సరసన ఛాన్స్‌ను కొట్టేసిన మృణాల్ ఠాకూర్ తాజాగా మరో క్రేజీ ఆఫర్‌ను దక్కించుకున్నట్లు తెలుస్తుంది. మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ బుచ్చిబాబు దర్శకత్వంలో చేయనున్న సినిమాలో హీరోయిన్‌గా మృణాల్ ఫైనలైజ్ అయ్యిందట. త్వరలోనే దీనికి సంబంధించి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రానున్నట్లు టాక్ వినిపిస్తుంది.

## రామ్మా చిలకమ్మా రీమిక్స్..
## ఖుషీ నడుము సీన్ రిపీట్..




దర్శకుడు బాబీ 'వాల్తేరు వీరయ్య' సినిమాతో చిరులోని మాస్‌ని ఎమోషనల్ సీన్స్‌తో అలా టచ్ చేసి వదిలేసాడు. ఈసారి మాత్రం వింటేజ్ మాస్ అనే పదానికే బాస్ నిలువెత్తు నిదర్శనం అనేలా చేస్తాను అంటున్నాడు మెహర్ రమేష్.చాలా రోజులుగా సినిమాలకి దూరంగా ఉన్న మెహర్ రమేష్, మెగాస్టార్‌తో 'భోళాశంకర్' సినిమా చేస్తున్నాడు. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన కలకత్తా సెట్స్‌లో షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీ గురించి ఇంటరెస్టింగ్ విషయాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. తమిళ్‌లో అజిత్ నటించిన మాస్ మసాలా సూపర్ హిట్ మూవీ 'వేదాలం'. ఈ సినిమాని చిరుతో రీమేక్ చేస్తున్న మెహర్ రమేష్, వింటేజ్ మెగాస్టార్‌ని ఒక రేంజులో చూపించడానికి సిద్ధమవుతున్నాడు. ఇందుకోసం చిరు సూపర్ హిట్ మూవీ 'చూడాలని ఉంది'లోని రామ్మా చిలకమ్మా సాంగ్‌ను రీమిక్స్ చెయ్యనున్నారు అనే టాక్ వినిపిస్తోంది. మణిశర్మ మ్యూజిక్‌ని, చిరు – సౌందర్యల డాన్స్‌ని అప్పట్లో తెలుగు ఆడియన్స్ తెగ ఎంజాయ్ చేశారు. ఈ పాటని రీమిక్స్ చేసి భోళాశంకర్ సినిమాలో పెట్టారట.అలాగే ఈ మూవీలో పవన్ కళ్యాణ్ ఖుషి నడుము సీన్‌ని రిపీట్ చేసినట్లు సమాచారం. ఖుషిలో పవన్ – భూమిక ల మధ్య ఉన్న నడుము అప్పట్లో ఒక సెన్సేషన్. భోళాశంకర్ సినిమాలో చిరు, పవన్ కళ్యాణ్‌కి ఫ్యాన్‌గా నటిస్తున్నాడు కాబట్టి పవన్ కళ్యాణ్ ఐకానిక్ సీన్ ఒకటి సినిమాలో పెట్టగలిగితే బాగుంటుంది అనే ఆలోచన నుంచి ఈ నడుము సీన్‌ని రిపీట్ చెయ్యాలని డిసైడ్ అయ్యారట. ఆ ఐకానిక్ సీన్‌ని భోళాశంకర్‌లో యాంకర్ శ్రీముఖి – చిరంజీవిల మధ్య డిజైన్ చేసారట. నువ్వు నా బొడ్డు చూశావ్ అని శ్రీముఖి.. అసలు అక్కడ బొడ్డు ఎక్కడుంది అన్నీ ముడతలేగా అని మెగాస్టార్ సరదాగా మాట్లాడుకునే సీన్ ఒకటి చిత్ర యూనిట్ ప్లాన్ చేశారట. మరి ఈ సీన్ భోళాశంకర్ సినిమాని చూసే సమయంలో మెగా ఫ్యాన్స్‌ని ఎంతగా ఎంటర్‌టైన్ చేస్తాయో చూడాలి.

## నేనింకా నీకోసం వెతుకుతూనే ఉన్నా అమ్మా..: జాన్వీ కపూర్



అందాల అతిలోక సుందరి శ్రీదేవి గురించి ప్రత్యేకంగా ఎవరికీ పరిచయం చేయాల్సిన అవసరం లేదు. తరాలు మారినా.. తారలు మారినా.. ఆమె అందం, ఆమె అభినయం ఎప్పటికీ సినిమా ప్రేక్షకుల మదిలో నిలిచే ఉంటాయి.ఐదేళ్ల క్రితం ఫిబ్రవరి 24న ఆమె అమెరికాలో బంధువుల పెళ్ళికి వెళ్లి.. అక్కడి హోటల్ రూమ్ బాత్ టబ్‌లో గుండెపోటుతో మృతి చెందింది. ఆమె మృతి చెంది ఐదేళ్లు అవుతున్నా ఇప్పటికీ ఆమె లేదన్న విషయం జీర్ణించుకోవడం చాలా కష్టం. ఇక తల్లి శ్రీదేవి నట వారసత్వాన్ని, అందాన్ని పుణికి పుచ్చుకొని బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది కూతురు జాన్వీ కపూర్. కూతురును నటిగా చూడాలని శ్రీదేవి ఎంతో ఆశపడింది. ఆమె ఆశ తీరకుండానే శ్రీదేవి కన్నుమూసింది. ఇక తల్లి లేని లోటును కపూర్ గాళ్స్ జీర్ణించుకోలిపోయినా.. తండ్రి బోనీ కపూర్ వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు.ఇక తాజాగా తల్లిని తలుచుకొని జాన్వీ ఎమోషనల్ అయ్యింది. 'నేను ఇప్పటికీ మీ కోసం ప్రతిచోటా వెతుకుతున్నాను అమ్మా, ఇప్పటికీ నేను చేసే ప్రతి పనిని నువ్వు గర్వించేలానే చేస్తున్నాను. నేను ఎక్కడికి వెళ్లినా, మరియు నేను చేసే ప్రతి పని– అది మీతో మొదలవుతుంది మీతోనే ముగుస్తుంది' అంటూ చెప్పుకొస్తూ తల్లితో ఉన్న ఫోటోను షేర్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. ప్రస్తుతం జాన్వీ వరుస సినిమాలతో బిజీగా మారింది. ఎన్టీఆర్ 30 తో టాలీవుడ్ ఎంట్రీ కూడా ఇవ్వనుంది. ఇప్పటికే ఆమె ఫోటోషూట్ యూదా పూర్తి అయ్యిందని టాక్. జాన్వీ టాలీవుడ్ ఎంట్రీ కోసం ఎంతోమంది వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. మరి తల్లిలానే ఆమె కూడా టాలీవుడ్‌లో పాతుకుపోతుందో.. అందరి బాలీవుడ్ హీరోయిన్స్ లా మొదటి సినిమాతోనే పారిపోతుందో చూడాలి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sri Vari Printers, D.No: 13-7-954/C1, Korlagunta, Tirupathi-517501, Chittor District (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.